ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శుక్రవారం 26 జూన్ 2026 | సంపుటి: 28 సంచిక: 84
Friday 26 June 2026 | Vol.No 28 Issue No .84
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# తుంగభద్రానదికి 33 కొత్తగేట్లు

- రూ.51 కోట్లతో 33 కొత్త గేట్ల ఏర్పాటు
- మూడు రాష్ట్రాల సిఎంలు కలిసి ప్రారంభం
- కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పాటిల్
- ఒకేవేదికపై డికె, చంద్రబాబు, రేవంత్





బళ్లారి,జూన్25 : కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నూతన గేట్లను ప్రారంభించారు. మిగతా2లో..

## జల వివాదాలను పరిష్కరించుకుందాం

- పంచాయితీలు కాదు...పరిష్కారాలు ముఖ్యం
- తుంగభద్ర గేట్ల ప్రారంభం చరిత్రలో నిలవాలి
- మూడు రాష్ట్రాల పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలి
- కేంద్రమంత్రి పాటిల్ దీనిని అవకాశంగా తీసుకోవాలి
- తుంగభద్రలో 15 టిఎంసిలకు 5 టిఎంసిలే అందుతున్నాయి
- మునీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 నూతన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.

## ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు

- వాటిని పరిరక్షిస్తేనే భవిష్యత్
- గంగా, గోదావరి, కావేరి నదుల అనుసంధానం జరగాలి
- నెలలో 33 గేట్ల పునరుద్ధరించాం : సీఎం చంద్రబాబు



దేశంలో నదుల అనుసంధానం తన కలల ప్రాజెక్టు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. గంగా, గోదావరి, కావేరి నదుల అనుసంధానం జరగాలని పేర్కొన్నారు.రాయలసీమలోని పలు ప్రాంతాలకు సాగునీరు.. మరికొన్ని ప్రాంతాలకు తాగునీరు అందిస్తున్న ప్రాజెక్టు తుంగభద్ర అని వ్యాఖ్యానించారు. తుంగభద్ర డ్యామ్ 70 ఏళ్ల చరిత్ర ఉన్న ప్రాజెక్టు అని తెలిపారు.



## రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు
# బీమా భరోసా

- కోటి ప్రమాద బీమా పథకం ప్రారంభం
- రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులే కీలకం
- అందుకే వారి సంక్షేమానికి పెద్దపీట
- రాష్ట్రాభివృద్ధి కోసం ఉద్యోగులు కష్టపడాలి
- పన్నులు ఎగవేసే వారిని పట్టుకొని వసూలు చేయాలి
- రవీంద్రభారతి వేదికగా బీమాపథకం ప్రారంభించిన సిఎం రేవంత్





హైదరాబాద్,జూన్25 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ రూ.1 కోటి ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడంలో ఉద్యోగులదే కీలకపాత్ర అని సీఎం పేర్కొన్నారు. ఉద్యోగుల భద్రత, వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో బీమా పథకాన్ని గురువారం సాయంత్రం సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ, ప్రమాద బీమా పథకాన్ని తొలిసారిగా సింగరేణిలో ప్రారంభించామన్నారు. 45 మంది కార్మికుల కుటుంబాలకు బీమా సాయం అందించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా మిగతా2లో..

## వెనిజువెలాను వణికించిన
# వరుస భూకంపాలు

- 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూప్రకంపనలు
- నేలమట్టం అయిన భారీ భవనాలు..ఇళ్లు, భవన సముదాయాలు
- ప్రాథమిక సమచారం మేరకు 32 మంది మృతి
- దాదాపు శతాబ్దకాలం తరవాత అతిపెద్ద భూకంపంగా నమోదు
- అత్యవసర పరిస్థితి ప్రకటించిన అధ్యక్షురాలు రోడ్రిగేజ్

కారకాస్,జూన్25 : వెనిజువెలాలో కేవలం నిమిషం తేడాలో రెండుసార్లు భారీ భూకంపం వణికించింది. బుధవారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటల సమయంలో వెనిజువెలాలో రెండుసార్లు భూమి కంపించింది. తొలుత రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.2 కాగా, ఆ తర్వాత 7.5 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదు అయ్యాయి. ఆ భూకంపాల ధాటికి భారీ బిల్డింగ్‌లు నేలమట్టం అయ్యాయి. లా గౌరియా ప్రాంతం తీవ్రంగా ప్రభావానికి గురైంది. అయితే ఆ భూకంపాల వల్ల 32 మంది మృతిచెందగా, 700 మంది గాయపడినట్లు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో బిల్డింగ్‌లు కూలాయని, వీలైనంత వరకు అందర్నీ రక్షిస్తున్నామని, రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని, లా గౌరియా రాష్ట్రంలో పరిస్థితి భయానకంగా ఉందని అధ్యక్షురాలు రోడ్రిగేజ్ మిగతా2లో..






## వెనిజువెలాకు మోడీ ఆపన్నహస్తం

- సాయం అందిస్తామని ప్రకటన
- సాయం కోసం సిద్ధంగా ఉన్నామన్న ట్రంప్


మిగతా2లో..

## ఎస్టీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం

- అభివృద్దిని ఓర్వేలకపోతున్న బావాబామ్మర్దులు
- ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను ప్రారంభించిన టీపీసీసీ చీఫ్



# ఉద్యోగులకు 'ప్రజా ప్రభుత్వం' బంపర్ ఆఫర్

- ఒక్క రూపాయి భారం లేకుండా రూ కోటి 25 లక్షల ఉచిత ప్రమాద బీమా
- విమాన ప్రమాదమైతే రూ. 2 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు రక్షణ
- కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికీ వర్తింపు
- దేశ చరిత్రలోనే తొలిసారి ..త్వరలోనే 'క్యాష్‌లెస్' హెల్త్ కార్డ్స్
- ఒకటో తేదీనే జీతాలు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,జూన్25 :తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో భద్రత, భరోసా కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఉద్యోగుల సంక్షేమం కోసం దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా సరికొత్త ఉచిత బీమా పథకాన్ని ఆమోదించిందని ఆయన వెల్లడించారు. ఈ పథకం ద్వారా అటు ప్రభుత్వంపై కానీ, ఇటు ఉద్యోగులపై కానీ ఒక్క మిగతా2లో..

## ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు అంకురార్పణ

- ఈ ఏడాది 'పంచముఖ సంకటహర మహాగణపతి'
- నిర్జల ఏకాదశి పర్వదినంతో కర్రపూజ నిర్వహించిన ఉత్సవ కమిటీ

హైదరాబాద్,జూన్25 : ఖైరతాబాద్ బడా గణెశుడి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు మొదలయ్యాయి. హైదరాబాద్ నగరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ మహా గణపతి ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. నిర్జల ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్ గణెలిష్ ఉత్సవ మిగతా2లో..



## ఫిరాయింపు ఎమ్మెల్యేల
# కేసుపై విచారణ

- స్పీకర్ తీర్పు కాపీలను సమర్పించాలని హైకోర్టు ఆదేశం





హైదరాబాద్,జూన్25 : పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. గతంలో ఈ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని మిగతా2లో..

# ప్రజాప్రభుత్వంలో రైతుభరోసాకు పెద్దపీట

- రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశాం
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా..అప్పులు చేసి ఇస్తున్నాం
- పదివేల కోట్లు నష్టం వచ్చినా పంటలు కొనుగోలు చేశాం
- సిఎం సభావేదికను పరిశీలించిన మంత్రి తుమ్మల

ఖమ్మం,జూన్25 : ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. జులై నెలలోనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేశామని అన్నారు. ఏడాదికి పది వేల కోట్లు నష్టం వచ్చినప్పటికీ కొనుగోలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ కలిపి రైతు భరోసా కింద రూ.9 వేల కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారన్నారు. ఈ సభకు రైతు ఆశీర్వాద సభగా రైతులే నామకరణం చేశారని తెలిపారు.



ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం కష్టంలో ఉందని, నిధుల కొరత ఉందని అయినా రైతాంగానికి అండగా ఉండాలని మిగతా2లో..

# గతాన్ని మరచి పోండి.. అలాంటి పొరపాట్లు జరగవు

- ఇకముందు మిమ్ములను బాగా చూసుకుంటా
- వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే అంటూ..కార్యకర్తలకు కెటిఆర్ భరోసా



వికారాబాద్,జూన్25 : వచ్చే ఐదేళ్లు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమం రెండింటిని బ్యాలెన్స్‌గా నడిపించే బాధ్యత నాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసానిచ్చారు. 2028లో మీ అందరి దయతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయితరు.. అయిన తర్వాత నేను బాధ్యత తీసుకుంటా..అన్నారు. మీకు రావాల్సిన పదవులు.. జరుగాల్సిన లాభం. మీకు కోరుకునే గౌరవం వచ్చే విధంగా చేసే బాధ్యత నాది. గతం మరిచిపోండి.. చిన్నచిన్నపొరపాట్లు జరిగి ఉండొచ్చు. ఇక్కడ ఉద్యమంలో పనిచేసిన బిడ్డలు కూడా ఉన్నారు. వాళ్లకు కూడా అయ్యో మిగతా2లో..

## ప్రజాప్రభుత్వంలో రైతుభరోసాకు పెద్దపీట

అప్పుచేసి మరీ రైతుభరోసా ఇస్తున్నామని చెప్పారు. ఈనెల 28న రైతు ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. 28, 29 రెండు రోజుల పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సభా ప్రాంగణంలో అందుబాటులో ఉంటారన్నారు. 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ జరుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత దేశంలో అత్యధికంగా పంటలు పండించిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి అన్నారు. వ్యవసాయ రంగంలో పంటమార్పిడి విధానంలో ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహిస్తు న్నామన్నారు. భవిష్యత్తులో పది వేల ఎకరాలు రైతులు సాగు చేసే విధంగా సహకారం అందజేస్తు న్నామని చెప్పారు. దేశంలో తెలంగాణలోనే అత్యధిక ఆయిల్ ఫాం సాగు జరుగుతోందన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఏడు రకాల వరి అందుబాటులో ఉందని రైతాంగానికి తుమ్మల తెలియజేశారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా ఉంచుతున్నారని.. నిల్వ చేసి అధిక ధరలకు అమ్మేందుకు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరూ కూడా భయపడవద్దని.. అందరికీ యూరియా అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కోసం ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చామని.. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు. యూరియా కోసం తెచ్చిన యాప్ దేశానికే ఆదర్శమని ప్రధాని మోదీ కూడా ప్రశంసించే పరిస్థితి ఉందన్నారు. రైతాంగం పాడి పంటపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అత్యధికంగా పురుగుల మందులు వాడుతున్నారని ఇక్కడి పంటలను విదేశాలు రిజెక్ట్ చేస్తున్నాయన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం

హైదరాబాద్,జూన్25 :ఇందిరాగాంధీ.. ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. లంబాడీల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని అనుకున్నారని.. ఆ దిశగానే తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. బావాబామ్మర్దులకు నచ్చడం లేదని మహేష్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు తగ్గకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. 1 లక్ష 78 వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మొదలు పెట్టి 5 లక్షల 78 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పారు. బస్సు యాత్ర ముగింపు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ లంబాడ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

## ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు అంకురార్పణ



కమిటీ, శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గురువారం సాంప్రదాయబద్ధంగా కర్ర పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 69 అడుగుల భారీ విగ్రహం నమూనా పోస్టర్‌ను ఉత్సవ కమిటీ ఆవిష్కరించింది. ఈ ఏడాది 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా ఖైరతాబాద్ గణేశుడు దర్శనమివ్వనున్నాడు. విగ్రహానికి ఓ వైపు సోమనాథ్ జ్యోతిర్లింగం, మరోవైపు కాళీమాత విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. సెప్టెంబర్ 14న వినాయక చవితి పండుగ జరగనుంది. ఈ ఏడాదితో ఖైరతాబాద్‌లో బడా గణేశుడి ఉత్సవాలు ప్రారంభమై 72 ఏళ్లు పూర్తికానున్నాయి. ఈ పూజా కార్యక్రమం అనంతరం స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ ఏడాది కొలువుదీరనున్న వినాయకుడి నమూనా పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేశారు. రాబోయే వినాయక చవితి పండుగ నాటికి, అంటే కేవలం 82 రోజుల్లోనే అన్ని హంగులతో కూడిన 70 అడుగుల భారీ మహా గణపతి విగ్రహాన్ని పూర్తి చేస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలు సమసిపోయి, శాంతి చేకూరాలనే సంకల్పంతో ఈ సారి ఖైరతాబాద్ గణేశుడిని 'పంచముఖ సంకట హర మహా గణపతి' రూపంలో ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ భారీ విగ్రహానికి కుడి వైపున ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన సోమనాథ్ జ్యోతిర్లింగం రూపాన్ని, ఎడమ వైపున భక్తులను రక్షించే కాళికామాత విగ్రహాన్ని అద్భుతంగా తీర్చిదిద్దనున్నారు. లోకకల్యాణార్థం కొలువుదీరనున్న ఈ పంచముఖ గణపతి విశేష రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకోనుంది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై విచారణ

స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పలువురు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు పరిశీలించింది. విచారణ సందర్భంగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పు కాపీలను కోర్టుకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. అలాగే పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలతో పాటు స్పీకర్ కూడా తమ కౌంటర్ దాఖలు చేయాలని మరోసారి నోటీసులు జారీ చేసింది. ఇంతకుముందు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో కేసు విచారణను వాయిదా వేస్తూ తదుపరి విచారణను జూలై 22కు నిర్ణయించింది.

## వెనిజువెలాకు మోడీ ఆపన్నహస్తం

న్యూఢిల్లీ,జూన్25 : వెనెజువెలాలో సంభవించిన వరుస భూకంపాలతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఇప్పటివరకు 32 మంది ప్రాణాలు కోల్పోగా.. 700 మంది వరకు గాయపడ్డారని తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ వెల్లడించారు. రాజధాని నగరం కరాకస్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత ధాటికి భవనాలు కూలిపోవడంతో.. శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నారు. దాంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. ఈ విపత్తు సమయంలో ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ఆపన్నహస్తం సాచాయి. వెనెజువెలా ప్రకృతి విలయంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ దేశానికి అండగా ఉంటామని ఎక్స్ వేదికగా వెల్లడించారు. సహాయసహకారాలు అందిస్తామని ప్రకటించారు. వెనెజువెలా ప్రజలకు సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేలా సంసిద్ధంగా ఉండాలని అన్ని ఏజెన్సీలను ఆదేశించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వెనెజువెలా ప్రజలను గొప్ప స్నేహితులుగా అభివర్ణించారు. ఇప్పటికే సహాయక బృందాలను మోహరించామని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో వెల్లడించారు.

# తుంగభద్రానదికి 33 కొత్తగేట్లు

2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపో యింది. దీంతో ఆ ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ సూచనతో రూ.51 కోట్లతో 33 కొత్త గేట్లను అమర్చారు. ఈ కార్యక్రమంలో మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాం కొత్త స్పీల్ వే గేట్లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్య మంత్రులు గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. రూ.51కోట్లతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన 33 కొత్త స్పీల్ వే గేట్లను ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, శివకుమార్ కలసి ప్రారంభిందం విశేషం. ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖా మంత్రి సీఆర్ పాటిల్‌తో పాటు ఆయా రాష్ట్రాల మంత్రులు, అధికారులు, పార్టీల కార్యకర్తలు హాజరయ్యారు. గేట్ల ప్రారంభోత్సవం అనంతరం విజయనగర జిల్లా హోసపేటలో జరిగే భారీ బహిరంగ సభకు కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రులు వెళ్లారు. అంతకుముందు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొప్పల్ జిల్లా మునీరాబాద్‌లోని ఆడిటోరియంలో భేటీ అయ్యారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. తొలుత చంద్రబాబు, డీకే శివకుమార్ భేటీ అవ్వగా.. సమావేశానికి రేవంత్ రెడ్డి 15 నిమిషాలు ఆలస్యంగా వెళ్లారు. అనంతరం ముగ్గురు సీఎంలు, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ నీటి సమస్యలపై కీలక చర్చలు జరిపారు. ఆ తర్వాత అక్కడి నుంచి గేట్ల ప్రారంభోత్సవానికి వెళ్లారు.

### జల వివాదాలను రిష్కరించుకుందాం

'తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలు తీరుస్తుంది. తక్కువ మాట్లాడటం. అత్యంత వేగంగా పనిచేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి.. కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రిగా ఉండటంతో ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నానని అన్నారు. నీటి సమస్యలు పరిష్కరించకపోవడంతో నీరంతా సముద్రంలో కలుస్తున్నాయి. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో పాలమూరుకు కేటాయించిన 15 టీఎంసీలలో కేవలం 5 టీఎంసీలు మాత్రమే వాడుకోగలుగుతున్నాం. దాదాపు 10 టీఎంసీల నీరు మా వరకూ రావట్లేదు. రాజోలిబండ సమస్యను సీఆర్ పాటిల్, చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. గురువారం తుంగభద్ర డ్యాం కొత్త స్పీల్ వే గేట్లు ప్రారంభించాక, కర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పుకొచ్చారు. మనందరి కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయని తెలిపారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపోవడంతో నీరు సముద్రం పాలవుతోందని చెప్పారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి చర్చలు ఓ కొలిక్కి వచ్చాయని అన్నారు. తుంగభద్ర నుంచి 10 టీఎంసీల నీరు తమకు రావడం లేదని చెప్పారు. ద రైతులకు న్యాయం జరగాలని తాము ఆశిస్తున్నామని అన్నారు. చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని తెలిపారు. తమకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ, తెలంగాణలోని లక్షలాదిమంది రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నీటి సమస్యను పరిష్కరించక పోవడంతోనే పాలమూరు వాసులు వలసలు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. నీటి సమస్యలు ఓ కొలిక్కి వచ్చాయని.. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించామని తెలిపారు. తుంగభద్రలో పూడికతీతకు సంబంధించిన వ్యవహారంపై కేంద్రమంత్రితో చర్చించామని అన్నారు. తుంగభద్ర నది ఒడ్డున జరిగిన చర్చలు అంతరాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతాయని తెలిపారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక నీటి సమస్యను సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పుకొచ్చారు. ఆయన ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తారనే నమ్మకం తమకు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు

తుంగభద్ర తల్లికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.. అందరూ రైతులకూ నమస్కారాలు అంటూ సీఎం చంద్రబాబు కన్నడలో ప్రసంగించారు. ప్రాజెక్టు నిర్వహణ బాగుంటేనే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతోందని చెప్పారు. 6 నెలల్లో తుంగభద్ర ప్రాజెక్టు 33 గేట్ల పునరుద్ధరించామని వివరించారు. తమిళనాడుకు నీళ్లు ఇవ్వాలని 1983లో నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. నీటి సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఇవాళ ముగ్గురు సీఎంలు కలవడం చరిత్రాత్మకమని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో వల్ల కొన్ని ప్రాంతాల్లో కరవు సమస్య ఉందని తెలిపారు.

నీరు ఉంటేనే చరిత్ర, నాగరికత అని.. ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని చంద్రబాబు అభివర్ణించారు. వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరముందని అన్నారు. ప్రాజెక్టులు బాగుంటేనే భవిష్యత్తు తరాలకు భరోసా ఉంటుందని చెప్పారు. తుంగభద్ర.. మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోంది. ఆరు నెలల్లో 33 గేట్లు అమర్చిన అందరినీ అభినందిస్తున్నా. కేంద్ర జలవనరులశాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ముగ్గురు సీఎంలు కలవడం ఓ చరిత్ర. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు తుంగభద్ర తాగు, సాగు నీరు ఇచ్చింది. ఈ నది లేకపోతే చాలా సమస్యలు వచ్చేవి. జలవనరుల సంరక్షణ, సమర్థ నీటి నిర్వహణ మనందరి బాధ్యత. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశంలో నదుల అనుసంధానం చేయాల్సిన బాధ్యత ఉంది. గంగ, కావేరి నదులను అనుసంధానం చేస్తే భారత్ అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్తుంది. సీఆర్ పాటిల్‌కు నదులు అనుసంధానం చేసిన అనుభవం ఉంది. జాతీయ ప్రాజెక్టుగా గోదావరి-కావేరిని కేంద్రం అనుసంధానం చేయాలని చంద్రబాబు అన్నారు. ఇకపోతే కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో చరిత్రాత్మక తీర్మానం చేశామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. మూడు రాష్ట్రాల రైతుల కోసం తీసుకున్న నిర్ణయం ఓ చరిత్ర అని తెలిపారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, తాను చరిత్ర సృష్టిస్తామని చెప్పారు. అందరం కలిసి సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. మూడు రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు.

## రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు బీమా భరోసా

కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తాను కూడా మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినేనని, ఉద్యోగుల సమస్యలు, వారి అవసరాలు తనకు బాగా తెలుసని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది అందరికీ భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. తాను దొరను కాదని, ప్రజల మధ్య నుంచి ఎదిగిన వ్యక్తినని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. మంత్రివర్గానికీ తానే మేస్త్రీ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎవరు అవహేళన చేసినా పట్టించుకోనని, రేవంతన్నగా పిలిపించుకోవడమే తనకు ఇష్టమని చెప్పారు. పదవులు, హోదాలు మారొచ్చుగానీ ప్రజలతో తన అనుబంధం ఎప్పటికీ మారదని స్పష్టం చేశారు. అలాగే గత పాలనలో ఉద్యోగులకు ప్రతి నెల 10వ తేదీ వరకు కూడా జీతాలు అందని పరిస్థితి ఉండేదని విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరి 1 నుంచి ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులు ప్రమాదంలో చనిపోతే కోటిన్నర బీమా ఇస్తామని ప్రకటించిన సీఎం.. ఆదిశగా ముందడుగు వేశారు. బ్యాంకులను ఒప్పించి బీమా ఎంఓయూపై సంతకం చేశారు. ఈ బీమాతో 15 లక్షల మంది రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు లబ్ది చేకూరనుంది. పెన్షనర్లు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా ఈ బీమా వర్తించనుంది. తొలుత సింగరేణి సంస్థలో ఈ బీమాను ప్రారంభించారు. ఇప్పటికే 45 మంది సింగరేణి కార్మికులు చనిపోతే కోటిన్నర బీమా చెల్లించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులకు కోటిన్నర బీమా అమలులో డిప్యూటీసీఎం భట్టి కృషి ఎంతో ఉందన్నారు. ఉద్యోగులంతా ప్రభుత్వంలో కుటుంబ సభ్యులు.. వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తొలుత ఈ బీమా అమలుపై అనేక సందేహాలున్నా.. తర్వాత ఉద్యోగులకు సంక్షేమమే లక్ష్యంగా ఎంతో కసరత్తు చేశామన్నారు. బ్యాంకర్లను ఒప్పించి ఈ బీమాను కల్పించామన్నారు సీఎం. మరోవైపు విమాన ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగులకు రూ.3కోట్ల బీమా కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఉద్యోగులు నడుం బిగించాలని సీఎం పిలుపునిచ్చారు. ఉద్యోగులంతా రోజుకు ఒక గంట అదనంగా పని చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కొందరు పన్నులు కట్టకుండా తప్పించుకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి పట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ట్యాక్స్ బకాయిలను కఠినంగా వసూలు చేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంపొందించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. గత ప్రభుత్వ తీరుపై ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత పాలకులు అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, గతంలో 11 శాతంగా ఉన్న వడ్డీ రేట్లను 7.5 శాతానికి తగ్గించగలిగామని వివరించారు. రాష్ట్రంలో తాము చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం మండిపడ్డారు. 'మూసీ నది పునరుజ్జీవనం చేద్దామంటే నా కాళ్లలో కట్టెలు పెడుతున్నారు. రీజనల్ రింగ్ రోడ్డు చేపడితే తప్పా? మెట్రో విస్తరణ చేద్దామన్నా, ఆర్ఆర్ఆర్ తెస్తామన్నా వద్దే వద్దని అడ్డుపడుతున్నారు. తమకు ఓట్లు వేయని ప్రజలు ఉంటే ఏంది, పోతే ఏంది అనే రీతిలో బీఆర్ఎస్ నేతలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు' అని రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# గతాన్ని మరచి పోండి.. అలాంటి పొరపాట్లు జరగవు

మాకు జరుగాల్సిన న్యాయం జరుగలేదనే భావన ఉండొచ్చు. నేను వారందని ప్రార్థిస్తున్నానని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణా కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో లాగా చిన్నచిన్న పొరపాట్లు జరుగకుండా చూసుకుంటమని నేను మీకు మాటిస్తున్నానన్నారు. వాస్తవానికి మొత్తం ప్రభుత్వం మీద దృష్టి పెట్టినం.. పార్టీ మీద ఎక్కువ దృష్టి పెట్టలేదు. కొత్త రాష్ట్రం, కొత్త సంసారం కాబట్టి పునాది గట్టిగా పడాలి అని.. మన రాష్ట్రం నవ్వే వాళ్ళ ముందు జారిపడొద్దని.. మీకు పరిపాలన చేతనైతదా అన్నోళ్లను నోళ్లు మూయించాలే.. మంచిగా నడిపించాలని ఆలోచన చేసాం తప్ప వేరే ఆలోచన చేయలేదని అన్నారు. ఒక సైనికుడు శాంతి సమయంలో ఎంత చెమట చిందిస్తే, యుద్ధంలో అంత తక్కువ రక్తం కారుతుంది. మీ ఈ టైంలో పార్టీని బందబస్తుగా నిర్మాణం చేసుకుంటే రేపు ఎన్నికలు వచ్చినంక ఆగమాగమయ్యే బాధ తప్పుతది.. మీకు ఐడీ కార్డు వస్తది.. ఆ ఐడీ కార్డు రేపు మన ప్రభుత్వం వచ్చినంక జేబులో పెట్టుకొని పోతే ఆ ఆఫీసర్ అయినా పోలీసోడు అయినా కేసీఆర్ మనిషి వచ్చిండు పని చేయాలని మీకు గౌరవమిచ్చి పనిచేసే పరిస్థితి ఉంటది. మంచి ఐడీ కార్డు తయారుచేసి ప్రతీ కార్యకర్తకు ఇస్తం. మిమ్మల్ని రాబోయే 5 సంవత్సరాలు మాత్రం గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరుగకుండా ఉద్యమ కారులను కానీ, కార్యకర్తలను కానీ కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రభుత్వం లేదు.. పవర్ లేదు కానీ గర్వంగా ఎక్కడనిపిస్తుందంటే ఎమ్మెల్యే పోయినా.. ఎంపీ పోయినా.. అధికారం పోయినా ఇంతమంది సోదరులు ఇక్కడికొచ్చి మీరు చేస్తున్న ప్రకటన మామూలు ప్రకటన కాదు.. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీ గుండెల్లో రైళ్లను ఉరికించే గొప్ప దృశ్యం ఇక్కడ కనిపిస్తుందని చేవెళ్ల సమావేశాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీ అందరికీ తెలుసు మనకు అధికారం పోయి రెండున్నరేళ్లయింది. ఎన్నికల ముందేమో నేను గుంపు మేస్త్రీని. రియల్ ఎస్టేట్ అంటేనే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటేనే రియల్ ఎస్టేట్ అని ఫోజులు కొట్టిండు. ఇవాళ రియల్ ఎస్టేట్‌ను ఏం చేసిండు మరి.. బొంద పెట్టిండు.. వంద ఫీట్ల అడుగులో పాతిపెట్టే పని చేసిండని మండిపడ్డారు. మన ప్రభుత్వం, పెద్దలు కేసీఆర్ ఉన్నప్పుడు షాబాద్‌లో చందన్ వెల్లిలోకానీ, సీతారాంపూర్‌లో కానీ ఎకరం 30 లక్షలుండేది. కానీ అక్కడ ఇండస్ట్రియల్ పారిశ్రామిక పార్క్ తీసుకొచ్చిన తర్వాత అక్కడ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు ఒక మైక్రోసాఫ్ట్, అమెజాన్ వెల్స్‌ఫన్ ఇతర కంపెనీలు తీసుకొచ్చిన తర్వాత నేడు ఎకరం 3 కోట్లకు తక్కువ షాబాద్‌లో లేని పరిస్థితి ఉంది. అదే రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత లక్షల మంది రియల్ ఎస్టేట్ మీద ఆధారపడి పనిచేసుకునే తమ్ముళ్లు, చె÷-లలెల్లందరూ ఇవాళ దివాళా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. వాస్తవేంటంటే ఎన్నికలకు ముందు ఎకరం కోటి రూపాయలు పలికింది కూడా ఇవాళ కనీసం రూ.50 లక్షలు, రూ.60 లక్షలకు కూడా కొనేందుకు ఎవరూ సిద్ధంగా లేరన్నారు. దారుణమైన పరిస్థితి ఉంది. ఎందుకీ పరిస్థితి ఉందనేది మనం ఆలోచన చేసుకోవాల్సి ఉందని కేటీఆర్ గుర్తు చేశారు.

## ఉద్యోగులకు 'ప్రజా ప్రభుత్వం' బంపర్ ఆఫర్

రూపాయి కూడా అదనపు భారం పడకుండా, బ్యాంకులతో మాట్లాడి ఈ భారీ బీమా రక్షణను కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ అద్భుతమైన బీమా పథకం ద్వారా సాధారణ ప్రమాదాల్లో మరణిస్తే రూ. కోటి 25 లక్షలు, అదే విమాన ప్రమాదం జరిగితే రూ. 2 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు బీమా పరిహారం అందుతుందని భట్టి విక్రమార్క వివరించారు. 18 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఉద్యోగులకు రూ. 10 లక్షల జీవిత బీమా రక్షణ ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తూ శాశ్వత సంపూర్ణ వైకల్యం లేదా పాక్షిక వైకల్యం సంభవించినా ఈ పథకం ద్వారా ఉద్యోగులకు ఆర్థిక అండ లభిస్తుందన్నారు. కేవలం రెగ్యులర్ ఉద్యోగులకే కాకుండా.. నెలనెలా ప్రభుత్వ రికార్డుల ద్వారా జీతం పొందే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ఇతర తాత్కాలిక ఉద్యోగులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. తమ కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా ఆపద వస్తే ఆ కుటుంబం రాత్రికి రాత్రే రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదు. ఉద్యోగులు కేవలం జీతగాళ్లు కాదు, వారి కుటుంబాలకు ఈ ప్రభుత్వం ఒక పెద్ద దిక్కుగా ఉంటుందని నమ్మకం కలిగించడమే మా లక్ష్యమని భట్టి విక్రమార్క చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు 15 లేదా 20వ తేదీ వరకు రాకపోవడం వల్ల ఉద్యోగులు పడిన ఇబ్బందులను భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ప్రస్తుత కాలంలో ఇళ్లు, వాహనాలు, పిల్లల చదువుల కోసం ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఇన్‌స్టాల్మెంట్స్ (ఈఎంఐలు) కడుతున్నారు. సకాలంలో జీతాలు రాకపోతే వారి అకౌంట్లు బ్యాడ్ అకౌంట్స్‌గా మారి సిబిల్ స్కోర్ దెబ్బతినేది. మా ప్రభుత్వం రాగానే ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉన్నప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి గారు 'ఉద్యోగుల హక్కులను కాపాడాలి' అని గట్టిగా నిర్ణయించుకుని, ఒకటో తేదీ నాడే జీతాలు ఇచ్చేలా కఠినమైన ప్రణాళికను అమలు చేశారని అన్నారు. ఉద్యోగ సంఘాలు ఎప్పటి నుంచో కోరుతున్న హెల్త్ కార్డ్‌ల సమస్యకు ప్రజా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక ప్రత్యేక 'ట్రస్ట్' ద్వారా ఉద్యోగులందరికీ పూర్తి స్థాయిలో 'క్యాష్‌లెస్' (నగదు రహిత) వైద్య సేవలు అందించేలా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, దీనివల్ల ఆరోగ్య భద్రత మరింత మెరుగవుతుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల ఉచిత వైద్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్, రేషన్ కార్డులపై సన్నబియ్యం, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ ద్వారా రూ. 1,11,116 ఆర్థిక సాయం వంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ సంక్షేమ ఫలాలను చిట్టచివరి లబ్ధిదారునికి చేర్చడంలో డెలివరీ మెకానిజంగా ఉద్యోగులే కీలక పాత్ర పోషిస్తున్నారని, అందుకే వారి కుటుంబ సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం తన బాధ్యతగా తీసుకుందని కొనియాడారు. ఈ బీమా పథకం నమోదుకు ముందుకు వచ్చిన బ్యాంకర్లకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సుదూర విజన్‌కు అనుగుణంగా, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ఉద్యోగులు, బ్యాంకర్లు, ప్రభుత్వం సమష్టిగా, చేయి చేయి కలిపి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఎ రేవంత్ రెడ ÷-డి, మంత్రులు పొన్నంప్రభాకర్, పొంగులేటి, అజారుద్దీన్, వివేక, సిఎస్ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## వెనిజువెలాను వణికించిన వరుస భూకంపాలు

తెలిపారు. దేశ రాజధాని కారకాస్‌కు పశ్చిమ దిశలో 168 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ తీరంలోని మోరన్ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకటించింది. సుమారు 22 కిలోమీటర్ల లోతులో భూమి కంపించినట్లు పేర్కొన్నారు. దాదాపు శతాబ్ద కాలం తర్వాత వెనిజువెలాలో భారీ భూకంపం సంభవించింది. మృతుల సంఖ్య లక్ష వరకు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే పేర్కొన్నది. వెనెజువెలాను బుధవారం నాడు వరుస భూకంపాలు 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూకంపాలు సంభవించి తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. కరేబియన్ తీరంలోని మోరోన్ పట్టణానికి పశ్చిమాన 21 కిలోమీటర్ల దూరంలో 7.2 తీవ్రతతో మొదటి భూకంపం వచ్చింది. అదే పట్టణానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో క్షణాల వ్యవధిలోనే 7.5 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. ఈ ఘటనలో 10 వేల నుంచి లక్ష మంది వరకూ ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అలాగే వేల మంది ప్రజలు గాయపడి ఉండొచ్చని తెలిపింది. భూకంపాలతో అనేక భవనాలు నేలమట్టం కాగా, ప్రజలు భయంతో పరుగులు తీస్తున్న అనేక వీడియోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. మొదటి భూకంపం వచ్చినప్పుడు ఒక్కసారిగా పెద్దపెద్ద భవనాలు కూలిపోవడం ప్రారంభమయ్యాయి. అనేక చిన్నచిన్న ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఏం జరుగుతుందో గ్రహించి, ప్రాణరక్షణ కోసం ప్రజలు పరిగెత్తే లోపే అంతకంటే ఎక్కువ తీవ్రతతో రెండో భూకంపం వచ్చింది. దీంతో భారీ విధ్వంసం జరిగింది. కొన్ని భారీ భవనాలు కూలిపోగా, మరికొన్ని బిల్డింగులు ఊగిపోయాయి. కొన్ని ఇళ్ల పైకప్పులు కూలిపోగా, శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయారు. దీంతో తమ ప్రాణాలను, కుటుంబ సభ్యులను కాపాడు కునేందుకు స్థానికులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. మరోవైపు వెనెజువెలాలోని సైమన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయం పైకప్పు కూలిపోయింది. దీంతో విమానాశ్రయంలోని టెర్మినల్ మొత్తం దుమ్ముతో నిండిపోయింది.

కొంతమంది ప్రయాణికులు తమ లగేజీ పట్టుకుని ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. మరికొంతమంది లోపలే ఓ ఫుడ్ కౌంటర్ వద్ద ఆశ్రయం పొందారు. మొత్తం దుమ్ముతో నిండిపోతున్నా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని అక్కడే ఉండిపోయారు. తీరప్రాంత నగరమైన లా గువైరాకు సంబంధించిన మరో వీడియో వెలుగులోకి వచ్చింది. వరుస భూకంపాలతో కూలిపోయిన భవనాలు, గాలిలోని దుమ్ము, నిర్మానుష్యంగా మారిన రహదారులు ఆ వీడియోలో కనిపించాయి. వెనెజువెలా రాజధాని కారకాస్‌లోనూ భారీ విధ్వంసం జరిగింది. అనేక భవనాలు నేలమట్టం అయ్యాయి. స్థానికులు ప్రాణభయంతో కేకలు వేసిన దృశ్యాలు ఆవేదన కలిగిస్తున్నాయి. మరో వీడియోలో ఓ వ్యక్తి తన పెంపుడు కుక్కల ప్రాణాలు కాపాడిన దృశ్యాలు కనిపించాయి. కూలిపోయిన తమ ఇంటి నుంచి అతి కష్టం మీద కుటుంబ సభ్యులను కాపాడుకున్నాడు బాధితుడు. ఆ తర్వాత తన రెండు కుక్కలనూ ప్రాణాలతో బయటకు తీసుకువచ్చాడు. ఇలాంటి అనేక వీడియోలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కంటతడి పెట్టిస్తున్నాయి. మరోవైపు జంట భూకంపాల అనంతరం వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బాధితులను ఆదుకునేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో కూడా ప్రజలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# ఇరాన్‌తో ఆయిల్ డీల్‌కు మళ్లీ అవకాశం !

ప్రపంచం బాగుండాలంటే ముందు ట్రంప్ దూకుడుకు అక్కడి పార్లమెంట్ కళ్లెం వేయాలి. ఇరాన్‌పై ఇంకా ఆంక్షలు విధించడం, బెదిరించడం వంటివి చేయకుండా చూసుకోవాలి. ఎందుకంటే ఒక్క ట్రంప్ కారణంగా ప్రపంచం యావత్తూ అతలాకుతలం అయ్యింది. సునామీ వచ్చినంత పనయ్యింది. మళ్లీ కోలుకోవడమెలా అన్న సందిగ్ధంలో ప్రపంచ దేశాలు ఉన్నాయి. అన్ని దేశాల ఆర్థిక స్థితి దిగజారింది. ముఖ్యంగా భారత్ లాంటి అనేక దేశాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో ఇరాన్‌ను తన మానాన తనని బతికేలా చూడాలి. ట్రంప్ ఇక తన దేశ పురోగతికి సమయం కేటాయిస్తే చాలు. హర్మూజ్ తెరుచుకోవడం, చమురు ధరలు దిగిరావడం అన్నది ఊరటనిచ్చే అంశం. ముఖ్యంగా భారత్‌కు పెద్ద ఊరట అని చెప్పాలి. అలాగే భారత్ ఎవరి వద్ద చమురు కొనాలో వద్దో అన్నది అమెరికాకు సంబంధించిన వ్యవహారం కాదు. భారత్ ఎవరితో వాణిజ్యం చేయాలో చేస్తుంది. ఎవరితో చమురు డీల్ చేసుకోవాలో చేసుకుంటుంది. అంతేగానీ వేలుపెట్టాలని ఇక ట్రంప్ చేయడం మానుకోవాలి. ట్రంప్ తీరువల్ల అమెరికా ఇప్పటికే పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. అక్కడా చమురు ధరలు పెరిగాయి. నిరుద్యోగం పెరిగింది. అక్కడున్న వారిని వెళ్లగొట్టే ప్రయత్నంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజాసంకటంగా మారాయి. ముఖ్యంగా భారతీయ టెక్కీలకు ఇదొక సమస్యగా మారింది. ఇకపోతే చమురు ధరలు దిగిరావడం, మళ్లీ హార్మూజ్ తెరుచుకోవడంతో ఇక స్వేచ్ఛా వాణిజ్యానికి అవకాశం వచ్చింది. దీనిపై అటు ట్రంప్ కానీ, ఇటు ఇరాన్ కానీ పేచీలు లేకుండా చూసుకోవాలి. పశ్చిమాసియాలో యుద్ధం ముగియడంతో పాటు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడం వంటి కారణాలతో క్రూడాయిల్ ధరలు దిగొస్తున్నాయి.అటు బంగారం, వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో భారత్–ఇరాన్ మధ్య ఇంధన రంగంలో మళ్లీ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్ చమురు మంత్రి మొహ్సెన్ పక్‌నెజాద్ ఈ వారం భారత పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం కానున్న నేపథ్యంలో, భారత్‌కు ఇరాన్ నుంచి ముడి చమురు సరఫరాల భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు తిరిగి ప్రారంభమయ్యాయి. అమెరికా ఆంక్షలకు ముందు భారత్‌కు ప్రధాన ముడి చమురు సరఫరాదారుల్లో ఇరాన్ ఒకటి. ముఖ్యంగా తక్కువ ధరలు, అనుకూల క్రెడిట్ సౌకర్యాలు, భారత రిఫైనరీలకు అనువైన నాణ్యత కారణంగా ఇరాన్ చమురుకు మంచి డిమాండ్ ఉండేది. భారత్–ఇరాన్ మధ్య జరగనున్న తాజా చర్చలు ఇంధన రంగంలో కొత్త అవకాశాలకు దారితీయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు పునరుద్ధరించబడేందుకు ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని, భవిష్యత్ కొనుగోళ్లు వాణిజ్య ప్రయోజనాలు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు మరియు ఆంక్షల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని విశ్లేషకులు చెబుతున్నారు. 2015లో భారత్ సుమారు 11 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. అది దేశ మొత్తం చమురు దిగుమతుల్లో 6 శాతం వాటాను కలిగి ఉంది. 2016లో ఈ దిగుమతులు 14 ఎంఎంటీలకు చేరి వాటా 6.7 శాతానికి పెరిగింది. అయితే, 2017లో ఇరాన్ నుంచి దిగుమతులు భారీగా పెరిగాయి. ఆ ఏడాది భారత్ 27 ఎంఎంటీల చమురును కొనుగోలు చేయగా, దేశ మొత్తం చమురు అవసరాల్లో ఇరాన్ వాటా 12.6 శాతానికి చేరుకుంది. ఇదే గరిష్ఠ స్థాయి. 2018లో దిగుమతులు 23 ఎంఎంటీలకు తగ్గినా, ఇరాన్ వాటా 10.4 శాతంగా కొనసాగింది. 2019లో 24 ఎంఎంటీల దిగుమతులతో ఇరాన్ వాటా 10.6 శాతంగా నమోదైంది. అయితే 2019 మేలో అమెరికా ఇరాన్‌పై ఆంక్షలను కఠినతరం చేసి, చమురు కొనుగోలు చేసే దేశాలకు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దీంతో భారత్ ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లను నిలిపి వేయాల్సి వచ్చింది. ఈ ప్రభావం 2020లో స్పష్టంగా కనిపించింది. ఆ ఏడాది భారత్ కేవలం 2 ఎంఎంటీల చమురును మాత్రమే ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. దీంతో దేశ మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 1 శాతం కంటే దిగువకు పడిపోయింది. ఇటీవల నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ (ఎన్ఐఓసీ) భారత రిఫైనరీలు, వ్యాపార సంస్థలను సంప్రదించి భవిష్యత్ చమురు సరఫరాలపై చర్చలు ప్రారంభించి నట్లు సమాచారం. అయితే భారత రిఫైనరీలు ప్రస్తుతం జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. అమెరికా ఆంక్షలపై స్పష్టత, చెల్లింపు విధానాలు, షిప్పింగ్ మరియు బీమా సౌకర్యాలపై భరోసా లభించిన తర్వాతే పెద్ద ఎత్తున కొనుగోళ్లపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కెప్లర్ డేటా ప్రకారం, జూన్ నెలలో భారత్ రోజుకు సుమారు 73 వేల బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. ఏప్రిల్‌లో పరిమిత స్థాయిలో పునఃప్రారంభమైన సరఫరాలు క్రమంగా పెరుగుతున్నట్లు ఇది సూచిస్తోంది.

## నక్షత్ర మండల సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ దండే విఠల్



ఇందిరాకాంతి పథంలో మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం ఎమ్మెల్సీ దండే విఠల్. కాగజ్నగర్ జూన్ 25 (విజన్ ఆంధ్ర) కొమరం భీం జిల్లా చింతలమనేపల్లి మండల మహిళా సాధికారతకు మరో మైలురాయిగా నిలిచే నక్షత్ర మండల సమాఖ్య భవనాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ శ్రీ దండే విఠల్ ఘనంగా ప్రారంభించారు. మండల కేంద్రంలో నిర్మించిన ఈ భవనానికి రిబ్బన్ కట్ చేసి, మహిళా సంఘాల సభ్యులతో కలిసి ఎమ్మెల్సీ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాకాంతి పథంలో నడుస్తోంది. మహిళా సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంబన కల్పించి, మహిళలను కోటీశ్వరులను చేసి చూపిస్తున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వంమహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు, శిక్షణ కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ నూతన భవనం మండలంలోని మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణలు, కార్యకలాపాలకు కేంద్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, మహిళా సంఘాల నాయకురాళ్లు,మహిళలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## ధరల పట్టిక బోర్డులు లేని స్కానింగ్ సెంటర్లు

***భూపాలపల్లి జిల్లాలో స్కానింగ్ సెంటర్ల దందా సామాన్యుడి నడ్డి విరుస్తున్న రేట్లు. తక్షణమే డిఎం & హెచ్ ఓ. స్పందించాలి.***

భూపాలపల్లి జిల్లా 25 జూన్ (విజన్ ఆంధ్ర ) : జిల్లాలోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తున్నాయి. దీంతో వైద్య పరీక్షల కోసం వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. దప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టిక సూచిక బోర్డు పై పెట్టాలని నిబంధనలు ఉన్నా అవన్నీ పక్కకు పెట్టి ఇష్టరాజ్యాంగ వసూలు చేస్తున్నారు. కొన్ని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల దోపిడీతో సామాన్య ప్రజలు సతమతమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారులు స్పందించి ఎదో నామ మాత్రపు తనికీలు చేసి వారి రికార్డులు పరిశీలించడం కాకుండా ఒక కమిటీని నియమించి అందులో పోలీస్ అధికారులను నియమించి తనిఖీ లు చేసి దోపిడీకి పాల్పడుతున్న సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజలందరూ సర్ లో తప్పక పాల్గొనండి

**-టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**



సంగారెడ్డి బ్యూరో, జూన్ :25( విజన్ ఆంధ్ర ) : ప్రజలందరూ సర్ ప్రక్రియ లో తప్పనిసరిగా పాల్గొనాలని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కంది మండలం ఏద్దుమైలారం గ్రామం లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత విలువైనదని, తమ ఓటును కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ సర్ ప్రకియ లో పాల్గొనాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ఇదే తొలిసారి కాదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది ఎనిమిదోసారి జరుగుతున్న సవరణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ , కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోగులయ్య , ఏద్దు మైలారం సర్పంచ్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ విద్యార్థులకు బ్రిటిష్ కౌన్సిల్ ప్రీ-డిపార్చర్ బ్రీఫింగ్





హైదరాబాద్, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : బ్రిటిష్ కౌన్సిల్ భారతీయ విద్యార్థులను జూలై 16 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు(ఐ.ఎస్.టీ) నిర్వహించే స్టడీ యూకే ప్రీ–డిపార్చర్ బ్రీఫింగ్ వర్చువల్ సమావేశంలో పాల్గొనాలని ఆహ్వానించింది. యూకే ఉన్నత విద్యా సంస్థల నుంచి 2026 ఆటం, వింటర్ ఇన్‌టేక్‌కు షరతులతో కూడిన లేదా షరతులు లేని ప్రవేశ ఆఫర్ పొందిన విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బ్రీఫింగ్‌లో వీసా దరఖాస్తులు, వసతి, ప్రయాణ సన్నాహాలు, ఆరోగ్యం, భద్రత, శ్రేయస్సు, విద్యార్థి జీవితం వంటి అంశాలపై మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. అలాగే యూకే విసాస్ అండ్ ఇమ్మిగ్రేషన్(యూకేవీఐ) ప్రతినిధులు విద్యార్థి వీసా ప్రక్రియపై తాజా సమాచారాన్ని పంచుకోనుండగా, బ్రిటిష్ యూనివర్సిటీస్‘ ఇంటర్నేషనల్ లియసన్ అసోసియేషన్(బియూఐఎల్ఏ), యూకేలోని ప్రస్తుత విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోనున్నట్లు పేర్కొన్నారు.

# నకిలీ విత్తనాలతో నిండా మునుగుతున్న రైతన్న

**- భూపాలపల్లి జిల్లాలో విత్తనాల షాపులపై కొరవడిన నిఘా.**

భూపాలపల్లి జిల్లా జూన్ 25 (విజన్ ఆంధ్ర ) : ఖరీఫ్ సీజన్ మొదలైంది. రైతన్న ఆశగా పొలం దున్ని విత్తనం కోసం షాపుకు వెళ్తే అక్కడే మోసం మొదలవుతోంది. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా విత్తనాల షాపులపై వ్యవసాయ శాఖ నిఘా పూర్తిగా కరువైంది నాసిరకం విత్తనాల దందా యథేచ్ఛగా సాగుతోంది. మండలాల్లోని పలు విత్తనాల షాపుల్లో ఎంఆర్పీ కంటే 100 నుండి 300 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారు. బిల్లు అడిగితే ఇవ్వడం లేదు, ఇచ్చినా తెల్ల కాగితంపై రాసిస్తున్నారు. దీంతో పంట నష్టపోతే నష్టపరిహారం కోసం కంపెనీని, డీలర్‌ను నిలదీసే అవకాశం రైతుకు లేకుండా పోతోంది.గతేడాది నకిలీ పత్తి విత్తనం వేసి ఎకరానికి 30 వేలకు పైగా నష్టపోయానని కాటారం మండల ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. “షాపులో బిల్లు అడిగితే స్టాక్ లేదన్నారు. తీరా విత్తనం మొలకెత్తలేదు. కంపెనీకి కంప్లైంట్ చేస్తే బిల్లు ఉంటేనే చూస్తామన్నారు. మా బాధ ఎవరికి చెప్పుకోవాలి?“ అని ప్రశ్నించాడు.మరికొన్ని షాపుల్లో గడువు తీరిన విత్తన ప్యాకెట్లపై కొత్త స్టిక్కర్లు వేసి అమ్ముతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్టాక్ రిజిస్టర్లు, లైసెన్స్‌లు సక్రమంగా లేని షాపులు కూడా జిల్లాలో కోకొల్లలు. విత్తన చట్టం–1966 ప్రకారం ప్రతి బ్యాచ్‌కు సంబంధించిన టెస్ట్ రిపోర్టు డీలర్ వద్ద ఉండాలి. కానీ అడిగితే చాలా మంది డీలర్లు చూపించడం లేదు. వ్యవసాయ శాఖ అధికారులు సీజన్‌లో ఒకటి రెండుసార్లు తనిఖీల పేరుతో



హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. టాస్క్‌ఫోర్స్ తనిఖీలు, ఆకస్మిక దాడులు ఎక్కడా కనిపించడం లేదు. దీంతో డీలర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.విత్తన కంపెనీల నుండి భారీగా కమీషన్లు తీసుకుని అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారు“ అని రైతు సంఘం నాయకుడు ఒకరు ఆరోపించారు. జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి వెంటనే స్పందించి జిల్లాలోని ప్రతి విత్తనాల షాపుపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లైసెన్స్ లేని షాపులను సీజ్ చేయాలని, ఎంఆర్పీ కంటే ఎక్కువకు అమ్మేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు. నకిలీ విత్తనాలతో రైతు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోకముందే ప్రభుత్వం మేల్కోవాలని వేడుకుంటున్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండి భవిష్యత్తును నిర్మించుకోండి

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




కొత్తగూడెం బ్యూరో జూన్ 26(విజన్ ఆంధ్ర) : జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమం రైల్వే స్టేషన్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు జన సంద్రంలా కొనసాగింది. ర్యాలీలో విద్యార్థులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలన సదస్సు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య వ్యక్తిగత అంశం కాదని, అది సమాజాన్ని ప్రభావితం చేసే సామాజిక రుగ్మత అని పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు స్నేహితుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సినిమాల్లోని మంచి అంశాలను మాత్రమే స్వీకరించాలని, క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. యువత డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సమాజంలో మార్పుకు నాయకత్వం వహించాలని కోరారు. జిల్లాను లిలి“డ్రగ్స్ రహిత భద్రాద్రి”లిలిగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే ధైర్యంగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో చాలామంది మోసాలకు గురవుతున్నారని తెలిపారు. ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాలు, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని చెప్పారు. మహిళల భద్రతకు సంబంధించిన పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత, స్వీయ క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. సుమారు 1500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ పి.సి.వి. రమణ, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, అసిస్టెంట్ కమాండెంట్లు హెచ్. అబ్దుల్ రషీద్, బి. మరియధాసు, జిల్లా వెల్ఫేర్ అధికారి స్వర్ణలత లెనినా, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



సంగారెడ్డి బ్యూరో , జూన్ :25(విజన్ ఆంధ్ర ) : జిల్లాలో జూన్ 28 నుండి 30 వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో జాతీయ టీకా కార్యక్రమాన్ని అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. జిల్లాలో మొత్తం 1,80,405 మంది ఐదేళ్లలోపు చిన్నారులను పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా కవర్ చేయడానికి లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జూన్ 28న 1137 పోలియో బూత్‌ల ద్వారా పోలియో చుక్కలు వేస్తారని , 28న పోలియో చుక్కలు వేసుకోని పిల్లలకు జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వెల్లడించారు. దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించేందుకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలను సమీప పోలియో బూత్‌కు తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమం విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, మహిళా సంఘాలు, సామాజిక సంస్థలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.జూన్ 28న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే పల్స్ పోలియో బూత్‌లకు తమ ఐదేళ్లలోపు పిల్లలను తప్పనిసరిగా తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కలెక్టర్ తల్లిదండ్రులకు సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# డ్రగ్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి

**- టీజీఎన్ఏబీ (ఈగిల్ ఫోర్స్) ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్**

**- అరోరా కళాశాలలో డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ కృష్ణయ్య,కళాశాల రిజిస్ట్రార్**




బోడుప్పల్,జూన్ 25 (విజన్ ఆంధ్ర): డ్రగ్స్ అనే సామాజిక రుగ్మతకు యువత దూరంగా ఉండాలని, దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని టీజీఎన్ఏబీ (ఈగిల్ ఫోర్స్) ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. డ్రగ్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా పీర్జాదిగూడలోని అరోరా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీఎన్ఏబీ (ఈగిల్ ఫోర్స్) ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మేడిపల్లి ఎస్ఐ కృష్ణతో పాటు పోలీసు సిబ్బంది హాజరయ్యారు.యూత్ ఫర్ ది నేషన్, నాట్ ఫర్ ఇంటాక్సికేషన్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక మరియు చట్టపరమైన పరిణామాలను వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. “ఈరోజు డ్రగ్స్‌కు నో చెప్పండి.. రేపటి జీవితానికి యెస్ చెప్పండి“ అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి తమ లక్ష్యాలను సాధించాలని, డ్రగ్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అరోరా కళాశాల రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నాన్‌స్టాప్ సింగింగ్‌తో లావణ్య సంజయ్ గుప్తాకు అంతర్జాతీయ గుర్తింపు



హైదరాబాద్, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ గాయని, సోషియల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ లావణ్య సంజయ్ గుప్తా నాలుగు భాషల్లో 40 మంది హీరోయిన్లకు సంబంధించిన పాటలను నాలుగు గంటల పాటు నిరాటంకంగా ఆలపించి అరుదైన ఘనత సాధించారు. ఈ ప్రతిభకు గుర్తింపుగా ఆమెకు యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డు ప్రదానం చేశారు. ఇదే కార్యక్రమంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించిన విద్యార్థిని సాయి వర్షినికి యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డు, హ్యూమన్ రైట్స్ అచీవ్మెంట్ అవార్డులను అందజేసి సత్కరించారు. విద్యా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఈ ఇద్దరు మహిళల సత్కారం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.


## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**



భూపాలపల్లి జిల్లా: 25 జూన్ ( విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీ, 4వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రతి ఇంటికి బూతు స్థాయి అధికారులు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లు సమర్పించిన ఫారాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేసి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలను భాగస్వామ్యం చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో ప్రతి రోజు చెత్త సేకరణ వాహనాల ద్వారా చాటింపు నిర్వహిస్తూ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య జీపీఓ కిరణ్, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

### బోడుప్పల్ సర్కిల్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం



బోడుప్పల్, జూన్ 25 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో గురువారం ఇంటింటి ఓటరు జాబితా ధృవీకరణ కార్యక్రమం నిర్వహించారు. మేడిపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నివాసంలో నిర్వహించిన ధృవీకరణతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, ఇతర సవరణలకు సంబంధించిన వివరాలను అధికారులు నమోదు చేశారు. ఓటరు జాబితాను పూర్తి స్థాయిలో ఖచ్చితంగా రూపొందించేందుకు ప్రతి కుటుంబం సహకరించాలని తహసీల్దార్ కోరారు. ఈకార్యక్రమంలో మేడిపల్లి రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్,జూనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి,ఎన్నికల సిబ్బంది రాకేష్,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటర్లందరూ ఎన్యూమరేషన్ ఫారం నింపాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- జూలై 24లోగా ఫారం, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలను బీఎల్‌ఓలకు అందజేయాలి
- బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశం



రాజన్న సిరిసిల్ల, జూన్ 25 (విజన్ ఆంధ్ర బ్యూరో): ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఓటర్లందరూ ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా నింపి, తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో పాటు బూత్ లెవెల్ అధికారులకు (బీఎల్ఓ) అందజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి జిల్లాలోని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన కార్యక్రమమని పేర్కొన్నారు. బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ జాబితాలో నమోదైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయాలని, వాటిని నింపడంలో అవసరమైన సహాయం చేయాలని సూచించారు. ప్రతి ఓటరు తమ తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను సిద్ధంగా ఉంచుకోవాలని, పూర్తి చేసిన ఫారాలు మరియు ఫొటోలను జూలై 24వ తేదీలోగా బీఎల్ఓలకు సమర్పించాలని తెలిపారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యక్రమ అమలును పరిశీలించాలని ఆదేశించారు. బీఎల్ఓలు తమకు కేటాయించిన గుర్తింపు కార్డు, అవసరమైన సామగ్రితో బీఎల్ఏల సహకారంతో ఇంటింటికీ వెళ్లి విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ 28 నుంచి 30 వరకు పల్స్ పోలియో కార్యక్రమం

- ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే నిర్వహించాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్
- పల్స్ పోలియో, నులిపురుగుల నివారణ కార్యక్రమాలు, సీజనల్ వ్యాధుల నివారణపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం



రాజన్న సిరిసిల్ల, జూన్ 25 (విజన్ ఆంధ్ర బ్యూరో): జిల్లాలో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పల్స్ పోలియో, నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ, వర్షాకాల సీజనల్ వ్యాధుల నియంత్రణపై గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీతో కలిసి నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.

జిల్లాలో 0 నుంచి 5 ఏళ్లలోపు 41,147 మంది పిల్లలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వారికి వాక్సిన్ అందించేందుకు జిల్లా వ్యాప్తంగా 393 పోలియో కేంద్రాలు, 15 మొబైల్ బృందాలు, 38 మంది సూపర్‌వైజర్లను నియమించినట్లు వెల్లడించారు. ఎంపీడీఓలు, వైద్యాధికారులు మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఒక్క చిన్నారికని మిగలకుండా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, మహిళా సంఘాల సమావేశాలు, గ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్యాలయాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. విద్యాసంస్థల్లో ప్రార్థనా సమయాల్లో, నోటీసు బోర్డులపై కూడా కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు.

**జూలై 13 నుంచి నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ**

జిల్లాలో ఏడాది నుంచి 19 ఏళ్లలోపు వయస్సు గల 1,33,695 మందికి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జూలై 13న కార్యక్రమాన్ని ప్రారంభించి, జూలై 20లోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పకడ్బందీ ప్రణాళికతో అర్హులైన ప్రతి ఒక్కరికీ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**డెంగీ నియంత్రణకు డ్రై డే తప్పనిసరి**


వర్షాకాలంలో డెంగీ, ఇతర దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు ప్రతి మంగళవారం, శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపల్ పరిధిలో డ్రై డేగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, పాత టైర్లు, కూలర్లు, నీటి పాత్రలను తరచూ శుభ్రం చేయాలని సూచించారు. ఫాగింగ్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని, ప్రజలు తమ ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వార్డులో ఎక్కడి చెత్త అక్కడనే దర్శనమిస్తుంది

## అధికారుల నిర్లక్ష్యమా... పాలకవర్గం నిర్లక్ష్యమా...



నారాయణపేట, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట పట్టణం లోని మూడో వార్డు లో ఎక్కడి చెత్త అక్కడనే దర్శనమి స్తుందని వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ఆరోపించారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజుల నుండి మూడో వార్డుకు చెత్త వాహనాలు రాకపోవడంతో వార్డులో ఎక్కడ చెత్త అక్కడనే తిష్ట వేసిందని అన్నారు. వార్డులో చెత్త దర్శనం ఇవ్వడంతో ఇది అధికారుల నిర్లక్ష్యమా లేక పాలకవర్గం నిర్లక్ష్యమా ఆమె ఎద్దేవా చేశారు. గత రెండు నెలల క్రితం వార్డులో చెత్తను తొలగించేందుకు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం సమర్పించిన స్పందించకపోవడం ఇది ఎంతవరకు సమంజసమని అన్నారు. అంతేకాకుండా గత నెల రోజుల నుండి వార్డులోని చెత్త వాహనాలు రాకపోవడంతో కాలనీ ప్రజలు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తున్నారని దీంతో వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడుతారని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి మూడో వార్డుకు ప్రతినిత్యం చెత్తను



తీసుకువెళ్లే వాహనాలను పంపించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడకుండా వైద్యాధికారులు ఎన్నో జాగ్రత్తలు ప్రజలకు వివరిస్తున్నారని దీంతో వార్డులో ఎక్కడి చెత్త అక్కడే ఉంటే ఆ చెత్త నుండి వచ్చే దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఎంతైనా ఉందన్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మూడవ వార్డుకు ప్రతినిత్యం చెత్త వాహనాలు వచ్చే విధంగా చూడాల్సిందిగా కోరారు. అదేవిధంగా వాటిలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేందుకు మున్సిపల్ అధికారులు కార్మికులను పంపించాల్సిందిగా కోరారు. గతంలో కూడా మున్సిపల్ కమిషనర్ కు విన్నవించినా కూడా స్పందన కనిపించడం లేదని పేర్కొన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ విజ్ఞప్తి చేశారు.

# బాలికల ఉన్నత విద్య ప్రోత్సాహానికి అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ప్రత్యేక ఫోన్-ఇన్ కార్యక్రమం

భూపాలపల్లి జిల్లా: 25 జూన్ (విజన్ ఆంధ్ర ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచనల మేరకు, పదవ తరగతి పూర్తి చేసిన బాలికల ఉన్నత విద్యా ప్రవేశాలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రత్యేక "ఫోన్-ఇన్ కార్యక్రమం" నిర్వహించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి. ఈ కార్యక్రమం ద్వారా పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినుల తల్లిదండ్రులకు నేరుగా ఫోన్ చేసి, బాలికలు జిల్లాలోని కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరేలా అవగాహన కల్పించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, కోర్సులు, సౌకర్యాల గురించి వివరించి తల్లిదండ్రులు మరియు విద్యార్థినులను ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ప్రేరేపించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి చిట్యాల మండలానికి చెందిన గీతాంజలి అనే విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడి, విద్యార్థిని ఆసక్తి, అభిరుచులను తెలుసుకున్నారు. ఆమె కోరుకున్న మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (మీూ) కోర్సులో ప్రవేశం కల్పించేందుకు మహదేవ్‌పూర్ కేజీబీవీలో అడ్మిషన్ ఇవ్వాలని సంబంధిత ప్రత్యేక అధికారిని ఆదేశించారు. అలాగే గత విద్యా సంవత్సరంలో కేజీబీవీ భూపాలపల్లిలో పదవ తరగతి పూర్తి చేసిన రమ్య అనే




విద్యార్థిని ఆసక్తిని పరిగణనలోకి తీసుకొని, ఆమె కోరుకున్న సీఈసీ గ్రూపులో మొగుళ్లపల్లి కేజీబీవీలో ప్రవేశం కల్పించారు. ఫోన్-ఇన్ కార్యక్రమం ద్వారా గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసి ఇప్పటివరకు ఏ కోర్సులోనూ చేరని బాలికల తల్లిదండ్రులతో సంప్రదించి, విద్యార్థినులు తమ అభిరుచికి అనుగుణంగా ఉన్నత విద్యను కొనసాగించేలా ప్రోత్సహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు, విద్యార్థినులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించి కళాశాలల్లో చేరేలా అధికారులు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లాలోని మహదేవ్‌పూర్ కేజీబీవీ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (మీూ) కోర్సును నూతనంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థినులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే కేజీబీవీ టేకుమట్ల, కాటారం గణపురం పాఠశాలల్లో ఎంపీసీ , బైపీసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కేజీబీవీ చిట్యాల, భూపాలపల్లి, రేగొండ, మొగుళ్లపల్లి, మల్హర్‌రావు, మహాముత్తారం పలిమెల మండలాల్లోని కేజీబీవీ పాఠశాలల్లో సీఈసీ, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి కేజీబీవీలో ఒక్కో కోర్సుకు తరగతికి 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థినులు తమ ఆసక్తి, అభిరుచి భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకొని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం ఇతర సౌకర్యాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి , జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ సంబంధిత సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నమోదు శాతాన్ని పెంచేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.


## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము (భూసేకరణ)
యూనిట్ I, నాగర్ కర్నూల్ జిల్లా

No.G2/806/2026
Gaz. No.93/2026
తేది: 12-06-2026

**భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము**

ఫారం-VI

ప్రాథమిక ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని వేపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ. 4.10 1/2 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 64 (MJR-2/MIR-2R/Sub Minor-2) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 4.10 1/2 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 64 (MJR-2/MIR-2R/Sub Minor-2) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: వేపూర్ | మండలం: కల్వకుర్తి | జిల్లా: నాగర్ కర్నూల్

| క్రమ సంఖ్య | సర్వే నెం. / ఎస్.డి. నెం. | పట్టా ఇనాం etc., | భూవర్గీకరణ మెట్టు/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. గుంట | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | హద్దులు సర్వే.నం ఉ | ద | తూ | ప | చెట్లు | | కట్టడములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 44 | పట్టా | మెట్టా | 0.28 1/2 | సూరినేని వెంకటేశ్వరావు తండ్రి లక్ష్మారావు (0.28 1/2)<br>సూరినేని దినేష్ తండ్రి మురళీధర్ రావు<br>సూనినేని భాస్కరావు తండ్రి లక్ష్మారావు<br>సూరినేని మురళీధర్ రావు తండ్రి లక్ష్మారావు | 28 | 48 | 45 | 43 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 45 | పట్టా | మెట్టా | 0.15 1/2 | కొండూరు శ్రీనివాసులు తండ్రి లింగయ్య (0.15 1/2)<br>కొండూరు గోవర్ధన్ తండ్రి లింగయ్య<br>కొండూరు చంద్రశేఖర్ తండ్రి లింగయ్య<br>కొండూరు వెంకటరమణ తండ్రి నర్సింహ్మయ్య<br>కొండూరు శోబారాణి భర్త శ్రీనివాసులు<br>కొండూరు కవిత భర్త చంద్రశేఖర్<br>కొండూరు మాదవి భర్త గోవర్ధన్ | 27 | 48 | 46 | 44 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 48 | పట్టా | మెట్టా | 0.22 1/2 | గుబ్బ సాయిబాబు తండ్రి చుక్కయ్య (0.12)<br>జూలూరి విజయ భర్త రవికుమార్ (0.10 1/2)<br>గుబ్బ ఈశ్వరయ్య తండ్రి అంతయ్య<br>గుబ్బ అశోక్ తండ్రి చంద్రయ్య<br>గుబ్బ ఈశ్వరయ్య తండ్రి చంద్రయ్య<br>గుబ్బ వెంకటేశ్వర్లు తండ్రి చంద్రయ్య<br>గుబ్బ పరమేశ్వర్ తండ్రి సింహ్మయ్య<br>గుబ్బ విద్యాసాగర్ తండ్రి సింహ్మయ్య<br>గుబ్బ కృష్ణ తండ్రి అంతయ్య<br>గుబ్బ ఈశ్వరయ్య తండ్రి సింహ్మయ్య<br>కొండూరు గోవర్ధన్ తండ్రి లింగయ్య<br>గుబ్బ శంకరయ్య తండ్రి సింహ్మయ్య<br>గుబ్బ బాల్ లక్ష్మమ్మ భర్త చంద్రయ్య<br>గుబ్బ రమేష్ తండ్రి అంతయ్య<br>గుబ్బ స్వప్న భర్త అశోక్<br>ముచ్చర్ల పద్మ భర్త పరమేశ్వర్<br>గంప అరుణ కుమార్ తండ్రి శ్రీనివాస్<br>వాస కార్తీక్ తండ్రి రవికుమార్<br>కొంటం శ్రీనివాస్ రెడ్డి తండ్రి బాల్రెడ్డి | 45 | 66 | 47 | 44 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 47 | పట్టా | మెట్టా | 0.22 | కొండూరు గోవర్ధన్ తండ్రి లింగయ్య (0.05)<br>కొండూరు శ్రీనివాసులు తండ్రి లింగయ్య (0.05)<br>కొండూరు చంద్రశేఖర్ తండ్రి లింగయ్య(0.05)<br>అయ్యదాపు విజేత భర్త పవన్‌రెడ్డి (0.07)<br>కె అనిత భర్త బాలమల్లయ్య<br>ఆంద్రె అంతయ్య తండ్రి చెన్నయ్య<br>అంద్రె చెన్నయ్య తండ్రి రాములు<br>అంద్రె శ్రీశైలం తండ్రి బాలయ్య<br>అంద్రె సుమతమ్మ భర్త రమేష్<br>కేశ జంగమ్మ భర్త బాలయ్య<br>కేశ నరేష్ తండ్రి బాలయ్య | 46 | 69 | VB | 48 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 69 | పట్టా | మెట్టా | 1.03 1/2 | అయ్యదపు విజేత భర్త పవన్ రెడ్డి (1.03 1/2) | 47 | 70 | VB | 68 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 70 | పట్టా | మెట్టా | 0.15 1/2 | అంద్రె చిన్న లింగయ్య తండ్రి నారయ్య(0.05)<br>అంద్రె లక్ష్మయ్య తండ్రి మాసయ్య (0.05 1/2)<br>అయ్యదపు విజేత భర్త పవన్ రెడ్డి (0.05)<br>అంద్రె లింగయ్య తండ్రి చంద్రయ్య<br>అంద్రె నారయ్య తండ్రి చంద్రయ్య<br>అంద్రె రాములమ్మ భర్త చిన్న లింగయ్య<br>వెంకటమ్మ భర్త బాలస్వామి | 69 | 71 | VB | 68 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 71 | లావుణి పట్టా | మెట్టా | 0.23 | గొల్ల వెంకటయ్య తండ్రి మాసయ్య (0.14)<br>అంద్రె చిన్న లింగయ్య తండ్రి నారయ్య (0.09)<br>అంద్రె లింగయ్య తండ్రి చంద్రయ్య<br>అంద్రె లక్ష్మయ్య తండ్రి మాసయ్య<br>అంద్రె దశరథం తండ్రి చంద్రయ్య<br>అంద్రె అలివేల భర్త లక్ష్మయ్య<br>అంద్రె నారయ్య తండ్రి చంద్రయ్య<br>అంద్రె బాలయ్య తండ్రి లచ్చయ్య<br>అంద్రె చిన్న లింగయ్య తండ్రి లచ్చయ్య<br>అంద్రె రాములు తండ్రి బుచ్చయ్య | 70 | 95 | VB | 72 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 4.10 1/2 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వ నైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూ సేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ, - నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము II మరియు అధ్యాయము III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ. సే), యూనిట్ - I, యం.జి.ఎల్. ఐ.యస్.పి., నాగర్ కర్నూల్

సం/-
అదనపు కలెక్టర్ నాగర్ కర్నూల్

సం/-
జిల్లా కలెక్టర్, నాగర్ కర్నూల్

DIPR RO NO.362 -LA/PP/ADVT/PUB/2026-27 తేది 25-06-2026


# గ్రామ స్థాయి నుంచే అభివృద్ధికి నాణ్యమైన ప్రణాళికలు రూపొందించాలి

- సమగ్ర గ్రామాభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం బ్యూరో, జూన్ 26(విజన్ ఆంధ్ర) : గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలు, మౌలిక సదుపాయాలు, స్థానిక సమస్యలను గుర్తించి నాణ్యమైన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని, గ్రామాల సమగ్రాభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యచందన, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగలక్ష్మి, డీఆర్వో పద్మావతి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)పై ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజా అవసరాలు, ప్రజా సౌకర్యాలను దృష్టిలో




ఉంచుకొని అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తూ సమర్థవంతమైన ప్రణాళికలు అమలు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్న కలెక్టర్, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించినప్పుడే గ్రామీణాభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ), పంచాయతీ అడ్వాన్స్ ఇండికేటర్స్ (పీఏఐ), వాటిని జీపీడీపీతో అనుసంధానం చేసే విధానంపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలు, పెసా గ్రామ పంచాయతీలు, సభాసర్, నిర్ణయ్ యాప్, ఈ-గ్రామ స్వరాజ్ పోర్టల్ వినియోగంపై వివరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు, పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలు ఉత్తమ పనితీరు కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి విద్యచందన, పంచాయతీ కార్యదర్శి ఎం.సాయి, ఎంపీడీఓ సంకీర్త్, ఎంపీఓ వీరారెడ్డి, ఎంపీఓ సంధ్య శిక్షకులుగా పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, కొత్తగూడెం, భద్రాచలం డివిజన్ల డీఎల్‌పీఓలు, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చిదంబరం ఆణి తిరుమంజనోత్సవంలో తెలంగాణ కళాకారుల విశేష సమర్పణ



హైదరాబాద్, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : చిదంబరంలోని శ్రీ నటరాజ స్వామి దేవాలయంలో జరిగిన ఆణి తిరుమంజన మహోత్సవాల్లో తెలంగాణకు చెందిన 50 మందికి పైగా కళాకారులు సంగీత, నృత్య, సాహిత్య కార్యక్రమాలతో భక్తి సమర్పణ చేశారు. నటరాజ ఆలయ ధర్మకర్త, ప్రధాన అర్చకులు ఎన్.డి.నటరాజ దీక్షితార్ ఆశీస్సులతో, పద్మశ్రీ డా.యల్లా వెంకటేశ్వరరావు సమక్షంలో గోడి విజయతా దేవి, గోడి సతీష్ రెడ్డి ఈ బృందానికి నాయకత్వం వహించారు. జ్యోతి రెడ్డి నేతృత్వంలోని జ్యోతి కళాక్షేత్రం స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ కూచిపూడి నాట్యార్పణ, భారతి పొలాకి ఆధ్వర్యంలోని రాగ మ్యూజిక్ అకాడమీ కర్ణాటక సంగీత కచేరీ విశేష ఆదరణ పొందాయి. పి.సూర్య నారాయణ రచించిన 'భాసురి' సంగీత గ్రంథాన్ని డా. యల్లా వెంకటేశ్వరరావు ఆవిష్కరించి తొలి ప్రతిని చిదంబరేశ్వరునికి సమర్పించారు. డా.యల్లా వెంకటేశ్వరరావు మద్దెల పూజ, శివతాండవంతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టగా, గీత, కాళీ ప్రసాద్, సీతాపతి రావు సంగీత సహకారం అందించారు. కూచిపూడి ప్రదర్శనల్లో అదిత్రి, హర్షిత, తన్వి, తనుశ్రీ, యువశ్రీ, గోడి అనఘాదేవి, తులసి రెడ్డి కోలన్, దేవాంశ, మిధున, చిన్మయి, జశ్విత, మన్విత, తార, లలిత శ్రీ, సహస్రుత, వైష్ణోదేవి పాల్గొన్నారు. గోడి విజయతా దేవి సమర్పించిన 'చిదంబర నటం' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి జ్యోతి రెడ్డి(నట్టువాంగం), మంత శ్రీనివాస్(గానం), ఎం.చంద్రకాంత్(మృదంగం), మాస్టర్ మంత భరద్వాజ్(వేణువు) సహకరించారు. ఈ సందర్భంగా గురు జ్యోతి రెడ్డిని డా.యల్లా వెంకటేశ్వరరావు సన్మానించగా, పాలగిరి వేదవ్యాస్ రెడ్డి, పాలగిరి వినయాదేవి, తులసి రెడ్డి కోలన్ సహకారంతో డా.యల్లా వెంకటేశ్వరరావుకు జీవిత సాఫల్య పురస్కారం అందజేశారు. కార్యక్రమ విజయానికి ప్రవీణ్ సర్వా, కీర్తన, లక్ష్మణ్ తదితరులు సహకరించారు.

# మాదక ద్రవ్యాల ఉచ్చులో పడోద్దు

**: టౌన్ ఏసీపీ రమణమూర్తి**




ఖమ్మం జిల్లా బ్యూరో, జూన్ 25 (విజన్ ఆంధ్ర): మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. జూన్ 26 న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జైలు లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో టౌన్ ఏసీపీ పాల్గొని మాట్లాడుతూ ఖైదీలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, దుష్పరిణామాలు వాటి నుంచి విముక్తి పొందే మార్గాలపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. జైలు జీవితం నుండి బయటపడిన తర్వాత వారు ఆరోగ్యకరమైన, నేరరహిత జీవితాన్ని గడపడానికి కౌన్సెలింగ్ అవసరమన్నారు. ముఖ్యంగా చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని కఠినశిక్షలు తప్పవని సూచించారు.మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అంది స్తామన్నారు. కార్యక్రమంలో జైలు సూపరిండెంట్ శ్రీధర్, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్, జైలర్ సక్రూ, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక ప్రింటింగ్ సేవలతో ముందుకు సాగాలి



సూర్యాపేట జూన్ 25:(విజన్ ఆంధ్ర) : ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ నాణ్యమైన ప్రింటింగ్ సేవలు అందించడం ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఖదీర్ యాడ్స్ నిర్వాహకులు ఖదీర్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామ లక్ష్మణ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.నేటి డిజిటల్ యుగంలో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక ప్రింటింగ్ సేవలు అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నాణ్యత, సమయపాలన, వినియోగదారుల సంతృప్తిని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తే ప్రజల మన్ననలు పొందడంతో పాటు వ్యాపారం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో అత్యుత్తమ ఫ్లెక్సీలు, బ్యానర్లు, డిజిటల్ ప్రింటింగ్ సేవలు అందించాలని సూచించారు. వినియోగదారుల విశ్వాసమే ఏ వ్యాపారానికైనా బలమని, దానిని నిలబెట్టుకునే విధంగా సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫరీద్, శేఖర్, మధు, రమేష్, శంకర్, జానకిరాములు, ప్రకాష్, చారి, నిర్వాహకులు లూనావత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి..



సూర్యాపేట జూన్ 25:(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల పాత్ర ఎంతో గణనీయమైనదని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు తొగట్టి మురళి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పూల సెంటర్ సమీపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.స్వర్ణకారులు తరతరాలుగా సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్నప్పటికీ, నేడు వారి పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ పెట్టుబడులతో కార్పొరేట్ సంస్థలు జ్యువెలరీ షాపులను ఏర్పాటు చేసి ఆర్భాటమైన, మోసపూరిత ప్రకటనలతో వినియోగదారులను ఆకర్షిస్తున్నాయని, దీంతో సంప్రదాయ స్వర్ణకారుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు.స్వర్ణకారుల అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే జీఓ 272ను సవరణ చేసి పటిష్టంగా అమలు చేయడం ద్వారా దొంగ బంగారం రికవరీ కేసుల పేరుతో స్వర్ణకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నుంచి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు నెలకు రూ.5,000 సామాజిక పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి డి. ప్రేమ్ రాజుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు నారాయణదాసు రామాచారి, ప్రధాన కార్యదర్శి చోల్లేటి దేవేంద్ర చారి, కోశాధికారి బాణాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో జూన్ 27న 'కౌశల్ మహోత్సవం-2026' జాబ్ మేళా

**- జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్**



పెద్దపల్లి,జిల్లా ప్రతినిధి జూన్-25(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ, స్కిల్ ఇండియా మిషన్, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'వరంగల్ కౌశల్ మహోత్సవం-2026' జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా జూన్ 27, 2026న వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) ప్రాంగణంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 50కు పైగా ప్రముఖ సంస్థలు పాల్గొననున్నాయని, సుమారు 5,000కు పైగా ఉద్యోగ ఖాళీలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా డ్యూయల్ స్కిల్లింగ్, అప్రెంటిస్‌షిప్ అవకాశాలతో పాటు కెరీర్ మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధి కోర్సులపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఉచితంగా నమోదు చేసుకునేందుకు 88000 55555, 8001239626 నంబర్లను సంప్రదించాలని ఉపాధి కల్పనాధికారి తెలిపారు.

# దాహంతో అల్లాడుతున్న చెంగిచెర్ల...

**- ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతున్న తాగునీటి కష్టాలు**
**- నీళ్లు అడిగితే నిర్లక్ష్యం... చెంగిచెర్ల ప్రజల ఆగ్రహ జ్వాలలు**
**- మంచినీటి కోసం జలమండలి కార్యాలయం ముందు బీఆర్ఎస్ ధర్నా**



బోడుప్పల్, జూన్ 25 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నా ప్రభుత్వం, జలమండలి అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ చెంగిచెర్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలలుగా కొనసాగుతున్న మంచినీటి సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో గురువారం బోడుప్పల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, సిగురు రేణుక రవికుమార్ గారి ఆధ్వర్యంలో మంచినీటి సమస్య పరిష్కారం కోరుతూ జలమండలి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా



జలమండలి మేనేజర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ చెంగిచెర్లలో నిత్యావసరమైన తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులు అధికారులకు కనిపించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని అందించలేని ప్రభుత్వం అభివృద్ధి మాటలు చెప్పడం హాస్యాస్పదంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని శాశ్వత పరిష్కారం చూపకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు పలుసం సోమన్న గౌడ్,కృష్ణ గౌడ్, టెలిఫోన్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రమేష్, ఏవీఆర్ కాలనీ అధ్యక్షులు అంజనేయులు, లక్ష్మారెడ్డి కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి అన్వర్ పాషా, ఎస్వై నగర్ అధ్యక్షులు కాంతారెడ్డి,కోశాధికారి కల్లెం సిద్దులు, బాలాజీ నగర్ అధ్యక్షులు సోమన్న, ఉపాధ్యక్షులు కందగట్ల మహేష్, మహాలక్ష్మి నగర్ శ్రీనివాస్ రెడ్డి, అయోధ్య నగర్ పాపాజీ రావు, సూరజ్ నగర్ మాజీ ప్రధాన కార్యదర్శి వీఎస్ఎన్ చారి ,మహిళలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా మారుద్దాం

**- లి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్ పి స్నేహ మెహ్రా**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 25 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్ పి స్నేహ మెహర అన్నారు. వికారాబాద్ జిల్లాల్లో బ్లాక్ గ్రౌండ్ లో డ్రగ్స్ నివారణ, సైబర్ భద్రత పై అవగాహన కార్యక్రమంతో పాటు క్రీడా పోటీలను నిర్వహించారు. యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రీడాస్ఫూర్తి పెంపొందించడంతో పాటు డ్రగ్స్ నివారణ సైబర్ భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత క్రీడల వైపు మళ్లడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవడంతో పాటు మాదకద్రవ్యాల వంటి సామాజిక దురాచారాలకు దూరంగా ఉండగలరని అన్నారు. క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్రీడా



పోటీలను జిల్లా కలెక్టర్ ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించి, క్రీడా రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్, ఈషా హాస్పిటల్ డైరెక్టర్ భరత్ రెడ్డి,డి ఎస్ పి అంజయ్య, స్పోర్ట్స్ అధికారి సత్తార్, మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహ రెడ్డి, తహసిల్దార్ లక్ష్మి నారాయణ , వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం.. ప్రమాదాలకు చెక్ పెట్టుదాం!

**-సురక్షిత ప్రయాణం ప్రతీ ఒక్కరీ బాధ్యత..**
**-ట్రాఫిక్ ఎస్ ఐ ప్రవీణ్ కుమార్**



కొత్తగూడెం బ్యూరో, జూన్ 26(విజన్ ఆంధ్ర) : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సూచించారు.ప్రస్తుతం రోజురోజుకు వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు.రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.చిన్న నిర్లక్ష్యం,అతి వేగం,ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని సూచించారు.హెల్మెట్ కేవలం జరిమానా నుంచి తప్పించుకునేందుకు కాదు,ప్రాణాలను రక్షించేందుకు అవసరమని చెప్పారు.అలాగే వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించే అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్లు,ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు.చిన్న దూరం ప్రయాణం అయినా,ఎక్కువ దూరం ప్రయాణం అయినా భద్రతా చర్యలు ఒకే విధంగా పాటించాలన్నారు.ప్రమాదం సంభవించినప్పుడు సీట్ బెల్ట్ ప్రాణాలను కాపాడే ముఖ్యమైన సాధనమని వివరించారు.వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం పూర్తిగా నివారించాలని సూచించారు.కాల్స్ మాట్లాడటం,మెసేజ్‌లు చూడటం లేదా ఫోన్‌లో ఇతర పనులు చేయడం వల్ల ఒక్క క్షణం దృష్టి మరలినా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో వాహనాన్ని సురక్షిత ప్రాంతంలో ఆపి ఫోన్ ఉపయోగించాలని చెప్పారు.అతి వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొంటూ రోడ్ల పరిస్థితులు,వాతావరణ పరిస్థితులు,ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని వేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు.ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్ ప్రాంతాలు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని తెలిపారు.అలాంటి వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే అలసటతో,నిద్రమత్తులో వాహనం నడపకూడదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహనాలు నడపడం ప్రమాదకరమని, చట్టపరమైన చర్యలకు దారి తీస్తుందని చెప్పారు.వాహనదారులు లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ పత్రాలు వంటి అవసరమైన డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలని సూచించారు.పాఠశాల విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వర్షాకాలంలో రోడ్లు జారుడుగా మారే అవకాశం ఉన్నందున వాహనాల టైర్లు,బ్రేకులు సరిచూసుకోవాలని, వేగాన్ని తగ్గించి ప్రయాణించాలని సూచించారు.రాత్రి వేళల్లో వాహనాల లైట్లు సక్రమంగా ఉపయోగించాలని,ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.అత్యవసర వాహనాలు అయిన అంబులెన్స్, ఫైర్ సర్వీస్ వాహనాలకు మార్గం ఇవ్వాలని,ట్రాఫిక్‌లో ఓర్పుతో వ్యవహరించాలని సూచించారు.రోడ్లపై అనవసర హారన్‌లు మోగించడం తగ్గించాలని శబ్ద కాలుష్యాన్ని నివారించాలని కోరారు.ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని,రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని,ప్రతి పౌరుడి బాధ్యత అని ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరం

**- డంపింగ్ యార్డులో వ్యర్థాల శుద్ధి ప్రక్రియను పరిశీలించిన**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




సూర్యాపేట జూన్ 25:(విజన్ ఆంధ్ర) గురువారం బాలెంల గ్రామ పరిధిలోని మున్సిపల్ డంపింగ్ యార్డును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించి తనిఖీ చేశారు. డంపింగ్ యార్డులో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఏ విధంగా శుద్ధి చేస్తున్నారో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల ఏర్పాటు చేసిన బయో మైనింగ్ యంత్రం పనితీరు, దాని ద్వారా తడి, పొడి వ్యర్థాలను ఎలా శుద్ధి చేస్తున్నారనే అంశాల పై అధికారులతో చర్చించారు.డంపింగ్ యార్డు పరిసరాల్లో పేరుకుపోయిన తడి చెత్తను త్వరగా శుద్ధి చేయాలని, ఎటువంటి చెత్త నిల్వ ఉండకుండా పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రజారోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, మున్సిపల్ మరియు ఇంజినీరింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జేయూఎంపీకి ఎన్పీసీఐ ఆమోదం

**- యూపీఐ సేవల ప్రారంభం**

హైదరాబాద్, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : ఏఐ ఆధారిత సంభాషణాత్మక ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ జేయూఎంపీకి, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్పీసీఐ) నుంచి థర్డ్ పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్(టీపీఏపీ)గా ఆమోదం పొందిన తర్వాత తన యాప్‌లో యూపీఐ చెల్లింపు సేవలను ప్రారంభించినట్లు జేయూఎంపీ వ్యవస్థాపకుడు, సీఈఓ సర్వజీత్ సింఘ్ విర్క్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దీంతో వినియోగదారులు యూపీఐ ద్వారా వ్యక్తిగత డబ్బు బదిలీలు, వ్యాపార చెల్లింపులు, బిల్ పేమెంట్లు, మొబైల్ రీఛార్జ్‌లతో పాటు డిజిటల్ గోల్డ్, మ్యూచువల్ ఫండ్స్, ఎస్ఐపీల వంటి పెట్టుబడి సేవలను ఒకే యాప్‌లో వినియోగించు కోగలరని తెలిపారు. యూపీఐ సేవల ఏకీకరణతో భారతీయ వినియోగ దారులకు మరింత సులభమైన, తెలివైన, సమగ్ర ఆర్థిక అనుభవాన్ని అందించే దిశగా కీలక ముందడుగు వేసినట్లు తెలిపారు. ఏఐ, డిజిటల్ చెల్లింపుల కలయికతో దేశంలో ఆర్థిక సమగ్రతను మరింత వేగవంతం చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

## భర్త ఆలస్యంగా ఇంటికి వచ్చాడని భార్య అదృశ్యం



ఎల్బీనగర్ జూన్ 25 (విజన్ఆంధ్ర): భర్త ఆలస్యంగా ఇంటికి వచ్చాడని గొడవ పడి భార్య అదృశ్యమైన సంఘటన గురువారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో నివాసం ఉండే విజ్జరం ఉమాదేవి (38) డేవిడ్ (40) భార్యాభర్తలు. వీరికి సంవత్సర క్రితం వివాహం అయినట్లు పోలీసులు వెల్లడించారు. గడిచిన కొంతకాలంగా భర్త డేవిడ్ ప్రతిరోజు ఇంటికి లేటుగా వస్తుండడంతో ఇదే విషయంపై ఇరువురి మధ్య గొడవ జరిగిందన్నారు. ఈ క్రమంలో ఉమాదేవి ఈనెల 24వ తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు తెలిసిన చోట వెతికినప్పటికీ ఉమాదేవి ఆచూకీ లభించకపోవడంతో వనస్థలిపురం పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 27 నుండి పేదలకు పట్టాలివ్వాలని దశల వారీగా వామపక్షాల ఉద్యమం

**- 27న నిరసన ప్రదర్శన, జూలై 1న కలెక్టరేట్ల ఎదుట పికెటింగ్**
**- సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు కె. బిక్షపతి, జి. ప్రభాకర్ రెడ్డి**

హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 25 ( విజన్ ఆంధ్ర ) : పేదల ఇళ్ళ స్థలాల సాధనకు దశల వారిగా ఉద్యమం చేపట్టనున్నట్లు సిపిఐ, సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, గాదె ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పేదల గుడిసెల కూల్చివేతలపై ఈ నెల 27న హనుమకొండలోని ఏకశిలా పార్కు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పదివేల మందితో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులు పాల్గొన నున్నట్లు తెలిపారు. జూలై 1న హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట పికెటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఇండ్ల కూల్చివేతను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళే విధంగా జూలై 6న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలపై కర్కశంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న




భూకబ్జాదారులను, రియల్ ఎస్టేట్ వ్యాపారులను వెనకేసుకొస్తున్నదని విమర్శించారు. హనుమకొండలో గోపాల్ పూర్ చెరువు సుందరీకరణ పేరుతో 200 మంది పేదల గుడిసెలను కూల్చి వేశారని,గుడిసెవాసులకు పట్టాలివ్వాలని ఈ నెల 19న కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేసిన మరునాడే గుండ్ల సింగారంలో 360 మంది పేదల ఇళ్ళను కూల్చి వేశారని తెలిపారు. పేదల గుడిసెలు కూల్చి వేసే ముందు ప్రభుత్వం సర్వే నిర్వహించాలని, అనర్హులు ఉంటే తొలగించాలని, కానీ ఏమాత్రం సమాచారం లేకుండా ఒక్కసారిగా పేదల గుడిసెలపై బుల్డోజర్ లతో దాడి చేయడం ప్రభుత్వానికి తగదని అన్నారు. రోజు రోజుకు నగరం విస్తీర్ణం పెరుగుతున్న క్రమంలో గ్రామీణ ప్రాంతాల వలస వచ్చి కూలీ, నాలీ చేసుకుని జీవించే వారు ఇండ్లలో కిరాయిలు కట్టలేని పరిస్థితిలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుండి గుడిసెలు వేసుకుని నివసిస్తున్నప్పటికీ ప్రస్తుతం ఈ ప్రభుత్వం పేదలను లక్ష్యంగా చేసుకున్నదని, పేదల జీవించే హక్కును కాలరాస్తున్నదని అన్నారు. వరంగల్ మహా నగరంలో ప్రభుత్వ భూములను కబ్జాకు గురి కాకుండా కాపాడుతున్నది వామపక్ష పార్టీ లేనని, అధికారులు, ప్రజాప్రతినిధులు కాదని అన్నారు. ఇప్పటి వరకు దాదాపు నలుబై వేల మంది పేదలకు ఇళ్ళ స్థలాలు వచ్చాయంటే అది వామపక్షాల ఘనతేనని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న ఇండ్లను కూడా ఈ కూలగొట్టడం దారుణం అని, ఈ ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా మరో బషీర్ బాగ్ తరహా ఉద్యమం చేపడుతున్నామని హెచ్చరించారు. వామపక్షాల ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలలో పేదలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలపాలని వారు కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్. అశోక్ స్టాలిన్, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, సిపిఎం జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య, రాగుల రమేశ్, బొట్ల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- హనుమకొండ డిఎంహెచ్వో**

హన్మకొండ జిల్లా ప్రతినిధి జూన్ 25 ( విజన్ ఆంధ్ర ) : సమయపాలన పాటించకపోవడం విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఎస్.డి.రామ్ కుమార్ హెచ్చరించారు. ఈరోజు ఆయన పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం లో సేవలందిస్తున్న సిబ్బంది అలాగే క్షేత్రస్థాయిలో ఎవరెవరు ,ఎక్కడ సేవలందిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. ముందస్తు సెలవు ,అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా సేవల నిమిత్తం వచ్చినటువంటి వారిని ఏ సమస్యల నిమిత్తం వచ్చారు ,అలాగే ఇక్కడ చికిత్స ఎలా అందుతుంది అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వైద్యపరమైన సేవలను అందించడం అందరి బాధ్యత అని ఎవరికి కేటాయించిన విధులను వారు తప్పనిసరిగా నిర్వర్తించాలన్నారు. పెద్దమ్మ గడ్డ ఆరోగ్య కేంద్రానికి వైద్యాధికారిని నియమిస్తానన్నారు. అలాగే ఆదివారం నిర్వహించే పల్స్ పోలియోకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను ఆయన అడిగి తెలుసుకున్నారుపెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రనిర్మాణ నిమిత్తం కేటాయించినటువంటి స్థలాన్ని ఆయన



పరిశీలించారుఅనంతరం రంగంపేటను సందర్శించి అక్కడ ఏఎన్ఎం నిర్వహిస్తున్న విధులను ఆయన పరిశీలించారు. రంగంపేట -3 అంగన్వాడి సెంటర్ ని సందర్శించి అక్కడ నమోదైన గర్భిణీ స్త్రీలను అలాగే ఏఎన్ఎం వద్ద నమోదైన గర్భిణీ స్త్రీల వివరాలను పరిశీలించారు .అలాగే గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీల నమోదు 100% ఉండాలని వారికి తప్పకుండా నాలుగు సార్లు పరీక్షలు చేపించాలని అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి ప్రోత్సహించాలన్నారు.అంగన్వాడి కేంద్రంలో ఉన్నటువంటి పిల్లలను పలకరించి వారికి ఏం నేర్పుతున్నారు తెలుసుకుంటూ వారితో ముచ్చటించారు .గర్భిణీ స్త్రీలకు , బాలింతలకి ,పిల్లలకు ఏ విధమైనటువంటి పోషకాహారం అందిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు.

**నవజాత శిశు సంరక్షణ కేంద్రం ( ఎస్ ఎన్ సి యు ) సందర్శించిన డి యం హెచ్ ఓ**

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని డిఎంహెచ్ఓ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి వివిధ విభాగాలను ,అలాగే అక్కడ అందుతున్న సేవలను ఆయన పరిశీలించారు. బరువు తక్కువగా పుట్టిన పిల్లలను, నెలలు నిండకుండా జన్మించిన పిల్లలకు అందిస్తున్నటువంటి సేవలను ఆయన పరిశీలించారు .అలాగే అక్కడ ఉన్నటువంటి తల్లులతో సంభాషించారు. గత రెండు నెలలుగా అక్కడ ఎంతమందికి సేవలందించారు , ఎక్కువగా ఏ సమస్యలతో అక్కడికి వచ్చారు, రికవరీకి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. మే నెలలో 96 మందికి అలాగే జూన్ నెలలో ఇప్పటివరకు 68 మంది నవజాత శిశువులకు సేవలందించినట్లు , అందరూ కూడా పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారని , ఫిబ్రవరి 2026 నుండి అడ్మిట్ అయిన ప్రతి శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారని వైద్యులు ఆయనకు వివరించారు.అక్కడ ఉన్నటువంటి ఎక్విప్మెంట్ ని అలాగే ఎమర్జెన్సీ ట్రేలను ఆయన పరిశీలించారు.జి ఎం హెచ్ ఆర్ ఎం ఓ డాక్టర్ మంజుల ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుభాష్ ,డాక్టర్ ప్రశాంత్ జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, మురళి నర్సింగ్ అధికారులు పాల్గొన్నారు.

## అండర్16 తెలంగాణ రాష్ట్ర క్రికెట్ జట్టు ప్రాతినిధ్యానికి సెయింట్ పాల్స్ విద్యార్థి ఎంపిక



భద్రాచలం, జూన్ 26(విజన్ ఆంధ్ర) : స్థానిక సెయింట్ పాల్స్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి మాస్టర్ ధరణి సాయి కార్తీక్ అండర్16 తెలంగాణ రాష్ట్ర క్రికెట్ జట్టు ప్రాతినిధ్యానికి సంబంధించిన శిక్షణా కార్యక్రమానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డా. కె. అబ్రహం, ప్రధానోపాధ్యాయురాలు డా. కె. రాధా మంజరి విద్యార్థిని అభినందిస్తూ హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపల్ డా. కె. అబ్రహం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర జట్టుకు సంబంధించిన శిక్షణ మరియు ఎంపిక ప్రక్రియ సోమవారం నుంచి సికింద్రాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి శిక్షణకు ఎంపిక కావడం విద్యార్థి కృషి, క్రమశిక్షణ, పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి చేరుకుని పాఠశాలకు, భద్రాచలానికి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థికి రూ.31,000 విలువైన క్రికెట్ బ్యాట్‌ను అందజేశారు. ఈ బహుమతి విద్యార్థి భవిష్యత్తు విజయాలకు బలమైన పునాదిగా నిలవాలని ఆశీర్వదించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్లు సనపాల రాజేష్, అలీనా శాంతి, ఉపాధ్యాయ బృందం మరియు తోటి విద్యార్థులు ధరణి సాయి కార్తీక్‌కు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు తమ సంస్థ ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు.

## సర్ లో దోష రహితంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 25 ( విజన్ ఆంధ్ర ) : సమగ్ర సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారము కలెక్టర్ చాంబర్ నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశమయ్యారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 25వ తేదీ నుండి జూలై 24వ తేదీ వరకు చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఓటరుకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారం అందిస్తారని, సంబంధిత ఓటరు నింపిన ఫారాలను తిరిగి బూత్ స్థాయి అధికారులు సేకరించి వాటి వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా బూత్ స్థాయి ఏజెంట్లు సహాయ సహకారాలు అందించాలని, తహసిల్దార్లు, సూపర్వైజర్లు, జిల్లా యంత్రాంగం సమగ్ర సవరణ ప్రక్రియను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని, తమ బూత్ స్థాయి ఏజెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ స్వర్ణ లత , ఎన్నికల విభాగం సుపరింటెన్డెంట్ నేమత్ హాలి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శిశు మరణాల తగ్గింపే లక్ష్యంగా సంకల్ప్ కార్యక్రమం

**- నవజాత శిశు సంరక్షణ సేవల బలోపేతంపై దృష్టి**

**- తల్లి-శిశు ఆరోగ్య సూచికల మెరుగుదలకు సమన్వయ చర్యలు**

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్**



పెద్దపల్లి,జిల్లా ప్రతినిధి జూన్-25(విజన్ ఆంధ్ర) : జిల్లాలో శిశు మరణాల రేటు మరియు నవజాత శిశు మరణాల రేటులను సింగిల్ డిజిట్ స్థాయికి తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో "సంకల్ప్" కార్యక్రమం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలను ప్రారంభ దశలోనే నమోదు చేయడం, హై రిస్క్ గర్భధారణలను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టడం, అవసరమైన సందర్భాల్లో యాంటెనాటల్ స్టెరాయిడ్స్ వినియోగించడం, ప్రసవం అనంతరం తల్లి పాలను వెంటనే ప్రారంభించడం వంటి అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. అలాగే ప్రసవ సమయంలో భ్రూణ గుండె స్పందనను నిరంతరం పర్యవేక్షించడం, ఎస్ఎన్సీయూ సేవలను మరింత బలోపేతం చేయడం, ప్రతి హై రిస్క్ కేసుకు బర్త్ ప్లానింగ్ రూపొందించడం, ఇంటి వద్ద నవజాత శిశు సంరక్షణ కోసం హెచ్‌బీఎన్‌సీ సందర్శనలను పటిష్టం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాలో నవజాత శిశు మరణాల రేటు 3.3గా, శిశు మరణాల రేటు 4.2గా నమోదైందని తెలిపారు. జిల్లాలో శిశు మరణాలను మరింత తగ్గించేందుకు సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ శ్రీరాములు డాక్టర్ కిరణ్ కుమార్ ప్రోగ్రామ్ అధికారులు ప్రైవేట్ హాస్పిటల్ గైనకాలజిస్టులు వైద్యాధికారులు డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మూసి సుందరీకరణలో మరో "ముందడుగు"

**- రంగారెడ్డి జిల్లా మూసి పరవాక ప్రాంతంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ కె చంద్రారెడ్డి పర్యటన**



రంగారెడ్డి/అబ్దుల్లాపూర్ మెట్ జూన్ 25 (విజన్ఆంధ్ర): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నటువంటి మూసి సుందరీకరణలో భాగంగా మరో ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని మూసి పరివాహక గ్రామాలైనటువంటి బాచారం, గౌరెల్లి, తిమ్మాయిగూడ, కుత్బుల్లాపూర్, మర్రిపల్లి తదితర గ్రామాలలో అబ్దుల్లాపూర్ మెట్టు మండల ఎమ్మార్వో బి సుదర్శన్ రెడ్డి, ఇతర విభాగాల అధికారులతో కలిసి గురువారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కే చంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా అధికారుల నుంచి పూర్తిస్థాయిలో వివరాలు తెలుసుకున్న (రెవెన్యూ) అదరపు కలెక్టర్ కె చంద్రారెడ్డి భూ సమీకరణ అంశానికి సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండల పరిధిలో మూసి పరవాక గ్రామాల్లో ఉన్నటువంటి రైతులు, గ్రామాల ప్రజల నుండి వ్యక్తమవుతున్నటువంటి అనేక అంశాలపై కూడా దృష్టి సారించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో నివేదికను తయారుచేసి అందజేయనున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, మండల గిర్దవర్, గ్రామ పాలన అధికారులు, గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ సీవీ ఆనంద్‌తో మధుయాష్కిగౌడ్ మర్యాదపూర్వక భేటీ



ఎల్బీనగర్ జూన్ 25 (విజన్ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించిన తరుణంలో డీజీపీని మర్యాదపూ ర్వకంగా కలిసి మధుయాష్కిగౌడ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలి

**- ప్రతి చిన్నారికి నాణ్యమైన పోషకాహారం అందించాలని ఆదేశం**


**- గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీపై ప్రత్యేక పర్యవేక్షణ**

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి,జిల్లా ప్రతినిధి జూన్-25(విజన్ ఆంధ్ర) : జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు వారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు పెంపునకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కేంద్రాలకు హాజరయ్యే ప్రతి చిన్నారికి నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పాలు, కోడిగుడ్లు తదితర పోషకాహారాన్ని నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. గర్భిణీ మహిళలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి అక్కడే భోజనం చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మాతా-శిశు ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యతో పాటు ఆటపాటల ద్వారా అభ్యాసం జరిగేలా అంగన్‌వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం కేంద్రాలకు సరఫరా అయ్యే ఆహార పదార్థాలను తప్పనిసరిగా తనిఖీ చేసి వాటి నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. బాలామృతంతో పాటు అందించాల్సిన అన్ని పౌష్టికాహార పదార్థాలు సక్రమంగా పంపిణీ అయ్యేలా పర్యవేక్షించాలని సూచించారు. జూలై 1న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, హాజరు, విద్యాభివృద్ధిపై వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. పిల్లల బరువును క్రమం తప్పకుండా నమోదు చేసి ఎదుగుదలను పర్యవేక్షించడంతో పాటు పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కాళిందిని , సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేడీకే సాఫ్ట్ వేర్ కు బోమన్ ఇరానీ ప్రచారం



హైదరాబాద్, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : 22 ఏళ్ల చరిత్ర గల కేడీకే సాఫ్ట్ వేర్ భారత కాంప్లయన్స్ రంగం ఏఐ, క్లౌడ్, అనుసంధానిత ప్లాట్‌ఫారమ్‌లతో కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ప్రముఖ నటుడు బొమన్ ఇరానీతో కలిసి కొత్త బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించినట్లు కేడీకే సాఫ్ట్ వేర్ వ్యవస్థాపకుడు, ఎండీ కపిల్ గోయల్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంప్లయన్స్ ఇకపై కేవలం ఫైలింగ్‌లకే పరిమితం కాకుండా వ్యూహాత్మక వ్యాపార సామర్థ్యంగా మారుతోందన్నారు. కేడీకే యొక్క ఏఐ-సామర్థ్యంతో కూడిన స్పెక్ట్రమ్ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్ జీఎస్టీ, టీడీఎస్, ఆదాయ పన్ను, నోటీసులు, లిటిగేషన్ మేనేజ్‌మెంట్, వర్క్‌ఫ్లో ఆటోమేషన్, బిల్లింగ్, టాస్క్, ప్రాక్టీస్ మేనేజ్‌మెంట్‌ను ఒకే వేదికపై అందిస్తుందని తెలిపారు. బోమన్ ఇరానీ మాట్లాడుతూ వ్యాపారాలు, పన్ను నిపుణులు, ఫైనాన్స్ బృందాలు డిజిటల్ యుగంలో మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఈ ప్రచారం దోహద పడుతుందని అన్నారు.

## జీస్కేల్ ఎనర్జీలో ఎస్ఈటీఎల్ 51 శాతం వాటా కొనుగోలు

హైదరాబాద్, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : స్టాండర్డ్ ఇంజనీరింగ్



టెక్నాలజీ లిమిటెడ్ (ఎస్ఈటీఎల్) కృత్రిమ మేధస్సు(ఏఐ) డేటా సెంటర్ ఇంజినీరింగ్ రంగంలో ప్రవేశిస్తూ జీస్కేల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ లో గరిష్టంగా 51 శాతం మెజారిటీ వాటాను కొనుగోలు చేయనున్నట్లు ఎస్ఈటీఎల్ ఎండీ నాగేశ్వర్ రావు కందుల గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కొనుగోలుకు తొలి దశలో సుమారు రూ.190 కోట్లు, మొత్తం విస్తరణ ప్రణాళికకు సుమారు రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఫార్మా, రసాయన రంగాల్లో ఉన్న ఇంజినీరింగ్ అనుభవాన్ని ఏఐ డేటా సెంటర్ మౌలిక సదుపాయాల రంగానికి విస్తరించడం సహజమైన తదుపరి అడుగని తెలిపారు. జీస్కేల్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ కాసు బ్రాహ్మరెడ్డి నాయకత్వంలో సంస్థ కొనసాగుతుందని తెలిపారు. ఎస్ఈటీఎల్ వ్యూహాత్మక మార్గదర్శకత్వం, మూలధనం, తయారీ సామర్థ్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజల్లో చైతన్యం అవసరం

**- ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గరిమ అగ్రవాల్**





ఎల్లారెడ్డిపేట , జూన్ 25 రాజన్న సిరిసిల్ల, (విజన్ ఆంధ్ర బ్యూరో): వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వైద్య అధికారులను ఆదేశించారు. గురువారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఔట్ పేషెంట్ రిజిస్టర్, ప్రయోగశాల, ఔషధాల పంపిణీ కేంద్రం, ఇన్‌పేషెంట్ వార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో జ్వరాలు, వైరల్ వ్యాధులు, నీటి ద్వారా వ్యాపించే రోగాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. తాగునీటిని కాచి చల్లార్చిన తర్వాత మాత్రమే వినియోగించేలా ప్రజలకు సూచనలు అందించాలని తెలిపారు. అలాగే గర్భిణీలకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజారోగ్య పరిరక్షణకు మరింత సమర్థవంతంగా పనిచేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.

## ఉద్యమకారుల భూ పోరాటం బహిరంగ సభ వాల్ పోస్టర్ విడుదల

**- జులై 2న ఉప్పల్ బాగాయత్ వద్ద భూ పోరాటం బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి**

**- ఉద్యమకారుల భూ పోరాటం బహిరంగ సభను విజయవంతం చేద్దాం**

విజన్ ఆంధ్ర రిపోర్టర్ దుబ్బాక : తెలంగాణ కోసం ఉద్యమించిన, ప్రాణాలర్పించిన వారిని ఆదుకుంటామని ఎన్నికల సమయంలో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించిందని తెలంగాణ రక్షణసేన సిద్ధిపేట జిల్లా ఇంఛార్జి కొట్టాల యాదగిరి ఆరోపించారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్)పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు కల్వకుంట కవిత సారేథ్యంలో జిల్లా ఇంచార్జ్ కొట్టాల యాదగిరి నాయకత్వంలో ఉద్యమకారుల భూ పోరాటం లక్ష్యంకై జులై 02 నాడు హైదరాబాద్ ఉప్పల్ బాగాయత్ వద్ద బహిరంగ సభ అధినేత్రి కల్వకుంట్ల కవిత చేపడుతున్నారని తెలిసిందే ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ కామాజీ అనురాధ ఆధ్వర్యంలో తన స్వ గృహంలో పార్టీ నాయకులతో కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహించిన అనంతరం ఉద్యమకారుల భూ పోరాటం బహిరంగ సభ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన సిద్ధిపేట జిల్లా ఇంఛార్జి కొట్టాల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యమించి,ప్రాణాలర్పించిన వారిని ఆదుకుంటామని ఎన్నికల సమయంలో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించిందని ఉద్యమకారుల సంక్షేమం కోసం కల్వకుంట్ల కవిత నేతృత్వంలో టీఆర్ఎస్ మరో పోరుబాట పట్టిందని తెలిపారు.జులై 2న ఉద్యమకారుల కోసం



చేపట్టిన భూపోరాటానికి జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున తెలంగాణ ఉద్యమకారరులు,తెలంగాణ వాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ కోసం ఉద్యమించిన వారికి 250 గజాల చొప్పున ఇంటిస్థలం, నెలనెలా పింఛన్, అమరుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నదని విమర్శించారు.గత జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన ఇందుకు సంబంధించిన ప్రకటన సీఎం నోటి నుంచి వస్తుందేమోనని ఎదురు చూశామని,కానీ ఆ ప్రస్తావనే లేకుండా రేవంత్ రెడ్డి ఉద్యమకారులను అవమానించారని కొట్టాల యాదగిరి ఆరోపించారు. అందుకే తెలంగాణ రక్షణసేన ఉద్యమకారుల కోసం భూపోరాటాన్ని ప్రారంభించిందని వివరించారు.ఇప్పటికే కరీంనగర్ జిల్లాలో మానకొండూరులో ఉద్యమకారులకు భూమి ఇప్పించామని తెలిపారు. వచ్చే జులై 2న ఉప్పల్ భగాయత్ లో చేపట్టనున్న భూ పోరాటం ద్వారా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ఉద్యమకారులకు పంచుతామని ప్రకటించారు.టీఆర్ఎస్ చీఫ్ కవితమ్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులంతా తరలి వచ్చి మరో మిలియన్ మార్చ్ ను తలిపించేలా గర్జించాలని కొట్టాల యాదగిరి పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధుల కింద గుర్తించి గౌరవిస్తామని చెప్పారు.ప్రతి అమరవీరుల కుటుంబానికి రూ.1 కోటి చొప్పున పరిహారం ఇస్తామని ఇప్పటికే కవితమ్మ ప్రకటించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కొట్టాల యాదగిరి,దుబ్బాక ఇంచార్జి కామోజీ అనురాధ,దుబ్బాక ముఖ్య నాయకులు తోగుట అనిల్,ఉమ్మడి మెదక్ జిల్లా కో ఆర్డినేటర్ వేముల భవాని,ప్రజపతి శివశంకర్,డి కవిత సంగారెడ్డి,దాసారం ప్రవీణ్, రాజమౌళి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చొరవతో గ్రామానికి తీరిన కరెంటు కష్టాలు.

**- వీధి వీధినా వాడవాడనా స్తంభాలను ఏర్పాటు చేసిన సర్పంచ్ సునీత మహేష్.**



జూలూరుపాడు జూన్ 26( విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామపంచాయతీ గత దశాబ్దాల కాలంలో తీరని కరెంటు కష్టాలు తీరాయి అని ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు ఎన్నో సంవత్సరాలుగా చీకటికే పరిమితమై ఉన్న చిన్న చిన్న గొందుల్లో సైతం విద్యుత్ దీపాలు వెలిగి కాంతులు వెదజల్లాలి అనే ధ్యేయంతో బేతాళపాడు గ్రామ సర్పంచ్ గుగులోతు సునీత మహేష్ గ్రామ పాలక మండలితో చర్చించి విద్యుత్ ఉన్నత అధికారులతో మాట్లాడారు. స్పందించిన అధికారులు ఏఈ, ఎల్ ఐ, లైన్మెన్ గ్రామ పంచాయతీ లో ప్రతి బజారును క్షుణ్ణంగా పరీక్షించి దాదాపు 50 కరెంటు స్తంభాలు పట్టవచ్చు అని అంచినా ఆలోచనతో యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి పనులు పూర్తి చేశారు . ప్రతి వీధికి స్తంభాలను ఏర్పాటు చేశారు. దశాబ్దల కాలంగా వీధి దీపాలకు నోచుకోని సందు గొందులు విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్నాయి. అని గ్రామ ప్రజలు వాపోతున్నారు గ్రామపంచాయతీ పై శ్రద్ధచూపి కరెంటు కష్టాలు తీర్చిన గ్రామ సర్పంచి పై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**- ములుగు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన రైతు కూలీ సంఘం నాయకులు.**




ములుగు జూన్ 25, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాలో తొలకరి జల్లులు మొదలై ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు - కూలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం ములుగు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఉప్పలయ్య మాట్లాడుతూ, జిల్లాలో రైతులు నాణ్యమైన ఎరువులు, విత్తనాల కోసం ఆరాటపడుతున్నారని తెలిపారు. ఎరువుల కొరత, నాణ్యత లేని విత్తనాలు, రెట్టింపు ధరలతో రైతులు వ్యయప్రయాసలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకుల నుంచి రుణ సహాయం అందక అధిక వడ్డీలకు అప్పులు చేసి, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో వ్యవసాయం దండగ అని రైతులు నిరాశకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నాణ్యమైన ఎరువులు, విత్తనాలను సబ్సిడీపై అందించాలని, పెట్టుబడి సహాయానికి బ్యాంకు రుణ సదుపాయం కల్పించాలని, పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చి రైతుల అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని కోరారు. చిన్న, సన్నకారు రైతులకు రెవెన్యూ శాఖ ద్వారా పహాణీ నకళ్లను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పల్లెబోయిన స్వామి, జిల్లా అధ్యక్షులు బానోతు నరసింహ, జిల్లా నాయకులు పల్నాటి మొగిలి, లతక్క, నాంపల్లి స్వామి, మాట్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

**- విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యం**

**- దాతల సేవలను కొనియాడిన ఉపాధ్యాయులు**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఇచ్చిన మాట ప్రకారం పానగల్ మండలం నిజామాబాద్ గ్రామ ప్రభుత్వ పాఠశాలకు కుర్చీలు, టేబుళ్లు, బీరువా, గోడ గడియారం,సీలింగ్ ఫ్యాన్ ఫర్నిచర్ ను ఇబ్రహీం కుమారులు గురువారం నాడు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం కుమారులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫర్నిచర్ అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఫర్నిచర్‌తో విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ఎన్యూమరేషన్ ఫారం అందజేత



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని స్వీకరించారు. పెద్దమందడి మండలంలోని మంగంపల్లి గ్రామానికి చెందిన బూత్ లెవల్ అధికారి (బీఎల్‌వో) ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఈ ఫారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని సక్రమంగా పూరించి సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని కోరారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఎలాంటి తప్పులు లేకుండా రూపొందించేందుకు ఎన్నికల సంఘం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనికి ప్రజలందరూ పూర్తిగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి తహసీల్దార్ మల్లికార్జున, ఎన్నికల సిబ్బంది, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

**- విద్యాశాఖ కమిషనర్ కు విన్నవించిన నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ**



నిజామాబాద్ జూన్ 25:(విజన్ ఆంధ్ర )పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని కోరుతూ నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ యోగితా రానా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుభాష్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టుని నమ్ముకొని 95% జర్నలిస్టులు వేతనాలు లేకుండానే విధులు నిర్వహిస్తున్నారని వారి దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నత విద్య కల్పించడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కావున ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించేలా కృషి చేయాలని కోరుతున్నామన్నారు. జర్నలిస్టుల కోరిక మేరకు విద్యాశాఖ కమిషనర్ యోగిత రానా సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చి సంబంధిత కలెక్టర్కు, జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- ఓటర్ల అవగాహన 2కే రన్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




గద్వాల జూన్ 25 విజన్ ఆంధ్ర బ్యూరో) : ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియతో తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఎస్ఐఆర్( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు గురువారం ఉదయం కలెక్టరేట్ నుంచి 2 కే రన్ ను జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఊపి ప్రారంభించారు. అధికారులు, విద్యార్థులు, ఓటర్లు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని ఓటరు చైతన్యానికి సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ, ఓటరు చైతన్య నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ఈ రన్ లో పాల్గొన్నారు. కలెక్టరేట్ నుంచి రైల్వే ఫ్లై ఓవర్ మీదుగా కృష్ణవేణి చౌరస్తా వరకు కొనసాగిన ఈ రన్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మరణించిన వారి, అనర్హుల ఓట్లను తొలగించి ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియ దోహదపడుతుందన్నారు. ఈనెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవమును పురస్కరించుకొని వారోత్సవాలను జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందన్నారు. డ్రగ్ రహిత జిల్లాగా పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నివారణ పై నిర్వాహకులు ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం కలెక్టర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు సే నో టు డ్రగ్స్ సిగ్నేచర్ క్యాంపెయిన్ బోర్డుపై తమ సంతకాలను చేశారు. ఐయాం ఎన్ యాంటీ డ్రగ్ షోల్డర్ బోర్డు వద్ద ఫోటోలను దిగారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఎస్ఐఆర్ ప్రాముఖ్యతపై ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, అదనపు ఎస్పి శంకర్, ఆర్డీవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఎన్నికల విభాగం అధికారులు, బిఎల్ఓ లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సోషల్ మీడియాకు బానిస కావద్దు!!

**- జీవితంలో మత్తు వద్దు, ముందుకు నడవండి**

**- ఫేస్ బుక్, ఇన్‌స్టా, స్నాప్ మాయలో పడకండి**

**- చాటింగ్ కాదు, చదువు ముఖ్యం**

**- విద్యార్థులకు డీసీపీ రాంరెడ్డి పిలుపు**




పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 25(విజన్ ఆంధ్ర): డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు బానిసలై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి సూచించారు. గోదావరిఖని ఉప్పర సంఘం కార్యాలయంలో గురువారం ఇంటర్ విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీపీ రాంరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

**డీసీపీ రాంరెడ్డి సూచనలు**

మత్తుకు దూరం: డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దు. ఒక్కసారి అలవాటు పడితే బయటపడటం కష్టం. సోషల్ మీడియా వలలి ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, ఫేస్ బుక్, వాట్సాప్ చాటింగ్‌లకు బానిసలై సమయాన్ని వృథా చేసుకోవద్దు. మొబైల్ ఫోన్‌కు దాసోహం కావద్దు. తల్లిదండ్రుల గౌరవంలి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారు తలెత్తుకునేలా నడుచుకోవాలి.

**చట్టానికి లోబడి**

పోలీస్ స్టేషన్‌కు వచ్చి తలదించుకునే పనులు ఎప్పుడూ చేయవద్దు. చిన్న తప్పు కూడా జీవితాన్ని మార్చేస్తుంది. యువత దేశానికి వెన్నెముక లాంటిదని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత చదువులతో తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని డీసీపీ ఆకాంక్షించారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్ గౌడ్, 1టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇంద్రసేనారెడ్డి, స్థానిక పోలీసు అధికారులు, కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావులేకుండా ఓటరు జాబితా!!

**- పారదర్శకంగా ఎస్ఐఆర్-2026 అమలు చేయాలి**

**- ఇంటింటి సర్వేతో పకడ్బందీగా ఓటరు జాబితా**

**- అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**

**- రామగుండం మేయర్ మహంకాళి స్వామి**

**- మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ**



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 25 (విజన్ ఆంధ్ర): రామగుండంలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్-2026 పై అధికారులు సమీక్ష నిర్వహించారు. గురువారం ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు కీలక సూచనలు చేశారు మేయర్, మున్సిపల్ కమిషనర్. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, ఎస్ఐఆర్-2026 అనేది చాలా ముఖ్యమైన కార్యక్రమం. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనది. 18 ఏళ్లు నిండిన ఒక్క అర్హుడి పేరు కూడా ఓటరు జాబితాలో మిస్ కాకూడదు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి, బాధ్యతగా సర్వే చేయాలి. ఎలాంటి పొరపాట్లకు, రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా పారదర్శకంగా పని చేయాలి. డూప్లికేట్ ఓట్లు, చనిపోయిన వారి పేర్లు తొలగించాలి. ఇది మనందరి బాధ్యత అని తెలిపారు మేయర్. అనంతరం అడిషనల్ కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ మాట్లాడుతూ, ఎస్ఐఆర్-2026 షెడ్యూల్‌ను ప్రతి ఒక్క బీఎల్‌వో కచ్చితంగా పాటించాలి. కొత్త ఓటరు నమోదు, చిరునామా మార్పులు, తొలగింపులకు సంబంధించి వచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా సకాలంలో పరిష్కరించాలి. డూప్లికేట్ ఎంట్రీలు, లాజికల్ ఎర్రర్లను రోజువారీగా సరిచేయాలి. టెక్నాలజీని పూర్తిగా వాడుకుంటూ, గరుడ యాప్‌లో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలి. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, రామగుండం తహశీల్దార్ రవీందర్ రావు, రెవెన్యూ, ఎన్నికల విభాగం సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు విధిగా పాల్గొనాలి

**- డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ ప్రతినిధి జూన్ 25(విజన్ ఆంధ్ర) : పాత పాల్వంచ 46వ డివిజన్ లో ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంలో పాల్గొన్న కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా, విధిగా పాల్గొనాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం నుండి ఓటర్ ఎన్యూమరేషన్ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్, 78వ పోలింగ్ కేంద్రంపరిధిలో కొత్వాలతోపాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు పాల్గొని, ప్రజలకు ఓట్ల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బి ఎల్ ఓ కార్యక్రమంలో ముందుగా బిఎల్ఓలు ప్రతి ఓటరు వద్దకు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారం ను, కొత్త ఓట్ల కోసం ఫారం-6 ను పంపిణి చేస్తారన్నారు. ఒక్కొక్క ఇంటికి మూడు సార్లు వెళ్లి, ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారన్నారు. దీనికి లిజులై 24 తేదీ వరకు గడువు ఇస్తారని కొత్వాలఅన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువ శాతం నిరక్షరాస్యులుగా ఉండటం వలన, వారికి ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంపై అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు గుర్తింపు లేకపోతె సంక్షేమ పథకాలు పొందేందుకు అనర్హులవుతారని, అందుకే విధిగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 47వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి వాసుమల్ల సుందర్ రావు, ప్రముఖ కవి శిరంశెట్టి కాంతారావు, బి ఎల్ ఓ రచ్చా వరుణ్, వార్డు ఆఫీసర్ దామెర్ల నరేష్, బి ఎల్ వోలు ఎస్.కె ఖాజామియా, మసనం శరత్, సయ్యద్ యాకూబ్, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, గంధమల్ల రాజయ్య, బూసి శ్రీను, యాటా నానితదితరులు పాల్గొన్నారు.

## ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణకు అందరూ సహకరించాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- ఇంటింటి సర్వే ప్రారంభం**



నిజామాబాద్, జూన్ 25 : (విజన్ ఆంధ్ర )పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం ఎన్నికల సంఘం అమలు చేస్తున్న ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు అందరూ సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూలును అనుసరిస్తూ ఎస్.ఆర్.ఐ ప్రక్రియ అమలులో భాగంగా బూత్ లెవెల్ అధికారులు (బీ.ఎల్.ఓ) గురువారం నుండి ఇంటింటి సందర్శనకు శ్రీకారం చుట్టారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే కొనసాగనుంది. ఇందులో భాగంగా బీ.ఎల్.ఓ రుక్మిణి, సూపర్వైజర్ హరీష్ రెడ్డిలు గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసు (నివాసం)లో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠిని కలిసి ఎన్యుమరేషన్ ఫారంలు అందించారు. వీటిని పూరించి, ఒక ఫారంను తిరిగి ఇవ్వాల్సిందిగా కోరారు. కలెక్టర్ నివాసాన్ని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారం అందించినట్టుగా ఆన్ లైన్ ద్వారా బీ.ఎల్.ఓ మొబైల్ యాప్ లో అప్ డేట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అందరూ సహకరించాలని కోరారు. ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం కరెక్ట్ గా నింపే విధంగా చూడాలని బీ.ఎల్.ఓలకు సూచించారు. ఈ ప్రక్రియలో తహసిల్దార్ వినయ్ సాగర్ పాల్గొన్నారు.

## మహిళా మెడలోంచి బంగారు గొలుసు లాక్కెళ్లిన దొంగ.

**- బాధితురాలి అరుపుతో మేల్కొని వెంబడించి పట్టుకున్న స్థానికులు.**

నిజామాబాద్ జూన్25:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ నగరంలోని ఆర్యనగర్ ఎఫ్ సీఐ కాలనీలో మహిళా మెడలోంచి ఐదున్నర తులాల బంగారు గొలుసు లాక్కెల్లాడు ఓ దొంగ. దీంతో బాధితురాలు అరవడంతో మేల్కొన్న స్థానికులు వెంబడించి దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. ఈ సంఘటన ఎఫ్సీఐ కాలనీలో గురువారం తెల్లవారుజామున రెండున్నర గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. ఎఫ్సీఐ కాలనీకి చెందిన కొట్టే నాగమణి అనే 65 సంవత్సరాల మహిళా తెల్లవారుజామున కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఇంటి ఆవరణలోకి వచ్చింది. అప్పటికే అక్కడ మాటు వేసి ఉన్న దొంగ కాలకృత్యాలు తీర్చుకొని ఇంట్లోకి వెళుతున్న సమయంలో ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడు తో పాటు, నల్లపూసల దండ, గుండ్లు తెంపుకొని పారిపోయే ప్రయత్నం చేశాడు. అయితే దొంగను ప్రతిఘటించి పట్టుకునేందుకు నాగమణి తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ దొంగ తప్పించుకొని,గోడ దూకి పారిపోయాడు. వెంటనే బాధితురాలు గట్టిగా అరవడంతో సమీపంలో నివాసముండేవారు మేల్కొని గోడ దూకి పారిపోతున్న దొంగను వెంబడించి పట్టుకున్నట్లు తెలిసింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించి దొంగను అప్పగించినట్లు తెలిసింది. పోలీసులు అదుపులోకి తీసుకున్న దొంగ ను విచారిస్తున్నట్లు సమాచారం.

## గ్రీన్ ఫీల్డ్ ఎగ్జిట్ సమీపంలో కారు అగ్నికి ఆహుతి..

**- ఏడుగురు యువకులు సురక్షితం**

సత్తుపల్లి, (విజన్ ఆంధ్ర) : ఖమ్మం జిల్లా వేంసూరు మండలం పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ ఎగ్జిట్ పాయింట్ సమీపంలో జాతీయ రహదారిపై ఓ కారు అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు యువకులు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. హైదరాబాద్ నుంచి ఎర్రవరం వైపు కారులో ప్రయాణిస్తుండగా, వాహనం ముందు టైర్ ఒక్కసారిగా పేలిపోవడంతో కారు అదుపుతప్పి రహదారి పక్కనున్న రైలింగ్‌ను ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే కారులో మంటలు చెలరేగి, కొద్దిసేపటికే వాహనం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. అయితే, సమయస్ఫూర్తితో స్పందించిన యువకులు వెంటనే కారులో నుంచి బయటకు రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న స్థానికులు, హైవే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సర్ కార్యక్రమం పై బి ఎల్ ఓ లకు అవగాహన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,

**- డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ.**

**- సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు**



సత్తుపల్లి:- (విజన్ ఆంధ్ర) : సత్తుపల్లి పట్టణ మరియు మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమంపై బి ఎల్ ఓ లకు అవగాహన కల్పించే సమావేశం గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ఓటరు నమోదు మరియు ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ముఖ్యంగా మ్యాపింగ్ ఫారాల విషయంలో బి ఎల్ ఓ లు అప్రమత్తంగా వ్యవహరించి, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఈ నెల 30న జరగనున్న ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున బి ఎల్ ఓ లు పాటించాల్సిన విధానాలు, బాధ్యతలు మరియు ఎన్నికల నిర్వహణలో వారి పాత్రపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ( ఏఎంసి) చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్ పాషా , వైస్ చైర్మన్ బొంతు సుమలత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి మరియు సత్తుపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదే చెన్నారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ప్రారంభం

- జులై 1 కల్లా ఫారాల పంపిణీ పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం వనపర్తి జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ కాలనీ (29వార్డు), పెబ్బేరు మున్సిపాలిటీ రెండో వార్డులో, బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓలు) ద్వారా జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. జూలై 1వ తేదీలోపు జిల్లాలో ఫారాల పంపిణీ ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేసే సమయంలో ఓటర్లకు వాటిని పూరించే విధానాన్ని కూడా బీఎల్ఓలు తెలియజేయాలన్నారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను పూరించిన తర్వాత తిరిగి సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు కూడా బీ ఎల్ ఓ లతో సమన్వయము చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, పెబ్బేరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ప్రమోదిని, వైస్ ఛైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, తహసీల్దార్ లు రమేష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఎన్నికల శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు 'నో' చెప్పండి.. వైద్య విద్యకు 'అవును' చెప్పండి

- వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి
- ఆరోగ్యవంతమైన యువతతోనే ఆరోగ్యవంతమైన భారత్ నిర్మాణం సాధ్యం
- నషా ముక్త్ భారత్ లక్ష్య సాధనలో వైద్య విద్యార్థులు చైతన్య దూతలు కావాలి
- ప్రభుత్వ వైద్య కళాశాలలో ఘనంగా మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు



వైద్య విద్యార్థుల యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ సంతకాల సేకరణ

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : "డ్రగ్స్‌కు 'నో' చెప్పండి... వైద్య విద్యకు, విజ్ఞానానికి, సేవాభావానికి 'అవును' చెప్పండి. ఆరోగ్యవంతమైన యువతతోనే ఆరోగ్యవంతమైన భారత్ నిర్మాణం సాధ్యమవుతుంది. నషా ముక్త్ భారత్ లక్ష్య సాధనలో ప్రతి వైద్య విద్యార్థి ఒక చైతన్య దూతగా ముందుకు రావాలి" అని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్" వారోత్సవాల్లో భాగంగా గురువారం వనపర్తి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనాతో కలిసి ఆమె వైద్య విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, వాటి నివారణలో యువత, వైద్యుల బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైద్య కళాశాల విద్యార్థులు "మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాం... ఇతరులను కూడా దూరంగా ఉండేలా చైతన్యం కల్పిస్తాం" అంటూ యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ ఫోటో పాయింట్ వద్ద జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ, అధ్యాపకులు, విద్యార్థులు సందేశాత్మక ఫోటోలు దిగారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి మద్దతుగా నిర్వహించిన యాంటీ డ్రగ్స్ సంతకాల కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాల్గొని సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులైన మీ చేతుల్లో భవిష్యత్తులో వేలాది మంది ప్రాణాలు ఉంటాయని, అందుకే మీ ఆరోగ్యం, వ్యక్తిత్వం, క్రమశిక్షణ, విలువలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వైద్య విద్యార్థులుగా డ్రగ్స్ వల్ల శరీరం, మెదడు మరియు మానసిక ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాలను బాగా అర్థం చేసుకునే స్థితిలో ఉన్నారని, అందుకే ముందుగా మీరే డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉంటూ, సహ విద్యార్థులను అప్రమత్తం చేయాలని కోరారు. భవిష్యత్తులో డ్రగ్స్ బారిన పడిన యువతకు సరైన వైద్యం, కౌన్సెలింగ్ అందించి వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. మంచి వైద్యుడు వ్యాధులను మాత్రమే కాదు... సమాజంలోని చెడు వ్యసనాలను కూడా నిర్మూలించే దిశగా పనిచేయాలని, మీ విద్య కేవలం డిగ్రీ కోసమే కాదు, సమాజ ఆరోగ్యాన్ని కాపాడే మహత్తర బాధ్యత కోసమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ గిరిబాబు, వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి, ఆర్గనైజర్ డాక్టర్ హరికృష్ణ, వనపర్తి సీఐ రత్నం, పట్టణ ఎస్సై హరిప్రసాద్, నార్కోటిక్ ఎస్సై అంజద్, కళాశాల అధ్యాపకులు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

- పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ఆధ్వర్యంలో నాలుగు నెలల కోచింగ్
- ఈ నెల 26 వరకు దరఖాస్తుకు అవకాశం
- రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డీసీపీ మధుకర్ స్వామి సారధ్యంలో సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబ్ ల ఉద్యోగాల కొరకు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ మరియు శ్రీధర్ సీసీఈ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ తెలిపారు. ఈ ఉచిత శిక్షణ కొరకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఫేస్బుక్ పేజ్ లేదా పరవసు క్రియేటివ్ ఫౌండేషన్ యూట్యూబ్ ఛానల్ లేదా పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వెబ్సైట్ లోని క్యూఆర్ కోడ్ ద్వారా జూన్ 26 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ 28న....తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో మొత్తం 47 కేంద్రాలలో పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో రానున్న ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉద్యోగ లక్ష్యంతో ప్రిపేరుఅవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సందేహాలకు ఫోన్ నెంబర్ 9542433427 సంప్రదించవచ్చు.

# ప్రత్యేక సమగ్ర సవరణ విజయవంతానికి ప్రతి ఓటరు భాగస్వామి కావాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధు మోహన్



గద్వాల జూన్ 25 ( విజన్ ఆంధ్ర బ్యూరో) : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధు మోహన్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో 217, 218 పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న బి.ఎల్.ఓల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడిన అదనపు కలెక్టర్, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. ఓటరు జాబితాలను మరింత ఖచ్చితమైనవి, పారదర్శకమైనవి, తప్పులులేనివిగా రూపొందించేందుకు ఈ కార్యక్రమం అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వ్యక్తిగత వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన పత్రాలను జతచేసి ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని కోరారు. ప్రజల సహకారంతోనే సమగ్ర,విశ్వసనీయ ఓటరు జాబితాల రూపకల్పన సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలందరూ ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఇంటింటి సర్వేకు బిఎల్ఏ లు సహకరించాలి

- ప్రతి ఇంటికి ఎన్నుమరేషన్ పత్రాలను అందజేయాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జూన్ 25 ( విజన్ ఆంధ్ర బ్యూరో) : పోలింగ్ స్టేషన్ల వారీగా నియమింపబడ్డ బిఎల్ఏలు ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ గా బిఎల్వోలకు తమ సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం చేపట్టిన ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మొదట ఇంటింటి సర్వే చేస్తున్న నేపథ్యంలో గురువారం గద్వాలలోని 26వ వార్డు గంట వీధి పోలింగ్ బూత్ 264 కు సంబంధించి బూత్ లెవెల్ అధికారులు చేస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బిఎల్వోలు తమ పరిధిలోనీ ప్రతి ఇంటికి ఎన్నిమరేషన్ ఫారాలను అందజేసి, నిర్దేశిత అంశాలన్నింటినీ ఓటర్లు పూరించి ఇచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. రోజువారి వివరాలను బిఎల్ఓ లు ఎప్పటికప్పుడు సంబంధిత యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే సందర్భంగా బిఎల్ఓ లతోపాటు బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా గుర్తింపు కార్డులను ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలువురు ఓటర్లతో మాట్లాడారు. కాలనీ వాసులు వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఎన్నికల ఉప తహసిల్దారు ఉదయ్ కిరణ్, ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ నాగేంద్రమ్మ, బిఎల్ఓ శ్రీలత, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, జూన్ 25,(విజన్ ఆంధ్ర); జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో బైంసా మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాలను సందర్శించి వాటి ప్రస్తుత స్థితిగతులను పరిశీలించారు. ఈ వారాంతంలో జరగనున్న మంత్రి పర్యటన సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు బైంసా మున్సిపాలిటీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి, మున్సిపల్ కమిషనర్ సిద్ధిఖా కుతిజా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 25 (విజన్ ఆంధ్ర) : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గతంలో డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించి దోమల వ్యాప్తిని నిర్మూలించాలని ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలో డెంగ్యూ నిర్ధారణ ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించాలని, పరీక్షలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను(జిల్లావ్యాప్తంగా ప్రతి రోజు 330 పరీక్షలు) పూర్తి చేయాలని తెలిపారు. ర్యాపిడ్ టెస్ట్‌లో పాజిటివ్‌గా తేలిన కేసులను వెంటనే తదుపరి నిర్ధారణ పరీక్షలకు పంపించడంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ఫాగింగ్ బృందాలను చురుకుగా పనిచేయించాలని ఆదేశించారు. పాముకాటు చికిత్సకు అవసరమైన వ్యాక్సిన్లు, మందులు అన్ని ఆసుపత్రుల్లో తగిన మోతాదులో అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వంట చేసే వారికి టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం నిర్ధారించాలని ఆదేశించారు. క్షయవ్యాధి (టీబీ) నిర్మూలన కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ పరీక్షలు, ఎక్స్‌రేలు విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలు, టీబీ రోగుల కుటుంబ సభ్యులకు తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయాలని సూచించారు. ప్రతి గర్భిణీలకు సంబంధించి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలని, అవసరమైన ఏఎన్‌సీ పరీక్షలు, స్కానింగ్‌లు పూర్తిచేయాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని పేర్కొంటూ, అలాంటి చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టాలని, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులను గుర్తించి వారికి అవసరమైన మందులు, పోషకాహార సలహాలు అందించి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సాయి నాథ్ రెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ఇతర వైద్య అధికారులు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లా స్థాయి సమీక్ష

- జిల్లా ప్రత్యేక అధికారి, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, వివిధ శాఖల జిల్లా అధికారులు



గద్వాల జూన్ 25 ( విజన్ ఆంధ్ర బ్యూరో) : సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడమే కాక ప్రజల సమస్యలను గుర్తించి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రత్యేక అధికారి, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా అన్నారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గ్రామ, వార్డు సభల నిర్వహణతో కిందిస్థాయి నుంచి కూడా ప్రజల సమస్యలను గుర్తించడమే కాక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు గురించి ఆయా శాఖల అధికారులు వివరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం 10 థీములతో షెడ్యూల్ ప్రకారం ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతం కావడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ శాఖల్లో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును నిరంతర ప్రక్రియగా పేర్కొంటూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. కొన్ని విషయాల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఉదాహరణకు అంగన్వాడి కేంద్రాలను తీసుకుంటే తాగునీరు, విద్యుత్ సదుపాయం వంటి సమస్యలు ఎక్కడైనా ఉంటే పరిష్కరించేందుకు ఇది మంచి అవకాశమన్నారు. ఆరోగ్యశాఖలో ఇదివరకు గుర్తించిన టిబి కేసులతో పాటు కొత్తగా ఇతర కేసులను గుర్తించి డేటా రూపకల్పనకు అవకాశం ఏర్పడిందన్నారు. ఇలా ప్రతి శాఖలో ఏమైనా సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాక ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ దోహద పడిందన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. మార్చి ఆరవ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో పాత ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించామన్నారు. 99 రోజుల షెడ్యూల్ ప్రకారం వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నూతన మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో వివిధ మరమ్మత్తులను చేపట్టామన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలను గురించి తెలిపారు. గట్టు మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ కు ఎంపికవడంతో నిర్దేశిత పారామీటర్స్ లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించడం జరిగిందన్నారు. బాల్య వివాహాలతో బతుకు ఆగం అనే నినాదంతో జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. పోక్సో కేసులను తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలను చేపట్టామన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అర్రైవ్ అలైవ్ వారోత్సవాల్లో రహదారి భద్రతపై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉద్యానవన, క్రీడలు యువజన సర్వీసులు, సంక్షేమ, అటవీ, తదితర శాఖల ఆధ్వర్యంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల గురించి కూడా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరించారు. అంతకు ముందు జిల్లా ప్రత్యేక అధికారి, కలెక్టర్ జిల్లాలో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేసిన తమ కార్యక్రమాల గురించి పిపిటి ద్వారా వివరించారు. అనంతరం జిల్లాలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల వివరాలతో రూపొందించిన పుస్తకాలను జిల్లా ప్రత్యేక అధికారి, కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.42 కోట్లతో జడ్చర్లలో ఏటిసి కేంద్రానికి శంకుస్థాపన

## - రంగారెడ్డిగూడలో కొత్త కేంద్రం - యువతకు ఉపాధి ద్వారాలు

- రంగారెడ్డిగూడలో రూ.42 కోట్లతో ఏ టి సి నిర్మాణం
- కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు
- ఆధునిక సాంకేతిక శిక్షణతో గ్రామీణ యువత భవిష్యత్తుకు బలం
- ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం



జడ్చర్ల, / రాజాపూర్ / జూన్ 25,(విజన్ ఆంధ్ర): జడ్చర్ల నియోజకవర్గ యువతకు శుభవార్త. రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ గ్రామంలో రూ.42 కోట్ల వ్యయంతో ఏటిసి నిర్మాణ పనులకు బుధవారం శంకు స్థాపన జరిగింది. కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీలు, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఏటిసి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంత పిల్లలకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందితే వాళ్ల భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని చెప్పారు. రంగా రెడ్డి గూడలో ఏటిసి రావడం నియోజకవర్గానికి గర్వకారణ మని, యువత ఉద్యోగాలు, స్వయం ఉపాధి కోసం ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, యువత నైపుణ్యాభివృద్ధికి, ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇలాంటి ఏటిసి కేంద్రాలతో యువతకు కొత్త దారులు తెరుచుకుంటాయని అన్నారు. మంత్రి, ఎమ్మెల్యే కలిసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాత్రూంకు తాళం - పేషెంట్ల అవస్థలు

## - జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో మూడు రోజులుగా నీళ్ల కరువు

- మూడు రోజులుగా తాగునీరు, బాత్రూమ్‌లకు నీళ్లు లేవు
- పురుషుల వార్డు టాయిలెట్‌కు అధికారులే తాళం వేశారు
- మహిళా పేషెంట్లు బయటి నుంచి బాటిళ్లతో నీరు తెచ్చుకుంటున్నారు
- వార్డుల్లో దుర్వాసన - ఇన్ఫెక్షన్ల భయంతో రోగులు ఆందోళన
- డాక్టర్లు కాంట్రాక్టర్‌కు చెప్పమంటూ దాటవేత







జడ్చర్ల, ఏప్రిల్ 25, (విజన్ ఆంధ్ర): జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పరిస్థితి చూస్తే కడుపు తరుక్కుపోతోంది. మూడు రోజులుగా తాగడానికి నీళు లేవు, కాలకృత్యాలకు నీళ్లులేవు. వైద్యం కోసం వచ్చినోళు నీళ్ల కోసం అల్లాడుతున్నారు. పురుషుల వార్డు బాత్రూం తలుపుకు తాళం వేసి ఉంది. నీళ్లు రావడం లేదు సార్, అందుకే మూసేసినం అని వార్డు అటెండర్ చెప్తున్నాడు. దాంతో ఆ వార్డులోని పేషెంట్లు, వాళ్ల వెంట వచ్చినోళు బయటికి పరుగులు తీస్తున్నారు. మహిళల వార్డు పరిస్థితీ అంతే. అక్కడి ఆడోళ్లు బయటి నుంచి బాటిళ్లతో నీళ్లు మోసుకొచ్చి బాత్రూం వాడుకుంటున్నారు. వార్డులన్నీ దుర్వాసనతో నిండిపోయాయి. వైద్యం కోసం వచ్చినం సార్, కానీ ఇక్కడి పరిస్థితి చూస్తుంటే జబ్బు తగ్గేది కాదు, పెరిగేట్టుంది ఓ పేషంట్ బంధువు వాపోయాడు. ద్యూటీ డాక్టర్లకు చెప్తే కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసినం, నీళ్ల ట్యాంకర్ పంపిస్తాం అని మాట దాటేస్తున్నారు తప్ప పరిష్కారం లేదు. అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు మాత్రం అన్నీ ఉన్నాయని ఫైళ్ల మీద సంతకాలు పెట్టేసి వెళ్లిపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. బాత్రూంకే తాళం వేసే పరిస్థితి వచ్చింది అంటే ఇక్కడ పేషెంట్ల బతుకులు ఎలా ఉన్నాయో ఆలోచించండి సార్ అని ఓ మహిళా పేషెంట్ కన్నీళ్లు పెట్టుకుంది. జిల్లా వైద్యాధికారి, సూపరింటెండెంట్ వెంటనే ఈ నీటి సమస్య పరిష్కరించి, వార్డులు శుభ్రం చేయించాలని పేషెంట్లు, వాళ్ల బంధువులు వేడుకుంటున్నారు. ఆస్పత్రిలో అన్ని వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

# చిన్నారుల సంరక్షణకు ప్రాధాన్యత నివ్వాలి

- సఖి కేంద్రం సేవలపై ప్రజలకు అవగాహన అవసరం
- మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా



గద్వాల జూన్ 25 ( విజన్ ఆంధ్ర బ్యూరో) : బాలసదనంలోని చిన్నారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు వారి సంరక్షణకు ప్రాధాన్యత నివ్వాలని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా అన్నారు. గురువారం గద్వాలలో పర్యటించిన డైరెక్టర్ స్థానిక బాలసదనంను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, సమీపంలోని పాఠశాలల్లో విద్యాబోధనకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా బాలసదనంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. వివిధ రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. పలువురు చిన్నారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు బాగా చదువుకోవాలని సూచించారు. బాల సదనాన్ని వారంలో ఒకసారి పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులు గద్వాలలోనీ సఖి కేంద్రమును సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శృతి ఓజా మాట్లాడుతూ సఖి కేంద్రం సేవలను గురించి ప్రజలకు అవగాహన కలిగేలా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. బాధిత మహిళలు, చిన్నారులకు కౌన్సిలింగ్ నిర్వహించి తగు సూచనలు చేయాలన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఐటీ, స్టోర్, సర్వైవర్, తదితర విభాగాలను పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న సిబ్బంది వివరాలను అడిగారు. సమీపంలో నూతనంగా నిర్మించిన బాలసదనం భవనాన్ని పరిశీలించి మిగిలి ఉన్న పనులను పూర్తిచేసి ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ పర్యటనలో డిడబ్ల్యూఓ సునంద, డిసిపిఓ నరసింహ, సిడిపిఓలు రాజేశ్వరి, హేమలత, ఆకాశ దీప్తి, బాలసదనం పర్యవేక్షకులు వెంకటేశ్వరి, సఖి కేంద్రం సిఏ అరుణ, తదితరులు ఉన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల ను సందర్శించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మకరందు



నిర్మల్ జిల్లా, జూన్ 25(విజన్ ఆంధ్ర); నిర్మల్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (నిర్మల్ బాలురు), సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో, ప్రాజెక్టు అధికారి మందమకరందు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన పాఠశాల రిజిస్టర్లను పరిశీలించడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, తరగతి గదులను పరిశీలించారు. అలాగే వంటగది, భోజనశాల మరియు మరుగుదొడ్ల పరిస్థితులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలంటూ ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, శారీరక అభివృద్ధి దృష్ట్యా ఆహారంలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన ప్రాజెక్టు అధికారి మందమకరందు వారికి ప్రేరణాత్మక పాఠాలు బోధించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేయాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో నీటి నిలువ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. నీటి నిల్వ వల్ల దోమలు పెరిగే అవకాశం ఉందని, తద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంటుందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా, వంటగది ఆవరణలో పోషక విలువలు గల ఆకుకూరలు మరియు కూరగాయల మొక్కలను పెంచాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎటువంటి రాజీ లేకుండా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్లకొండ దివ్య కు ఓయూ నుంచి డాక్టరేట్..!



కాప్రా /జూన్ 25(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) :"సంక్షేమ రాష్ట్రంలో మహిళలు: అవగాహన, సవాళ్లు, ప్రభావాలు –తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసిన గ్రామీణ – పట్టణ ప్రాంతాలపై ఒక అధ్యయనం." అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్ మెంట్ నుంచి డాక్టర్ రామ్ షెఫర్డ్ భీనవేణి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినందుకు గాను వడ్లకొండ దివ్య కు ఓయూ పరీక్షల విభాగం డాక్టరేటును ప్రకటించింది. ఓయూ నుంచి బీఎస్సీ ఎంఈసి గ్రూపుతో బ్యాచిలర్ డిగ్రీ చదివిన దివ్య ఎం ఏ సోషియాలజీ కోర్సు పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించింది. యు జి సి నెట్ పరీక్ష ద్వారా జే ఆర్ ఎఫ్ సాధించి ఫెలోషిప్ ద్వారా తన పీహెచ్డీని పూర్తి చేసింది. ప్రస్తుతం వడ్లకొండ దివ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలో విస్తరణ అధికారి (జుҲవఅంఱశీఅ ాటటఱషవతీ)గా పనిచేస్తున్నారు. ఈ పరిశోధన ద్వారా సంక్షేమ పథకాల అందుబాటు మరియు మహిళల నిజమైన సాధికారత మధ్య ఉన్న అంతరాన్ని సమగ్రంగా విశ్లేషించింది. ఈ పరిశోధనలో ఒక ముఖ్యమైన సైద్ధాంతిక ఆవిష్కరణగా "అన్‌కాన్షస్ ఎంపవర్‌మెంట్" అనే భావనను ప్రవేశపెట్టారు. దీని ప్రకారం, అనేక మంది మహిళలు పని చేయడం, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం, సంక్షేమ పథకాల ప్రయోజనాలను వినియోగించడం ద్వారా సాధికారతను పొందుతున్నప్పటికీ, తమను తాము సాధికారులుగా స్పష్టంగా గుర్తించకపోవడం జరుగుతోంది . ఈ పరిశోధన ఫలితాలు మహిళల సంక్షేమం మరియు సాధికారతకు సంబంధించిన విధాన రూపకల్పనలోనూ, భవిష్యత్ పరిశోధనలలోనూ ఉపయోగపడతాయని పరిశోధకులు భావిస్తున్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన వడ్లకొండ స్నేహలత, వెంకట్ రావు దంపతుల కుమార్తె వడ్లకొండ దివ్య. ఓయూ నుంచి డాక్టరేట్ సాధించడం పట్ల బంధువులు, మిత్రులు వడ్లకొండ దివ్య ను అభినందించారు.

## బీబీజీ శ్రీనిధి యూనివర్సిటీ టీజీ-20 లీగ్-26కు అసోసియేట్ స్పాన్సర్




హైదరాబాద్, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : భారతదేశంలోని ప్రముఖ ప్లాట్ డెవలపర్ బీబీజీ, శ్రీనిధి యూనివర్సిటీ టీజీ-20 లీగ్ 2026కు అసోసియేట్ స్పాన్సర్‌గా 'బీబీజీ ప్లాట్ పండగ' ప్రచారంతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు బీబీజీ చైర్మన్, ఎండీ మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్ జూన్ 20 నుంచి జూలై 12 వరకు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, ఉప్పల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాడికి 'గేమ్ ఛేంజర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. బీబీజీ సేవా విభాగం బంగారు తల్లి ఫౌండేషన్ ద్వారా 4.8 లక్షలకుపైగా బాలికలకు విద్యా సహాయం అందించినట్లు వెల్లడించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో నిజామాబాద్ జిల్లా భేష్

- సమీక్ష సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ యోగితారాణా
- ఇదే స్పూర్తితో ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం
- ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి
- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అంకితభావంతో విధులు నిర్వర్తించాలి




నిజామాబాద్, జూన్ 25 :( విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో నిజామాబాద్ జిల్లా పనితీరు ఎంతో భేషుగ్గా ఉందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యోగితారాణా ప్రశంసించారు. ఒక్కో శాఖ వారీగా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలతో పాటు మానవీయ కోణంలో వినూత్న కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని, ఇకముందు కూడా ఇదే స్పూర్తితో పనిచేస్తూ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తేవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ప్రజాపాలనప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించగా, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ యోగితారాణా విచ్చేశారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో అమలు చేసిన కార్యక్రమాల గురించి కలెక్టర్ ఇలా త్రిపాఠి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయగా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమాల ప్రగతి నివేదికను తిలకించిన స్పెషల్ ఆఫీసర్ యోగితారాణా, జిల్లా కలెక్టర్ ను, ఆయా శాఖల అధికారులను అభినందించారు. జిల్లాలో ఒకే రోజు 3304 ఇందిరమ్మ గృహాలలో లబ్దిదారులచే సామూహిక గృహ ప్రవేశాలు చేయించడం, ప్రజా ప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో విస్తృత స్థాయిలో శ్రమదానం నిర్వహించడం, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఆరోగ్య శిబిరాలు, స్పెషల్ క్యాంప్ లు చేపట్టడం, ట్రాన్స్ జెండర్ల సమస్య పరిష్కారానికి కలెక్టర్ మానవీయ కోణంలో చొరవ చూపుతూ కృషి చేయడం తదితర కార్యక్రమాలను నిర్వహించడం స్పూర్తిదాయకం అని అన్నారు. దీనిని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని, ఆ దిశగా ఎంతో సమర్థవంతులైన జిల్లా అధికారులు కృషి చేస్తూ, నిజామాబాద్ కు విశిష్ట గుర్తింపు తెస్తారనే నమ్మకం ఉందని అన్నారు. తాను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా కొనసాగిన సమయంలో ఉపాధి హామీ, ఈ-నామ్, హరితహారం తదితర కార్యక్రమాల అమలులో జిల్లా అధికారులు నిజామాబాద్ ను అగ్రభాగాన నిలిపారని, జాతీయ స్థాయిలో అవార్డులు వరించాయని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఇదే తరహాలో కృషి చేస్తూ, జిల్లా యంత్రాంగం ప్రతిష్టను ఇనుమడింపజేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని, ప్రజలకు పాలనను చేరువ చేసేందుకే ప్రజాపాలనప్రగతి ప్రణాళికను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి పరిష్కరించడమే ధ్యేయంగా అధికారులు అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును రాష్ట్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, అద్దె బస్సుల నిర్వహణ వంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతోందని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, ఇతర మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగానిదేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని, ఆయా ప్రాంతాలలో మెరుగైన విద్యా విధానం గురించి అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా ఉపాధ్యాయులతో కూడిన బృందాలను దేశ, విదేశాలకు సైతం పంపిందని గుర్తు చేశారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను సర్కారు బడులలో అందించేలా కోట్లాది రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళను నెలకొల్పుతోందని తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాలోని ఆర్మూర్, బోధన్, బాన్సువాడ నియోజకవర్గాలలో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. దశల వారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో వచ్చే నాలుగు నెలలలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అమలులోకి వస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా టెక్స్ట్ బుక్కులు, నోట్ బుక్కులు, యూనిఫారంలతో పాటు ఇతర సదుపాయాలను కూడా ప్రభుత్వం సమకురుస్తోందని వివరించారు.

ఈ విషయాలను తల్లిదండ్రులకు తెలియజేస్తూ, ప్రభుత్వ బడుల పట్ల వారిలో నమ్మకాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, ఇతర అధికారులు సమిష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వ బడులలో పెద్ద ఎత్తున విద్యార్థులు ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 10 ప్రధాన అంశాలపై జిల్లాలో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. పరిశుభ్రత, ఫైళ్ల పరిష్కారంలో భాగంగా అన్ని శాఖలలో పెండింగ్ ఫైళ్లు పరిష్కరించామని, అరైవ్అలైవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ధాన్యం సేకరణలో, రైతులకు బిల్లుల చెల్లింపుల్లో నిజామాబాద్ జిల్లా అగ్రభాగాన నిలిచిందని, కొత్త రేషన్ కార్డులు మంజూరు, మెగా జాబ్ మేళా ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించడం జరిగిందని, ఇతర వినూత కార్యక్రమాలను అమలు చేశామని కలెక్టర్ తెలిపారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగ రావు, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీ.ఆర్.ఓ గీత, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ ఆర్డీఓ సందీప్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

- -గడిచిన 15 ఏళ్ల కాలంలో అభివృద్ధి శూన్యం
- మంచులా కరిగిపోయిన ప్రభుత్వ ఆస్తులు
- -ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



రంగారెడ్డి/అబ్దుల్లాపూర్ మేట్, జూన్ 25 (విజన్ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక ఆదాయ వనరులు గల జిల్లాగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రాంతంలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గడిచిన దాదాపు 15 సంవత్సరాల కాలంలో అభివృద్ధి కుంటుపడిందని, ప్రభుత్వాస్తులు మంచులా కరిగిపోయి భూకబ్జాదారులకు వరంగా మారిపోయాయని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని కవాడిపల్లి, లష్కర్ గూడా, అనాజ్ పూర్, గండి చెరువు గ్రామాల్లో పర్యటించిన అనంతరం బాట సింగారం రైతు సేవా సహకార సంఘం నూతన గోదాముకు ఆయన శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రైతులకు తొలిప్రాధాన్యం, దేశంలోనే అతిపెద్ద మార్కెట్ కోహెడలో ఏర్పాటుకానుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు కానున్నటువంటి మార్కెట్ లో వేలాది మంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, ఇళ్లులేని వారికి ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం, రాయితీపై వంటగ్యాస్, అన్నదాతలకు రైతుభరోసా, భీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, పెన్షన్లు, సంక్షేమ లక్ష్యంగా పథకాలు అమలుచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రజలంత ఏకమై తనను భారీ మెజార్టీతో గెలిపించారని, వాళ్ళ నమ్మకాన్ని నిలబెట్టుకోవటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. తొర్రూర్ లోనే అందరికీ అందుబాటులో ఉంటున్నట్లు మల్ రెడ్డి తెలిపారు. అర్హులైన వారి ఒక్క ఓటు కూడా తొలగించకుండా చూసే బాధ్యత ప్రతీ కార్యకర్త తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య కురుమ, బాటసింగారం బ్యాంకు చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, డైరెక్టర్లు, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కరచారి, మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బింగి దేవదాస్ గౌడ్, ముత్యాల రాజశేఖర్ రావు, మూల మహేష్ గౌడ్,మాజీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, ఉపసర్పంచ్ రాసాల రాముయాదవ్, హయత్ నగర్ సహకార సంఘం పీఏసీ చైర్మన్ చామ కృష్ణారెడ్డి, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, సర్పంచులు ఎం. విజయాగౌడ్, కె.ప్రసన్నలక్ష్మి, ఐలయ్య యాదవ్, రాచపాక నవనీత, జక్క రవీందర్రెడ్డి, తహసీల్దార్ బి సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ విజయ, మేనేజర్ ఐలేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

- కాగజ్ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పర్యటన...
- మెరుగైన విద్యుత్ సరఫరాకు కీలక ఆదేశాలు.



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 25 విజన్ ఆంధ్ర : టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ గురువారం కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా లోని కాగజ్ నగర్ డివిజన్ లో పర్యటించి పలు విద్యుత్ మౌలిక సదుపాయాల పనులను పరిశీలించారు. విద్యుత్ సరఫరా నాణ్యత, సేవల పరంగా మరింత మెరుగుపరచడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యం అన్నారు . ఈ సందర్భంగా కాగజ్‌నగర్ డివిజన్ లోని దహెగాం నుండి బెల్లంపల్లి డివిజన్ లోని కన్నెపల్లి మధ్యలో 20 కిలోమీటర్ల ఇంటర్‌లింకింగ్ లైన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ లైన్ వారంలో అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు . దహెగాం , పెంచికల్ పెట్ పరిసర ప్రాంతాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా (ూశ్రీవతీఅఫ్అజవ ాబజూజూశ్రీఎ) అందుబాటులోకి రావడం ద్వారా సాంకేతిక సమస్యలు ఉత్పన్నం అయినపుడు , భారీ వర్షాలు ఈదురుగాలుల సమయంలో కూడా వినియోగదారులకు విద్యుత్ సరఫరా అందించవచ్చని తెలిపారు. అనంతరం బెజ్జూరు, దహెగాం, కౌటాల, సిర్పూర్ (టి ) 33 /11 కెవి, సబ్ స్టేషన్లను సందర్శించి ఆర్ &యం పనులు చాల బాగా చేశారని అక్కడి అధికారులను అభినందించారు . అక్కడే ఆపరేషన్ సిబ్బంది తో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో విద్యుత్ పనులు చేసేటప్పుడు భద్రత అత్యంత కీలకమని, భద్రతపరికరాలు లేకుండా పనులు చేయవద్దని హెచ్చరించారు . ఎల్సీ యాప్ ద్వారానే ఎల్సీ లు తీసుకోవాలని సూచించారు . పనుల్లో ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని చెప్పారు . క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభించే ముందు ప్రతి ఉద్యోగి కేవలం ఒక నిమిషం సమయం తీసుకుని భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించలని అన్నారు. ఈ ప్రత్యేక భద్రతా విధానం ద్వారా విద్యుత్ ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం, సిబ్బంది ప్రాణాలను రక్షించడం, విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత సురక్షితంగా నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉన్నందున, ఈ "ఒక్క నిమిషం జాగ్రత్త" సిబ్బంది ప్రాణాలను కాపాడగలదని ఆయన పేర్కొన్నారు. ప్రమాదభరింతగా ఉన్న లైన్లు , వంగిన పోల్ లను సరిచేయాలని ఆదేశించారు . తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ గద్దెలను ఎత్తు పెంచాలని చెప్పారు . లూజ్ లైన్లలో మధ్య స్తంభాలను ఏర్పాటు చేయాలని అన్నారు . అటవి ప్రాంతం అయిన వేంపల్లి నుండి పెద్దబండ వరకు, సారసాల నుండి ఎల్కపల్లి వరకు మొత్తం సుమారు 19 కిలో మీటర్ల మేర కవర్డ్ కండక్టర్ పనులు కొనసాగుతున్నాయని సీఎండీ చెప్పారు . అటవీ ప్రాంతంలో చెట్లు విరిగి లైన్ల మీద పడటం వలన అంతరాయాలు ఏర్పడుతాయని వాటిని నివారించడానికి కవర్డ్ కండక్టర్ ఎంత గానో ఉపయోగ పడుతుందని వివరించారు . బెజ్జూరు నుండి కర్జవల్లి వరకు 20 కిలో మీటర్ల ఇంటర్‌లింకింగ్ లైన్ పనుల వారం లోపల పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు . "వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం సంస్థ ప్రధాన లక్ష్యం అని , విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతం ద్వారా మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ ఇంజనీర్ కాగజ్ నగర్ సి . నాగరాజు , డి.ఈ టెక్నికల్ సుధాకర్ , ఈఈ సివిల్ శ్రీనివాస్ , అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు ఏ.ఈ లు ఇతర ఇంజినీరింగ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలి

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 25, విజన్ ఆంధ్ర : వైద్య చికిత్సల కొరకు ఆసుపత్రికి వచ్చే ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో హైదరాబాద్ కు చెందిన పవర్ మెక్ ఇండస్ట్రీ వారు అందించిన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను ఆసుపత్రి పర్యవేక్షకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని, ఆ దిశగా ఆసుపత్రి సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. సామాజిక బాధ్యతలలో భాగంగా ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను అందించడం అభినందనీయమని, వాటర్ ప్లాంట్ ప్రతిరోజు పనిచేసేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని 11వ వార్డు బాలాజీ నగర్ లో బూత్ స్థాయి అధికారులు పంపిణీ చేస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారం అందించి, నింపిన తర్వాత తిరిగి సేకరించి యాప్ లో స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయడం అభినందనీయం

**- జిల్లా కలెక్టర్ కె. హరిత**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 25, విజన్ ఆంధ్ర : జిల్లాలో చేపట్టిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంలో అధికారుల కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల పాలన అధికారి ఛాంబర్ లో రాష్ట్రంలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు రికార్డు స్థాయిలో 1 కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరిగినందున తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సన్న రకం బియ్యంతో తయారుచేసిన 7 రకాల పిండి వంటల కిట్లను సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ యాసంగి వరి ధాన్యం, మొక్క జొన్నలు, జొన్నల కొనుగోలు నిర్ణీత గడువులోగా రైతులకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేయడంలో అధికారులకు కృషి అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక మండలం దుద్దడలో సమగ్ర ఓటర్ సర్వే నువ్వు పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 25 జూన్ : సిద్దిపేటజిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.కొండపాక మండలం దుద్దేడ గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలోపరిశీలించాను.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల అందరికీ బీఎల్ఓలు ఈ రోజు నుంచి జులై 24వ తేదీ వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని పేర్కొన్నారు. బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని తెలిపారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో అర్హులైన ఓటరు ఒకే చోట ఓటు హక్కు కలిగి ఉండాలనేది ఎన్నికల సంఘం లక్ష్యమని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి ఒక చోట కాకుండా ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమని తెలిపారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎల్వోలకు బీఎల్ఏలుసహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.జిల్లాలోని ఓటర్లు అందరూ తమ వద్దకు వచ్చే బీ ఎల్ ఓ లకు సహకరించి.. తమ వివరాలు, ఫారాలు అందించాలనిపిలుపునిచ్చారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ మల్లికార్జున్, బిఎల్వోలు తదితరులు ఉన్నారు.

# గుడిసెలు లేని నియోజవర్గమే నా లక్ష్యం

**- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ : గుడిసెలు లేని నియోజవర్గంగా దుబ్బాకను తీర్చిదిదడమే తన లక్ష్యంమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలోని ఎనగుర్తి గ్రామంలో గురువారం రోజున ఇస్తారి మల్లేశం లావణ్య, మహమ్మద్ ఖదీర్ పాష, గుని నర్సింలు యాదమ్మ, ముగ్గురి నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్ర మంలో పాల్గొన్నారు. తదనంతరం వారికి శాలువా కప్పి శు భాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంది రమ్మ ఇళ్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ నీల ప్రభాకర్, ఎనగుర్తి గ్రామ మాజీ సర్పంచ్ గుండా శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మెర శ్రీధర్, జిల్లా నాయకుడు సోలిపేట ప్రసాద్ రెడ్డి, బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రసాగర్, కూతురు కుమార్,ూవీజ డైరెక్టర్ నగరం లక్ష్మి, హనుమంత్ రెడ్డి, ప్రశాంత్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్సై రాములు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25,(విజన్ ఆంధ్ర ): మంచిర్యాల పట్టణంలోని హనుమాన్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు ఈ తనిఖీల్లో వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న సుమారు 30 ద్విచక్ర వాహనాలు, ఎలాంటి పత్రాలు లేనివి 15 తోపాటు మద్యం సేవించి వాహనం నడుపుతున్న ముగ్గురికి జరిమాన విధించారు. అంతే కాకుండా పలు ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ ఐ రాములు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టడం జరిగిందన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పకుండ ట్రాఫిక్ నిబంధనలు పాటించలన్నారు. ప్రతి రోజు తనిఖీలు చేపడుతున్న పదే పదే నిబంధనలు ఉల్లంఘుస్తున్నారని అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ నందయ్యా, సిబ్బంది ప్రదీప్, వెంకటస్వామి ఉన్నారు.

# మాదకద్రవ్యాలు ద్రవ్యాలు నివారించాలని అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న పోలీస్ కమిషనర్ జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 25 జూన్ : సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నందు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణకు ర్యాలీ కార్యక్రమము మరియు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కే హైమావతి, సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ తో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. డ్రగ్స్ కు నో చెప్పండి – ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం అనే సందేశంతో నిర్వహించిన ఈ ర్యాలీ పాత బస్టాండ్ వరకు వెళ్లి మళ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు వచ్చారు. ఈ ర్యాలీలో అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్నవారు మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, యువత భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలు, కుటుంబాలు మరియు సమాజం పై ఏర్పడే దుష్పరిమానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె హైమావతి మాట్లాడుతూ యువత క్రమశిక్షణతో మెలుగుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, లక్ష్యసాధనపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్లకలిగే దుష్ప్రయోజనాలను వివరించి మాదకద్రవ్యాల అలవాటు వల్ల ఏకాగ్రత మరియుక్రమశిక్షణలోపించడం, ఆరోగ్య సమక్షలు, విద్యా ప్రగతిపై ప్రతికూల ప్రభావం నేరాలు మరియు హింసాత్మక సంఘటన పెరగడం కుటుంబ మరియు సామాజిక విలువలు దెబ్బ తినడం వల్ల దుష్పరిణామాలు ఏర్పడతాయని వివరించి యువత మాదపద్రవాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎవరైనా డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసిన,కొనుగోలుచేస్తున్నారని తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డి అడిక్షన్ సెంటర్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. డ్రగ్స్ రహిత సిద్దిపేట జిల్లా నిర్మాణానికి అందరూ సహకరించాలని మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరు కృషి చేయాలని అన్నారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం మరియు విక్రయాలు జరగకుండా పోలీస్ శాఖ నిగా ఉంచిందని, మాదకద్రవ్యాలను తీసుకున్నా లేదా విక్రయించిన పోలీస్ శాఖ చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని విద్యార్థులు మరియు యువత జాగ్రత్తగా ఉండి ఎలాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడరాదని, మాదకద్రవ్యాలకు సంబంధించి ఏదైనా సమాచారం అంటే పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. నష ముక్త్ భారత్ సప్తహ్ – మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు ను నిర్మూలించడంపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన మరియు ఇతర అవగాహన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ బహుమతులు ప్రధానం చేశార అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులు మానవహారం ఏర్పడి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు మరియు బాలుర కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**
**- ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి బ్యూరో జున్ 25 (విజన్ఆంధ్ర) : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం కామారెడ్డి జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిపాలన, పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో అధికారులు, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొని మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు మూలస్తంభమని, మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ అభివృద్ధిని కూడా దెబ్బతీస్తుందని తెలిపారు. విద్యార్థులు, యువత తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు నిరంతర నిఘా కొనసాగుతోందని చెప్పారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసు శాఖకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజ సహకారంతోనే మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా కామారెడ్డిని తీర్చిదిద్దగలమని పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపులో మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, వాటి నిర్మూలనకు కృషి చేయాలని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి, జిల్లా సంక్షేమ అధికారి కుమారి ఐ. ప్రసన్న, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు, పోలీసు అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి..

- **పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలి..**
- **ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలి**
- **అవసరమైతే ఇతర శాఖల సిబ్బంది సేవలను వినియోగించుకుంటాం..**
- **జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..**
- **కరీంనగర్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పర్యవేక్షణ..**



కరీంనగర్,(విజన్ ఆంధ్ర బ్యూరో ) జూన్ 25 : ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బీఎల్వోలు, సూపర్వైజర్లు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కరీంనగర్ నగరంలోని 46వ డివిజన్ ప్రగతినగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్తో కలిసి పరిశీలించారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల సేకరణ చేపడుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహిస్తున్నారు.. ఎన్ని గంటలకు ప్రారంభించారు. కార్యాచరణ ప్రణాళిక ఎలా రూపొందించుకుంటున్నారు. త్వరగా పూర్తి చేయడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రజలకు తగిన అవగాహన కల్పిస్తూ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఓటర్లతోనూ మాట్లాడారు. బీఎల్వోలు, సూపర్వైజర్లు విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించుకుంటే కార్యక్రమం సాఫీగా, ప్రశాంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అవసరమైతే ఇతర శాఖల సిబ్బందిని కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తామని కలెక్టర్ తెలిపారు. మహిళా సంక్షేమ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సేవలను కూడా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఒక నిర్దిష్ట షెడ్యూల్, ప్రణాళిక ప్రకారం ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేయాలని, అర్హులైన ప్రతి ఓటరుకు సమాచారం చేరేలా చూడాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రాజేష్, సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.


# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25,(విజన్ ఆంధ్ర ) : ప్రజా ఆరోగ్యం దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించి అధిక శాతం నమోదు అవుతున్న వ్యాధులు, అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను ఆధునికరిస్తూ, ఆధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది నిధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా రంగంలో ఆచరణాత్మక మార్పులను తీసుకువస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం, తిరిగి సేకరించడం, వివరాల నమోదు అంశాలలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ధృవపత్రాలు

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 25,విజన్ ఆంధ్ర : సదరం- యు డి ఐ డి శిబిరాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే దివ్యాంగ ధ్రువపత్రాలు జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సదరం- యు డి ఐ డి మూల్యాంకన కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పోర్టల్ పనితీరు, ధ్రువపత్రాల రూపకల్పన అంశాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని, అర్హులైన దివ్యాంగులకు ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన జారీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన యు డి ఐ డి మూల్యాంకన కేంద్రం కోసం కొనసాగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని ఓ.పి. విభాగం, రక్త నిధి కేంద్రం, అత్యవసర విభాగం, మందుల నిల్వలు, వార్డులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ డీపీఎం రామకృష్ణ, డా. రాజేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయ, యూడీఐడీ డీఈఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## పేదలకు సొంతింటి కల నిజం చేసిన ప్రజా ప్రభుత్వం !



విజన్ ఆంధ్ర దుబ్బాక రిపోర్టర్ : దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అవధూత లక్ష్మి గోపాల్, 15 వ వార్డు లో గోరిట్యాల సరోజ నర్సింలు, మొతోజి పుష్పలత గార్ల నూతన ఇందిర ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. "గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు నీడ లభించింది. అదే సంకల్పంతో నేడు ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోంది. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవానికి ఇల్లు దక్కేలా చూసే బాధ్యత మాది. అని తెలిపారు. పదవులు ఉన్నా లేకపోయినా,దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను నేరుగా ప్రజల వద్దకు చేర్చడమే కాంగ్రెస్ నాయకత్వ లక్షణమని ఆయన స్పష్టం చేస్తారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, కౌన్సిలర్లు తునికి సురేష్, అనంతుల భాగ్యమ్మ శ్రీనివాస్, శ్రీరామ్ సరస్వతి నరేందర్, జిల్లా కిసాన్ సేల్ నాయకులు మల్లు గారి రామచంద్ర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, నర్ర రాజిరెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, వడిచెర్ల వెంకటేశం, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో సింగరేణి ఎగ్జిక్యూటివ్ అధికారుల భారీ నిరసన

***పే అప్‌గ్రేడేషన్, పీఆర్పీ బకాయిల చెల్లింపుపై డిమాండ్***



కొత్తగూడెం బ్యూరో, జూన్ 26(విజన్ ఆంధ్ర) : సింగరేణి ఎగ్జిక్యూటివ్ అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బొగ్గు గనుల అధికారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేశారు. అధికారుల శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని, అధికారుల గౌరవాన్ని కాపాడుతూ సింగరేణి భవిష్యత్తును బలోపేతం చేసే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో కోల్ ఇండియా తరహాలో పే అప్‌గ్రేడేషన్ అమలు చేయాలని, 2017 వేతన సవరణ కారణంగా ఏర్పడిన నష్టాన్ని సరిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే తమ వేతనాల్లో భాగంగా ఉన్న 2022, 2023 సంవత్సరాలకు సంబంధించిన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్పీ) పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. పదోన్నతులు, బదిలీలు, పోస్టింగ్‌ల విషయంలో పారదర్శక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అధికారుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించాలని కోరారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు దృష్ట్యా కొత్త బొగ్గు బ్లాకులను కేటాయించాలని, సంస్థ విస్తరణకు అనుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించారు.

# కామారెడ్డిలో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



కామారెడ్డి బ్యూరో జున్ 25 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.వి. గిరి తో కలిసి పట్టణంలోని కీసాన్ అగ్రి మార్ట్ ఎరువుల దుకాణాన్ని, గోదాం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించి, మిగిలిన స్టాక్ వివరాలను వెంటనే సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని డీలర్‌కు ఆదేశించారు. ఎరువుల విక్రయాలు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం అక్కడ ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి యూరియా లభ్యత, బుకింగ్ యాప్ వినియోగంపై ఆరా తీశారు. యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేసుకోవడం వల్ల పారదర్శకత పెరుగుతుందని, రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. ఎరువుల నిల్వలు, సరఫరా, విక్రయాల పై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఇంటింటికి ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ



మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 25 (విజన్ఆంధ్ర) : ఓటర్ల జాబిత ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా గురువారం ప్రారంభించిన బిఎల్ఓ లు ఇంటింటికి అందిస్తున్న ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తిమ్మాపూర్, ఎదులాబాదులలో జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మీకు ఎన్ని ఎన్రోల్ మెంట్ పత్రాలు ఇచ్చారని, ఒక్కొక్కరికి ఎన్ని ఎన్రోల్ మెంట్ పత్రాలు ఇస్తున్నారని, ఎన్రోల్ మెంట్ యాప్ ద్వారా ఆప్ లోడ్ చేసే ప్రక్రియను బిఎల్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కరికి రెండు పత్రాలు అందజేస్తున్నామని, సెల్ ఫోన్ లో క్యూఆర్ కోడ్ ద్వారా అప్ లోడ్ చేస్తున్నామని బిఎల్ ఓలు వివరించారు. ఈ పర్యటనలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరి రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకకు చెందిన అంబటి అరవింద్ సాయి అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించిన ఎంపీ రఘునందన్ రావు.



విజన్ ఆంధ్ర రిపోర్టర్ దుబ్బాక : సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలో హైదరాబాద్లో ప్రమాదవశాత్తు మరణించిన దుబ్బాక అంబటి అరుణ వెంకటేశుల కుమారుడు అంబటి అరవింద్ సాయి అంత్యక్రియల లో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని అంబటి సాయి తల్లిదండ్రులకు అందించాలని కృపతో వారికి మనోధైర్యాన్ని కల్పించి ఓదార్చిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు. అంబటి అరవింద్ సాయి పాడేమోసి ఓదార్చిన ఎంపీ రఘునందన్ రావు. ఇంత చిన్న వయసులో మరణించడం చాలా బాధాకరమైన విషయమని చేతికి అంది వచ్చిన కొడుకు మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటు అని మాధవనేని రఘునందన్ రావు ఎంపీ తెలిపారు. వారి వెంట అంబటి బాలేష్ గౌడ్ పల్లె కృష్ణ గౌడ్ బిజెపి శ్రీనివాస్ గౌడ్, పల్లె శ్రీనివాస్ గౌడ్ పల్లె రమేష్ గౌడ్, ఆరే సాయి గౌడ్ యాడారము శ్రీనివాస్ గౌడ్ యాడారము రమేష్ గౌడ్, చేపూరి తిరుపతి గౌడ్ చేపూరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం



ఎల్బీనగర్, జూన్ 25 (విజన్ఆంధ్ర): ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన గురువారం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనకు సంబంధించి నాగోల్ సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. తట్టి అన్నారం జి.వి.ఆర్.కాలనీకి చెందిన మహమ్మద్ షరీఫ్ ఖాన్ షా తన భార్య షరీఫ్ మిరాజ్ అలియాస్ మెహర్నిషా (49) ఈనెల 16వ తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బిక్షాటన చేసే గుర్తుతెలియని వృద్ధుడు మృతి

ఎల్బీనగర్, జూన్ 25 (విజన్ఆంధ్ర): భిక్షాటన చేసి జీవన సాగిస్తున్న ఓ గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన గురువారం ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం. బుధవారం సాయంత్రం ఎల్బీనగర్ ఓంకార్ నగర్ సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడు (60) అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే స్పందించిన ఎల్బీనగర్ పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందడం, అతడి ఆచూకీ కోసమే స్థానికంగా పోలీసులు విచారించారు. అనంతరం వృద్ధుడి మృతదేహాన్ని పోస్టుమార్టం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఎల్బీనగర్ పోలీస్ కానిస్టేబుల్ శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ‘సర్’వత్రా ఆందోళన




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 25 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): నిజమే మరి.. బీహార్‌లో అరవై ఐదు లక్షలు, పశ్చిమ బెంగాల్ తొంభై లక్షలకు పైగా ఓట్ల తొలగింపు, పరిస్థితులను, పరిణామాలను చూసిన వారెవరికైనా తెలంగాణలో ‘సర్’ అంటే వణుకు పుట్టటంలో ఆశ్చర్యం లేదు. జూన్ 25 గురువారం నుంచి రాష్ట్రంలో ప్రారంభం కానున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో ఎన్ని వింతలు, విశేషాలు చూడాల్సి వస్తుందో. ‘ఏ ఒక్క కులాన్నిగాని, మతాన్ని గానీ సర్ ద్వారా టార్గెట్ చేయబోం.. అర్హులను ఓటర్ల జాబితా నుంచి తొలగించే ప్రసక్తే లేదంటూ ఎన్నికల సంఘం బల్లగుద్ది మరీ చెబుతున్నా.. ఎందుకో నమ్మబుద్ధి కావటం లేదు. దొంగ ఓట్ల తొలగింపు, ఒకే పేరుతో అనేక చోట్ల ఉన్న ఓట్లను తొలగింపు, చనిపోయిన వారి ఓట్ల తొలగింపు అనేదే సర్ ముఖ్యోద్దేశమని ఉన్నతాధికారులు చెబుతున్నా. దీనికి ఎలాంటి స్పష్టత లేకపోవటం అనేక అనుమానాలను తావిస్తోంది. పైగా బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో ఓడిపోయిన ప్రముఖులకు వచ్చిన ఓట్లు, ఆయా నియోజక వర్గాల్లో తొలగించిన ఓట్ల సంఖ్యను పరిశీలిస్తే ఈ విషయం మరింత స్పష్టమవుతోంది. కఠినమైన డాక్యుమెంటేషన్ అవసరాల కారణంగా పేదలు, మైనారిటీలు, దళితులు, వలస కార్మికులు తమ ఓట్లను కోల్పోయేలా చేయటానికే సర్‌ను రూపొందించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంక్లిష్టమైన గుర్తింపు పత్రాలు లేని అట్టడుగు వర్గాలకు ఇది ఆశనిపాతమే. సామూహిక పత్రాల పరిశీలన అనేది ఇక్కడ వారికి రాజ్యాంగమిచ్చిన హక్కును కాలరాయటానికే అని చెప్పక తప్పదు. ఇది ఒకరకంగా ప్రజాస్వామ్యంపై దాడే. ఇది సార్వత్రిక వయోజన ఓటు హక్కును దెబ్బతీస్తుందనే ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పౌరసత్వాన్ని నిరూపించు కోవాల్సిన భారాన్ని అకస్మాత్తుగా సాధారణ ఓటర్లపైకి నెట్టి, సమాంతరంగా ఎన్ఆర్‌సి (జాతీయ పౌర పట్టిక)ని నిర్వహించడానికి సర్‌ను వాడుకుం టున్నారనే మేధావులు, నిపుణులు హెచ్చరిం చటం గమనార్హం. ఇప్పుడు తెలంగాణలో ప్రతీ ఒక్క ఇంటికీ ఎన్యుమరేటర్లు మూడు సార్లు వస్తారు, మ్యాపింగ్ చేస్తారంటూ ఈసీ అధికారులు సెలవిస్తున్నారు. కానీ ఇతర రాష్ట్రాల్లో అనుభవ పూర్వకంగా తేలిందే మంటే ఇంటింటి ధృవీకరణ కోసం నిర్దేశించిన అవాస్తవిక, సంక్షిప్త కాలపరిమి తులు భారీ పొరపాట్లకు, సామూహిక ఓటు హక్కు రద్దుకు కారణమవుతున్నాయి. అందువల్ల మొత్తానికి మొత్తంగా సర్‌నే రద్దు చేయాలనే డిమాండ్లు ఊపందుకున్నాయి. మరోవైపు సర్ లో ఉన్న కుట్రలు, కుతంత్రాల వల్ల ఒక్క ఓటు మాత్రమే కాదు, ఆ తర్వాత ఆధార్, రేషన్ కార్డు, ఆఖరికి దేశ పౌరసత్వానికే గండిపడే ప్రమాదం పొంచి ఉందని రాజకీయ నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే దీన్ని కేవలం ఓటు వరకే పరిమితం చేస్తే మనం పప్పులో కాలేసినట్టే. ఈ తతంగం వెనుక కేంద్రంలోని బీజేపీ కుట్ర దాగుంది. గత పన్నెండేండ్లుగా దేశంలోని ప్రజలను కులం పేర, మతం పేర, ప్రాంతీయ విద్వేషాల పేరిట మభ్యపెట్టి పబ్బం గడుపుకుంటోంది. దాని కుయుక్తులపై దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు పెల్లుబుకు తున్నాయి. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నుంచి మొదలు పెడితే అన్ని రాష్ట్రాల్లోనూ ధర్నా చౌక్‌లు దద్దరిల్లుతున్నాయి. పెట్రో ధరలు పెరిగి నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫలితంగా సామాన్యుడి బతుకు ఛిన్నాభిన్నమవుతోంది. బతుకు బండిని లాగలేక సగటు మనిషి విలవిల్లాడుతున్నాడు. పేపర్ లీకేజీతో నీట్ అభ్యర్థులు రోడ్డెక్కారు. వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైంది. డాలర్‌తో రూపాయి విలువ నానాటికీ పతమవుతూ నేల చూపులు చూస్తోంది. ఇలాంటి అంశాల నుంచి ప్రజల దృష్టిని పక్కదోవ పట్టించేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ నానా తంటాలూ పడుతోంది. అందువల్ల తమ వ్యతిరేక ఓట్లు ఎక్కడెక్కడున్నాయో గుర్తించి, వాటిని తొలగించటం ద్వారా మరోసారి అధికారంలోకి వచ్చేందుకు అది సర్వశక్తులూ ఒడ్డుతోంది. అందులో భాగంగా ముందుకొచ్చిందే సర్‌డ అని రాజ్యాంగ నిపుణులు చెబుతున్న మాట. పలు రాష్ట్రాల్లో లక్షలాది మంది తమ ఓటు పోయిందంటూ కోర్టులకెక్కితేడ ‘ఎన్నికలు పూర్తయ్యాకే, మీ ఓటు ఉందో లేదో తేలుతుందంటూ’ న్యాయస్థానాలు ప్రవచించటం విడ్డూరం. అందువల్ల సర్ పై అత్యంత జాగరూకతతో ఉండాల్సిన తరుణం ఆసన్నమైంది. ఎందుకంటేడ ఇది ఈ దేశంలో పౌరులుగా ఉండాలా? లేదా? అనేది తేల్చబోయే ప్రక్రియ.

# సమగ్ర అభివృద్ధికే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**- అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,**

**- వార్డు మరియు జిల్లా సభల నిర్వహణతో సమస్యల గుర్తింపు,**




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 25 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ మానవీయ కోణంలో పరిష్కరిస్తూ అర్హులైన వారందరికి రాష్ట్ర ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి వికాస్ రాజ్ అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కోటిరెడ్డి లతో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి వికాస్ రాజ్, ఐఎఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడమే కాక ప్రజల సమస్యలను గుర్తించి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రత్యేక అధికారి, రోడ్లు మరియు భవనాల శాఖ, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వికాస్ రాజ్ అన్నారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా వార్డు సభల నిర్వహణతో కిందిస్థాయి నుంచి కూడా ప్రజల సమస్యలను గుర్తించడమే కాక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు గురించి ఆయా శాఖల అధికారులు వివరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం రూపొందించి 10 థీములతో కూడిన కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతం కావడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ శాఖల్లో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును నిరంతర ప్రక్రియగా పేర్కొంటూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. కొన్ని అంశాలలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి శాఖలో ఏమైనా సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాక ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ దోహద పడిందన్నారు. ఈ వర్షాకాలంలో నీరు నిలువ ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి తీసుకున్న కార్యాచరణ ప్రణాళికల పై సైబరాబాదు, మల్కాజిగిరి అడిషనల్ కమీషనర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి ప్రమాదాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. మార్చి ఆరవ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో పాత ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించామన్నారు. 99 రోజుల షెడ్యూల్ ప్రకారం వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. బాల్యవివాహాలతో బతుకు ఆగం అనే నినాదంతో జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. పోక్సో కేసులను తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలను చేపట్టామన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించి వాటిని మరమ్మత్తులు చేపట్టడం, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా , సైబెరాబాద్, మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ లు, ఉద్యానవన, క్రీడలు యువజన సర్వీసులు, సంక్షేమ, అటవీ, తదితర శాఖల ఆధ్వర్యంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల గురించి కూడా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేసిన తమ కార్యక్రమాల గురించి పి.పి.టి ద్వారా వివరించారు. తదనంతరం, జిల్లా ప్రత్యేక అధికారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారులందరినీ సమీక్షించి, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై సమగ్ర సాధన నివేదికలను సంకలనం చేసి సమర్పించాలని అన్ని విభాగాలను ఆదేశించారు. అలాగే ఖచ్చితమైన సమాచారం, విజయ గాథలు, ఉత్తమ పద్ధతులు, ఛాయాచిత్రాలు, ఇతర సహాయక పత్రాలను సమర్పించాలని నొక్కిచెప్పారు. పై అంశాలతో కూడిన సరైన డాక్యుమెంటేషన్‌తో సమగ్ర నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.



# వేం నరేందర్ రెడ్డిని కలిసిన సిపిఐ నాయకులు

**- పేదల ఇళ్ళు కూల్చవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

హన్మకొండ జిల్లా ప్రతినిధి జూన్ 25 ( విజన్ ఆంధ్ర ) : హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని సిపిఐ రాష్ట్ర నాయకులు హైదరాబాద్ లో కలిశారు. ఇటీవల హనుమకొండ జిల్లాలోని గుండ్ల సింగారంలో అమానుషంగా పేదల ఇళ్ళు కూల్చివేత విషయాన్ని వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో నిరుపేదలు 50 గజాలలో ఇళ్ళు నిర్మించుకుని జీవిస్తున్న వారందరికీ పట్టాలు ఇచ్చి ప్రభుత్వ సహాయం చేయాలే తప్ప నిర్ధాక్షిణ్యంగా వారి ఇండ్లను కూల్చివేసి రోడ్డున పడవేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు రావద్దని అన్నారు. దీనిపై వేం నరేందర్ రెడ్డి స్పందిస్తూ పేదలకు తప్పకుండా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వేం నరేందర్ రెడ్డిని కలిసిన వారిలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి. నర్సింహా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తదితరులు ఉన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగాచేపట్టండి

**- ఊట్కూర్ తహసిల్దార్ అశోక్ కుమార్.**



ఊట్కూర్, జూన్ 25 (ఆంధ్రప్రభ) ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని ఊట్కూర్ తహసిల్దార్ అశోక్ కుమార్ ఆదేశించారు. గురువారం ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దపోర్ల, చిన్నపోర్ల, ఎడవెల్లి, మల్లేపల్లి, నాగిరెడ్డిపల్లి, ఊట్కూర్, గ్రామాల్లో బీఎల్‌వోలు, బి ఎల్ ఎ లు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పనిచేయాలన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎస్ఆర్ఐ ప్రక్రియకు సహకరించా లనికోరారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియనిఅధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు ఆర్ ఐ లు కృష్ణారెడ్డి వెంకటేష్, బి ఎల్ ఓ లు బి ఎల్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం: కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట, జూన్ 25: (విజన్ ఆంధ్ర) : ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 11వ వార్డు రాయినిగూడెంలో స్థానిక కౌన్సిలర్ ఎల్గూరి ఇందిర వీరయ్య గౌడ్ తో పాటు నూతనంగా నిర్మించిన షేక్ షబానా సోంది సాబ్ వారి ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు చేపడుతోందని తెలిపారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, రూ.10 లక్షల బీమా సౌకర్యం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కష్టతరమవుతున్న స్వర్ణకారుల బతుకు బండి...

- స్వర్ణకార పని లేక స్వర్ణకారుల జీవితాలలో నీలి నీడలు..

- బంగారం మెరుస్తుంది.. కానీ వారి జీవితాలు చీకటిలో మగ్గుతున్నాయి..

నల్లగొండ జిల్లాతో పాటు ఇతర జిల్లాలలో శతాబ్దాల చరిత్ర కలిగిన స్వర్ణకారుల వృత్తి ప్రస్తుతం తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకుంది. స్వర్ణకారుల జీవితాల పై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. గత చరిత్ర ఒక్కసారి చూస్తే బంగారు నగలు తయారీలో తమ కళాత్మక నైపుణ్యంతో ప్రత్యేక గుర్తింపు పొందిన స్వర్ణకారులు ఇప్పుడు పని లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలు పట్టణాలు అనే తేడా లేకుండా వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయి జీవన పోరాటం సాగిస్తున్నాయి. ఆ పోరాటంలో ఎంతోమంది అసువులు బాసారు. రోజురోజుకు పెరుగుతున్న అప్పులు తగ్గుతున్న ఆదాయం, కుటుంబ భారం భరించలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడటం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తుంది.

- వృత్తి పని లేక విలవిలలా డుతున్న స్వర్ణకారులు..
- ఆర్థిక ఇబ్బందులతో ఆకలి కేకలు చావు కేకలు
- అప్పుల ఊబిలో చిక్కుకొని ఆత్మహత్యలు వైపు అడుగులు..
- కార్పొరేట్ సంస్థలతో స్వర్ణకారుల పరిస్థితి అధ్వానం
- స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుతో జీవితాలలో వెలుగు..
- ప్రభుత్వాలు స్పందించి ఆర్థిక సాయం చేయాలి



**నకిరేకల్ జూన్ 25(విజన్ ఆంధ్ర ):** ఆధునిక మార్కెట్ ప్రభావంతో సాంప్రదాయ వృత్తిపై ప్రభావం... ఒకప్పుడు వివాహాలు పండుగలు పబ్బాలు శుభ కార్యాల సమయంలో స్వర్ణకారుల ఇళ్ల వద్ద రద్దీ కనిపించేది. చేతితో తయారు చేసిన నగలకు మంచి డిమాండ్ ఉండేది కానీ కాలక్రమేన భారీ బంగారు షో రూములు యంత్రాలతో తయారవుతున్న నగలు మార్కెట్ను పూర్తిగా ఆక్రమించేశాయి. తక్కువ సమయంలో భారీ స్థాయిలో నగల తయారీ జరుగుతుం డడంతో సాంప్రదాయ కళాకారులకు పని తగ్గిపోయింది. చేతి వృత్తిలో నైపుణ్యం ఉన్నప్పటికీ మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం ఆధునిక డిజైన్లపై శిక్షణ లేకపోవడం కూడా ఈ వర్గాన్ని వెనక్కి నెట్టింది. ఫలితంగా చిన్నచిన్న బంగారు పని వాళ్ళు ఉపాధి కోల్పోయి నిరాశలో మగ్గుతున్నారు.


స్వర్ణకారులకు పని లేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి... మన రాష్ట్రంలో అనేక స్వర్ణకారుల కుటుంబాలు పూర్తిగా వృత్తి పైన ఆధారపడి జీవిస్తున్నాయి. గతంలో 100 గ్రాముల బంగారం పనిచేసినవారు ప్రస్తుతం 10 గ్రాముల బంగారం ఒకటి రెండు రోజుల్లో దొరుకుతుంది పని దొరకడం కూడా కష్టంగా మారింది స్వర్ణకరులు వాపోతున్నారు. రోజువారి ఖర్చులు కూడా భరించలేని పరిస్థితి నెలకొంది ఇంటి అద్దెలు పిల్లల చదువులు వైద్య ఖర్చులు కరెంటు బిల్లులు గ్యాస్ బిల్లులు టీవీ బిల్లులు వంటి అవసరాలు తీర్చడానికి ప్రైవేట్ అప్పులు చేయాల్సి వస్తుందని బాధితులు చెబుతున్నారు. అధిక వడ్డీలతో తీసుకున్న అప్పులు తిరిగి చెల్లించలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నామని వాపోతున్నారు. ఆత్మహత్యలతో కలవర పాటుకు గురవుతున్న స్వర్ణకార కుటుంబాలు... స్వర్ణకారుల జీవితాలు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడిన ఘటన వెలుగులోకి వస్తున్నాయి. పని లేకపోవడం వల్లే మా కుటుంబ సభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నారని బాధితులు కన్నీరు అవుతున్నాయి. కొన్ని కుటుంబాల్లో ఇంటి పెద్దలు కోల్పోవడంతో భార్యాభర్తలు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు ఆత్మహత్యల వెనుక ఉన్న అసలు కారణాలు గుర్తించి ప్రభుత్వం వెంటనే స్పందించాలని స్వర్ణకార సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ప్రధానంగా యువత వృత్తికి దూరం... స్వర్ణకార కుటుంబాల్లో పెరుగుతున్న ఆర్థిక కష్టాలను చూసి యువత ఈ వృత్తిపై ఆసక్తి కోల్పోతుంది. రోజంతా కష్టపడ్డ సరైన ఆదాయం రావడంలేదని భావనతో ఇతర ఉద్యోగాలపై మొగ్గు చూపుతున్నారు. దీంతో తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయ స్వర్ణకార వృత్తి అంతరించిపోయే ప్రమాదం పొంచి ఉంది.

**స్వర్ణకారుల ప్రధానమైనటువంటి డిమాండ్లు...**

- స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.
- వడ్డీ లేని రుణాలు మంజూరు
- కుటుంబాలకు నెలవారి ఆర్థిక సాయం
- ఆధునిక నగల తయారీ పై శిక్షణ
- స్వయం ఉపాధి పథకాల్లో ప్రాధాన్యత
- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక సాయం
- చిన్న వృత్తి కళాకారులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం
- స్వర్ణకార వృత్తిని ప్రోత్సహించేలా ప్రభుత్వ చేయూత అందించాలి.
- " కళని కాపాడాలి కళాకారుడుని నిలబెట్టాలి"
- " బంగారానికి వెలకట్టె సమాజం.. స్వర్ణకార చేతుల కష్టాన్ని గుర్తించలేవా?"

స్వర్ణకారుల వృత్తి కేవలం ఉపాధి మాత్రమే కాదు అది భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ సాంప్రదాయ కళల్లో చేతివృత్తులు ప్రత్యేకమైన ఒరవడి సృష్టిస్తే చేతి వృత్తులోని నైపుణ్యం కళాత్మకతను కాపాడాలంటే ప్రభుత్వాలు సమాజం స్పందించి ముందుకు వచ్చి ఆదరించాలి. ఆ వర్గాన్ని ఆదుకోకపోతే భవిష్యత్తులో ఈ కళ కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని తెలంగాణలో పరిస్థితి దారుణంగా ఉంటుందని స్వర్ణకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతివృత్తుల భవిష్యత్తున లేకపోతే అంధకారమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వర్ణకార వృత్తి లేక ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలు కనుమరుగవుతున్నాయని చిన్నచిన్న గ్రామాలలో వేరే వారు దుకాణాలు ఏర్పాటు చేసుకొని స్వర్ణకారులకు గుర్తు లేకుండా చేస్తున్నారని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి స్వర్ణకారులకు ప్రత్యేక



నకిరేకల్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు



ప్రధాన కార్యదర్శి గంధసిరి రామకృష్ణ


కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి గతంలో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు స్వర్ణకారులకు తమిళనాడు గుజరాత్ కేరళ తరహా స్వర్ణకారులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహకారం అందించడంతో కొన్ని కుటుంబాల జీవితాలలో వెలుగులు వస్తాయని ఆశిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, పట్టణ కార్పొరేట్ జువెలరీ షాపుల వలన గ్రామాల్లో చిన్న చిన్న పనులు చేసుకుంటూ బతుకుతున్న స్వర్ణకారుల వృత్తి లేక రోడ్డున పడ్డారు. ప్రభుత్వాలు మారిన స్వర్ణకారుల జీవితాలు మాత్రం మార్పు రాలేదని ఆర్థిక ఇబ్బందులతో తీవ్రమైన పరిస్థితిని స్వర్ణకారులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి స్వర్ణకారుల జీవితాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని స్వర్ణకార సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.


# వెండితెరకు దొరికిన సుక్కురారం మహా లచ్చిమి కుమారి 'నాగదుర్గ'




- నటిగా రాబోతున్న నృత్యకారిణి దుర్గమ్మ
- జానపద నృత్యకారిణి నుంచి సినీ నటిగా
- వెండి తెరపై అడుగు పెడుతున్న కుమారి నాగదుర్గ


**విజన్ ఆంధ్ర(25)హైదరాబాద్ :** జానపద నృత్యాలతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న యువ నృత్యకారిణి కుమారి నాగదుర్గ, ఇప్పుడు వెండి తెరపై నటిగా ప్రేక్షకుల ముందుకు రానుంది, ఉమ్మడి నల్లగొండ జిల్లా అడ్డగూడూరు మండలానికి చెందిన ఆమెకు ప్రముఖ సినీ నిర్మాణ సంస్థలో అవకాశం లభించడం స్థానిక కళాకారుల్లో ఆనందాన్ని నింపుతోంది, నృత్యమే ఊపిరిగా పెరిగిన దుర్గమ్మ ఇప్పుడు నటనను మరో కళగా ఆవిష్కరించేందుకు సిద్ధమవుతోంది, గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన ఆమెకు దక్కిన ఈ అవకాశం స్థానిక యువ కళాకారుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది, జానపద నృత్య కారిణిగా ప్రేక్షకుల మన్ననలు పొందిన దుర్గమ్మ, వెండితెరపై కూడా తన ప్రతిభను చాటు కునేందుకు సిద్ధమైంది, చిన్న వయసులోనే జానపద, కూచిపూడి, భరతనాట్యం వంటి నృత్య కళల్లో ప్రావీణ్యం సంపాదించిన ఆమె అనేక సాంస్కృతిక వేదికలపై తన ప్రతిభను ప్రదర్శించింది, రాష్ట్ర, జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొని ప్రశంసలు అందుకుంది, ముఖ్యంగా జానపద ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ సుక్కురారం మహా లచ్చిమిగా ప్రత్యేక గుర్తింపు పొందింది, నృత్య రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న దుర్గమ్మకు ఇప్పుడు సినీ రంగంలో అరుదైన అవకాశం లభించింది, ప్రముఖ నటుడు ప్రియదర్శితో నిర్మిస్తున్న చిత్రంలో ఆమె కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం, గ్రామీణ జీవన విధానం, మట్టి మనుషుల అనుబంధాలు, భావోద్వేగాల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో దుర్గమ్మ పాత్రకు విశేష ప్రాధాన్యం ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి, నృత్య కళలో సంపాదించిన అనుభవం, వేదికలపై కనబరిచిన ఆత్మ విశ్వాసం ఆమె నటనలోనూ ప్రతి బింబిస్తుందని భావిస్తున్నారు, జాతీయ, రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో ప్రతిభ చాటిన దుర్గమ్మకు లభించిన ఈ అవకాశం ఉమ్మడి నల్లగొండ జిల్లా కళాకారులకు గర్వ కారణంగా మారింది, గ్రామీణ కళలకు ప్రాధాన్యం పెరుగుతున్న ఈసమయంలో స్థానిక ప్రతిభ వెండితెరపై అడుగు పెట్టడం విశేషంగా నిలిచింది, అడ్డగూడూరు గ్రామం నుంచి సినీ రంగంలోకి అడుగు పెడుతున్న నాగదుర్గ ప్రయాణం యువ కళాకారులకు స్ఫూర్తిగా నిలుస్తోందని స్థానికులు అంటున్నారు, ప్రతిభ. పట్టుదల ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా సినీ రంగంలో రాణించ వచ్చని ఆమె నిరూపిస్తోందని అభిప్రాయ పడుతున్నారు, సుక్కురారం మహా లచ్చిమిగా జానపద వేదికలపై ప్రేక్షకులను అలరించిన దుర్గమ్మ, ఇప్పుడు వెండి తెరపై తన నటనతోనూ ప్రేక్షకుల మనసులు గెలుచు కునేందుకు సిద్ధమవుతోంది, నర్తకిగా గుర్తింపు పొందిన ఆమె, నటిగా కూడా విజయ పథంలో దూసుకెళ్లాలని అభిమానులు, కళాభి మానులు ఆకాంక్షిస్తున్నారు











# విజన్ ఆంధ్ర కథనానికి స్పందన...

- పైప్ లైన్ గుంతలు పూడ్చిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు..

- హర్షం వ్యక్తం చేస్తూ విజన్ ఆంధ్ర పత్రికకు కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు..



అదుపుతప్పితే అంతే...
ప్రమాదపూటంచున ప్రయాణం..

విజన్ ఆంధ్ర
23 Jun 2026 - Page 7

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25,(విజన్ ఆంధ్ర ) :** అదుపు తప్పితే అంతే.. ప్రమాదపూటంచున ప్రయాణం అని ఈ నెల 23 న విజన్ ఆంధ్ర పత్రికలో ప్రచురితమైన కథనానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించారు. ఇంజనీరింగ్ విభాగం లోని వాటర్ సప్లై సిబ్బంది గత రెండునెలలుగా గ్రావిటి పైప్ లైన్ మరమ్మత్తులకోసం పలు చోట్ల మూలమలుపుల వద్ద గుంతలు తవ్వి పూడ్చడం మరిచారు. దీంతో అటుగా వెళ్లే వాహహనాదారులకు ప్రమాదం ఎప్పుడు జరుగుతుందో అని భయందోలనలో ఉన్నారు. దీంతో మున్సిపాల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి గుంతలను పూడ్చివేశారు. కాగా నెలలు గడిచిన పట్టించుకొని అధికారులు విజన్ ఆంధ్ర కథనానికి స్పందించడం పై స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.





# పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలే భవిష్యత్..

**సూర్యాపేట జూన్ 25:(విజన్ ఆంధ్ర) :** పెరుగుతున్న ఇంధన ధరలు, వాతావరణ కాలుష్యానికి చెక్ పెట్టాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని ప్రముఖ నటుడు ఆకవరపు లోహిత్ కుమార్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎల్ఆర్ ఈ-బైక్ షోరూంను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీజిల్, పెట్రోల్ ధరలు రోజురోజు కూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎలక్ట్రిక్ బైక్‌ల వినియోగం వల్ల ఇంధన వ్యయం తగ్గడమే కాకుండా పర్యావరణ కాలుష్యం కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. నాణ్యమైన సేవలు, వినియోగదారులకు అందుబాటు ధరలు, అమ్మకాల అనంతర సేవలతోనే ఏ సంస్థ అయినా ప్రజల మన్ననలు పొందగలదని పేర్కొన్నారు. వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించేందుకు షోరూం యాజమాన్యం ఉత్తమ సేవలను అందించాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, యువత ఎక్కువగా ఈ-వాహనాల




వైపు మొగ్గు చూపడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం కూడా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. షోరూంలో అందుబాటులో ఉన్న ఆధునిక ఈ-బైక్ మోడళ్లను పరిశీలించిన లోహిత్ కుమార్, సంస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, తోట శ్యాం ప్రసాద్, వెంకటేశ్వరరావు, గంగా లింగారెడ్డి, గాలి శ్రీనివాస్, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, వాసు, నిర్వాహకులు వాస లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జల హక్కులపై ముప్పు..?!

- ఆర్డీఎస్ వివాదంపై రాజకీయ వేడి
- మూడు ప్రాజెక్టులతో 10 టీఎంసీల లక్ష్యమా?
- నడిగడ్డ గుండెల్లో తుంగభద్ర చిచ్చు
- తెలంగాణ హక్కులు కాపాడాలని రక్షణ సేన అధినేత్రి కవిత డిమాండ్

*తెలంగాణ జల హక్కులపై ఆరోపణలుడిమాండ్లురాజకీయ ప్రభావాలను ప్రతిబింబించే "విజన్ ఆంధ్ర" స్టోరీ*






**హైదరాబాద్, జూన్ 25:** తుంగభద్ర జలాల పంపిణీ, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) భవిష్యత్తు, కర్ణాటక చేపడుతున్న కొత్త ప్రాజెక్టుల చుట్టూ తెలంగాణ రాజకీయాల్లో మరోసారి జల వివాదం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణకు కేటాయించిన నీటి వాటాను పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్న పరిస్థితిని ఆసరాగా చేసుకొని కర్ణాటక ప్రభుత్వం ఎగువ ప్రాంతాల్లో కొత్త ప్రాజెక్టులు నిర్మించడం ద్వారా రాష్ట్ర జల హక్కులకు భంగం కలిగే ప్రమాదం ఉందని తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) వర్గాలు ఆరోపిస్తున్నాయి.

ఆర్డీఎస్ ప్రాజెక్టులో తెలంగాణకు 16 టీఎంసీల నీటి వాటా ఉన్నప్పటికీ, కాలువల అభివృద్ధి, పంపిణీ వ్యవస్థల లోపాల కారణంగా పూర్తి స్థాయిలో వినియోగం జరగడం లేదని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు. ఇదే పరిస్థితిని అవకాశంగా మలుచుకొని కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర పరివాహక ప్రాంతంలో కొత్త ప్రాజెక్టులను చేపడుతోందని బీఆర్ఎస్ నాయకత్వం విమర్శిస్తోంది.

కురిడి, కల్పగల్, చిక్కాలపర్వి, చిక్క మంచాల ప్రాంతాల్లో ప్రతిపాదిత ప్రాజెక్టుల ద్వారా కర్ణాటక అదనంగా పెద్ద మొత్తంలో నీటిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులు అమలైతే ఉమ్మడి మహబూబ్‌నగర్‌తో పాటు రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం జిల్లాల సాగు, తాగునీటి అవసరాలపై దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇదే సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటకలో జరిగే ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకానున్నారనే వార్తలపై రాజకీయ వివాదం మరింత ముదిరింది. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి, తెలంగాణ జల హక్కులకు ముప్పుగా భావిస్తున్న ప్రాజెక్టుల ప్రారంభోత్సవానికి వెళ్లడం సరైన చర్య కాదని ‶వవ చీఫ్ కవిత అభిప్రాయపడుతున్నారు.

జల వనరుల అంశం కేవలం రాజకీయ వివాదంగా కాకుండా లక్షలాది మంది రైతులు, పలు జిల్లాల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని నిపుణులు గుర్తుచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేంద్ర జల సంఘం, సంబంధిత రాష్ట్రాలతో చర్చలు జరిపి తెలంగాణ హక్కులను రక్షించే దిశగా చర్యలు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.

**టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆరోపణలు డిమాండ్లు**

ఈ అంశంపై స్పందించిన టీఆర్ఎస్ చీఫ్ కవిత, తెలంగాణ జల హక్కులను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కర్ణాటకలో చేపడుతున్న ప్రాజెక్టులు తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ కార్యక్రమానికి హాజరుకావద్దని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ఢిల్లీలో కేంద్ర జల సంఘాన్ని కలిసి తెలంగాణ వాటా కోసం పోరాడాలని సూచించారు. ఒకవేళ కార్యక్రమానికి హాజరైతే, అదే వేదికపై కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదిత మూడు ప్రాజెక్టులను విరమించుకుంటామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివాదాస్పద ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను గౌరవిస్తామని బహిరంగ హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రాలతో స్నేహ సంబంధాల పేరుతో తెలంగాణ జల హక్కులను తాకట్టు పెట్టవద్దని, నడిగడ్డ ప్రాంత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే నిర్ణయాలు తీసుకోవద్దని కవిత హెచ్చరించారు.

**- గడ్డం సంతోష్ రాజ్**
**స్పెషల్ కరస్పాండెంట్ (విజన్ ఆంధ్ర)**

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.